

RNI NO. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్

తెలుగు దినపత్రిక

17వ వసంతంలోకి దిగ్విజయంగా..

4 నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల చప్పుడు తెలంగాణ పత్రిక..

కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 294 | ఎడిటర్ : బి. వెంకటేశం | మంగళవారం, జనవరి,28, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-




కుంభమేళాలో స్నానం చేస్తే

## విముక్తి రాదు..

### ఖర్గే వివాదాస్పద వ్యాఖ్యలు..!

న్యూఢిల్లీ,,జనవరి,27: కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోడీ హెూంమం త్రి అమిత్ షా క్షమించరాని తప్పులు చేశారని..
అలాంటి వ్యక్తులు కుంభమేళాలో స్నానాలు చేస్తే విముక్తి రాదని సం చలన వ్యాఖ్యలు చేశారు. కచ్చితంగా మోడీ, అమిత్ షా నరకానికి వెళ్తారని ఘాటు వ్యాఖ్యలు చేశారు.
మొన్నటిలో క్‌సభ ఎన్నికల్లో 400 సీట్లు గెలుస్తామని మోడీ విర్రవీగాడు.తీరా చూస్తే పొత్తు లేకపోతే దిక్కులేని పరిస్థితి ఏర్పడిందనివిమర్శించారు. ప్రస్తుతం మోడీ భవిష్యత్తు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుబిహార్ ముఖ్యమంత్రి నితీష్ చేతుల్లో ఉందని అన్నారు. ఎన్డీఏ నుంచి ఆఇద్దరు తప్పుకుంటే మోడీ సర్కార్ పతనం ఖాయమని తెలిపారు.

రాజ్యాంగం మార్చడమే

# బీజేపీ అజెండా

## బీజేపీ అంటే బ్రిటిష్ జనతా పార్టీ..

### రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు అందరం కలిసికట్టుగా పోరాడాలి..

### ఇండోర్‌లో "జై బాపు, జై భీమ్, జై సంవిధాన్" ర్యాలీలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి



**ఇండోర్,జనవరి,27:** మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో జాతీయ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "జైబాపు, జై భీమ్, జై సంవిధాన్" ర్యాలీలో తెలంగాణ ముఖ్యమం త్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగ పరిర క్షణకు రాహుల్ గాంధీతో కలిసి మనం ఈ పోరాటం చేస్తున్నామని అన్నారు. ఇది ఎన్నికల ర్యాలీ కాదు ఇది ఒక యుద్ధం అని పేర్కొన్నారు. ఈ యుద్ధం రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాడేవారికి, రాజ్యాంగాన్ని మార్చాలనుకునేవారికి మధ్య జరుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రధానిగా మోదీ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి రాజ్యాంగాన్ని మార్చేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. రాహుల్ గాంధీ ఈ విషయాన్ని ముందుగానే గుర్తించి రాజ్యాంగ పరిరక్షణకు పోరాడుతున్నారని తెలిపారు. గజనీ మహమ్మద్ హిందుస్తాన్‌ను దోచుకోవ డానికి ప్రయత్నిం చినట్లురాజ్యాంగాన్ని మార్చాలని మోదీ ప్రయత్నిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. కానీ ఆయన ప్రయత్నం ఫలించడం లేదు.. ఎందుకంటే ఆనాడు బ్రిటిషర్ల నుంచి మహాత్మా గాంధీ దేశాన్ని రక్షించినట్లు భారతీయ జనతా పార్టీ పేరుతో చలామని అవుతున్నా బ్రిటిష్ జనతా పార్టీని ఎదుర్కొనేందుకు రాహుల్ గాంధీ నిల బడ్డారని అన్నారు. రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు మనమంతా కలిసికట్టుగా పోరాడాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.

తెలంగాణ ఆర్టీసీలో

## సమ్మె సైరన్..!

### నోటీసు ఇచ్చిన కార్మిక జేఏసీ



**హైదరాబాద్, జనవరి,27, తెలంగాణ పత్రిక :** తెలంగాణ ఆర్టీసీలో సమ్మె సైరన్ మోగింది.ఆర్టీసీ యాజమాన్యానికి కార్మిక జేఏసీ నోటీసు ఇచ్చింది. బస్ భవన్‌లో అధికారులకు కార్మిక సంఘం నేతలు సమ్మె నోటీసు ఇచ్చారు. 21 డిమాండ్లతో సమ్మె నోటీసులు యాజమాన్యానికి అందించారు ఆర్టీసీ యూనియన్ నేతలు. తమ సమస్యలు పరిష్కరించకపోతే వచ్చే నెల (ఫిబ్రవరి9) సమ్మె బాట పడతామని కార్మిక జేఏసీ తెలిపింది. గతంలో ప్రభుత్వం హామీలను అమలు చేయాలని ఆర్టీసీ కార్మిక సంఘాలు నోటీస్?లో తెలిపింది. ఆర్టీసీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా,పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం కార్మిక సంఘాలు సమ్మెకు సిద్ధమవుతున్నాయి. మరోవైపు ఆర్టీసీ కార్మిక సంఘాల నేతలు భారీ ఎత్తున బస్ భవన్ వద్దకు రావడంతో పోలీసులను భారీ సంఖ్యలో మోహరించారు.కాంగ్రెస్ ప్రభు త్వం అధికారంలో వచ్చి14నెలలైన ఉద్యోగుల సమస్యలను పట్టించుకోవడం లేదని ఆర్టీసీ జేఏసీ తెలిపింది.

శ్రీ చైతన్య కాలేజ్ హాస్టల్స్‌లో ఉంటున్న

# విద్యార్థుల పరిస్థితేంటో..?

### మాదాపూర్ లోని సెంట్రల్ కిచెన్ లైసెన్సు రద్దు
### కిచెన్ లో పాడైపోయిన ఆహార పదార్థాలు




**(తెలంగాణ పత్రిక బ్యూరో)**
**హైదరాబాద్ జనవరి 27**
మాదాపూర్‌లోని శ్రీచైతన్య విద్యాసంస్థలకు సంబంధించిన సెంట్రల్ కిచెన్ లైసెన్స్‌ను తెలంగాణ ఫుడ్ సేఫ్టీ డిపార్ట్‌మెంట్ రద్దు చేసింది. ఈ కిచెన్‌లో ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ కిచెన్ నుంచే గ్రేటర్ హైదరాబాద్‌లోని చైతన్య కాలేజీల హాస్టళ్లకు ఫుడ్ సరఫరా చేస్తున్నట్టు అధికా రులు గుర్తించారు. ఇక్కడ వండే భోజనాన్ని శ్రీ చైతన్య కాలేజీలలోగల హాస్టళ్లలోని వేల మంది విద్యార్థులకు రోజూ అందజేస్తున్నారు. వేల మందికి భోజనాన్ని తయారు చేస్తు న్న కిచెన్ అపరిశుభ్రంగా ఉండడంపై ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కిచెన్‌లో పాడైపోయిన ఆహార పదార్థాలు నిల్వ ఉన్నట్టు గుర్తించారు. సుమారు 125 కిలోల గడువు తీరిన ఆహార పదార్థాలను అధికారులు సీజ్ చేశారు. బియ్యం,కూరగాయలు పప్పుదినుసులను అపరిశుభ్ర వాతావరణంలో స్టోర్ చేస్తున్నట్టు గుర్తించారు.
కిచెన్, స్టోర్ రూమ్‌లో బొద్దింకలు, ఎలుకలు తిరుగుతున్నట్టు గుర్తించిన అధికారులు, కిచెన్‌ను సీజ్ చేయాల ని,ఫుడ్ లైసెన్స్‌ను రద్దు చేయాలని ఉన్నతాధికా రులకు నివేదిక ఇచ్చారు. ఈ మేరకు అధికారు లు,మాదాపూర్(ఖానామెట్)లోని చైతన్య విద్యా సంస్థల సెంట్రల్ కిచెన్ లైసెన్స్‌ను రద్దు చేస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. కిచెన్‌లో ఆహార తయారీని తక్షణమే నిలిపివేయాలని ఆదేశించారు. ఉత్తర్వులు ఉల్లంఘించి వంట తయారు చేస్తే,కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రాజెక్టుల అనుమతుల సాధనలో

# కాంగ్రెస్ సర్కార్ విఫలం

### ఏపీ ప్రాజెక్టుపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి హరీశ్‌రావు లేఖ



**హైదరాబాద్, జనవరి,27, తెలంగాణ పత్రిక :** రాష్ట్రంలో కాంగ్రెస్ప్రభుత్వం ప్రాజెక్టుల అనుమతుల సాధనలో విఫలమ వడంతో ప్రాజెక్టుల నిర్మాణం ఆలస్యంఅవుతోందని మాజీ మంత్రి హరీశ్ రావుతెలిపారు. సోమవారం తెలంగాణ ప్రాజెక్టులపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి మాజీ మంత్రిహరీష్ రావు లేఖ రాశారు. ఏపీ ప్రభుత్వం చేపట్టినగోదావరి–బనకచర్ల ప్రాజెక్టు ద్వారా 200టీఎంసీల గోదావరి నీటిని పెన్నా బేసిన్‌కు తరలించడం వల్ల తెలంగాణ సాగు నీటి ప్రయోజనాలు హరించబడతాయని తెలిపారు. విభజనచట్టం ప్రకారం గోదావరి–కృష్ణా బోర్డుల అనుమతులు తప్పనిసరిగా ఉన్నా, ఏపీ ప్రభుత్వం అనుమ తులు లేకుండా ప్రాజెక్టు చేపట్టడం చట్ట ఉల్లంఘన అని ఆరోపించారు. సీఎంచంద్రబాబు ఈప్రాజెక్టుకు నిధుల కోసం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కి రెండు లేఖలు రాయడం పట్ల ఆందోళన కలిగిస్తోందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు రోజుకు 3టీఎంసీలు ఎత్తిపోసే ప్రణాళికల అనుమతులు ఇంకా పెండింగ్‌లో ఉండడం శోచనీయమని వ్యాఖ్యానించారు.
సీతమ్మ సాగర్ ప్రాజెక్టుకు టీఏసీ అనుమతి రావడానికి కేంద్రం 6 నెలలుగా జాప్యం చేస్తోందన్నారు. సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు ఛత్తీస్‌గఢ్ ఎన్‌ఓసీ జారీపైకేంద్రం జోక్యం అవసరమన్నారు. పాల మూరు–రంగారెడ్డి ఎత్తిపోతలపథకానికి పర్యావరణ అనుమతులపై కేంద్రం దృష్టిసారించాల్సిన అవసరం ఉందన్నారు. సమగ్ర ప్రాజెక్టు నివేదికలను కేంద్రం పరిగణనలోకి తీసుకోవడం లేనిదని ఆరోపించారు. మిషన్ కాకతీయ, చెరువుల పునరుద్ధరణ, చెక్ డ్యామ్‌ల ద్వారా సాగునీటి అవకాశాలు గణనీయంగా మెరుగుపడ్డాయన్నారు.

మున్సిపాలిటీలలో ప్రారంభమైన

# అధికారుల పాలన

**(తెలంగాణ పత్రిక బ్యూరో) జనవరి27 :** తెలంగాణలోని 120 మున్సిపాలిటీలు,9 కార్పొరేషన్ల పదవీకాలం ముగిసింది.ఆయా మున్సిపాలిటీలు,కార్పొరేషన్లు ప్రత్యేక అధికారుల పాలనలోకి వెళ్లాయి.ఆదివారం పదవీకాలం ముగియటంతో, అర్ధరాత్రి నుంచి ప్రత్యేక పాలన మొదలైంది.తెలంగాణలో 2020 జనవరి 22న మున్సిపల్ ఎన్నికలు నిర్వహించారు.అదే నెల 27న ఆయా మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో కొత్త పాలకమండళ్లు ఏర్పాటయ్యాయి. ఆదివారం నాటికి ఐదేళ్లు పూర్తి కావటంతో ,ప్రత్యేక అధికారులను నియమిస్తూ రాష్ట్రమున్సి పల్,పట్టణ అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు.



GOVERNMENT OF TELANGANA
ABSTRACT

Urban Local Bodies - Expiration of the term of elected bodies of certain Urban Local Bodies w.e.f.26.01.2025 & 28.01.2025 – Appointment of Special Officers – Notification – Orders – Issued.

MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT (MA) DEPARTMENT

G.O.Ms.No.15. Dated: 25.01.2025.
Read

From the C&DMA, Hyderabad Letter Roc.No.769247/2024 /F1, Dated: 20.01.2025.
&-&

ORDER:-

The Commissioner & Director of Municipal Administration, Hyderabad in the letter read above, has reported that, the Ordinary Elections to (10) Municipal Corporations and (120) Municipal Councils in the State of Telangana were conducted in 2020. The current term of these elected councils is set to expire on the following dates:

| | | |
|---|---|---|
| 1. | Number of ULBs whose term expires on 26.01.2025: | 129 (120 Municipalities + 9 Corporations) |
| 2. | Number of ULBs whose term expires on 28.01.2025 | 1(KarimnagarCorporation) |

2. The Commissioner & Director of Municipal Administration, Hyderabad has further reported that, since the term of (130) ULBs will expire on 26.01.2025 and 28.01.2025 and as elections to these ULBs cannot be conducted before the expiration of the term of the present elected bodies, the Government may appoint Special Officers to the (128) ULBs (Naspur and Kothapally ULBs have been merged with Mancherial and Karimnagar respectively), to oversee the administration of the ULBs until the newly elected bodies assume office.

3. After careful examination of the matter, Government hereby decided to appoint the Special Officers to (128) urban local bodies, with effect from the date of expiration of the term of their elected bodies.

4. The following notification shall be published in an Extra-Ordinary issue of the Telangana Gazette, Dated:25.01.2025.

NOTIFICATION

In exercise of the powers conferred by sub-sections (1) and (3) of section 70 of the Telangana Municipalities Act, 2019 (Act.No.11 of 2019), the Government of Telangana hereby appoints the Special Officers to the Urban Local Bodies in the State as indicated in the Annexure appended to this Notification, after the expiration of the term of their elected bodies, to exercise the powers, perform the functions and discharge the duties of the Municipal Council until the elected members come into office of the Chairperson, until a Chairperson is elected.

లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడి..

# 22 మంది మృతి

ఇజ్రాయెల్–హిజ్బుల్లామధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఇజ్రాయెల్ ఉల్లంఘించింది. దక్షిణ లెబనాన్ పై తాజాగా దాడులకు పాల్పడింది. ఈ ఘటనలో 22 మంది మరణించగా, 124 మంది గాయపడ్డట్టు లెబనీస్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. మృతుల్లో ఆరుగురు మహిళలు, ఒక లెబనాన్ సైనికుడు ఉన్నారు. సీజ్ ఫైర్ డీల్ ప్రకారం దక్షిణ లెబనాన్ నుంచి ఇజ్రాయెల్ సైన్యం వైదొగాలని డిమాండ్ చేస్తూ నిరసనలు చేపట్టిన వారిపై ఇజ్రాయెల్ దళాలు కాల్పులు జరిపినట్టు తెలిపింది.

కలెక్టర్ సార్ అంటే

# భూ ఆమార్కులకు హడల్..!

- రాష్ట్రంలో తొలిసారిగా భూముల రికవరీ
- ప్రభుత్వ భూముల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి...
- జిల్లాలో భూఅక్రమాలకు అడ్డుకట్ట...



సిరిసిల్ల బ్యూరో,జనవరి 27,(తెలంగాణ పత్రిక). రాష్ట్రంలోనే తొలిసారిగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఆక్రమించిన భూములను రికవరీ చేసిన అంశం తెలిసిందే. ప్రజలు విస్తు పోయేలా గత ప్రభుత్వంలోని కొందరు పెద్దలు గద్దల్ల వాలి ప్రభుత్వ భూములను స్వాహా చేసిన విషయాలు వెలుగులోకి రావడం సంచలనంగా మారింది.
ఇప్పటికీ సుమారు 200 ఎకరాలపైగా ప్రభుత్వ భూములను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా రికవరీ చేశారు. రాష్ట్రంలో తొలిసారిగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో " ఆక్రమణ" లో ఉన్న ప్రభుత్వ భూములను రికవరీ చేసిన విషయం రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారిందని చెప్పవచ్చు.
జిల్లాలోని సిరిసిల్ల,వేములవాడ నియోజకవర్గాల పరిధిలో ఒక్కొక్కటిగా అనేక భూ ఆక్రమణలు వెలుగుచూస్తున్నాయి. జిల్లాలో వెయ్యి ఎకరాల పైగా ప్రభుత్వ భూములు అక్రమార్కుల చెరలో ఉన్నట్లు ప్రభుత్వం విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. మొదట్లో అనుకున్న దానికంటే సంఖ్య పెరిగే అవకాశం ఉందని అన్న విషయం మీడియా ముఖంగానే తెలపడం గమనార్హం.
ప్రభుత్వ భూముల ఆక్రమణ విషయంలో జిల్లాలోని తంగళ్ళపల్లి మండలం ముందు వరుసలో ఉన్నట్లు తెలుస్తోంది. సిరిసిల్ల నియోజకవర్గ పరిధిలోని ఎల్లారెడ్డిపేట్ మండ లం వీర్నపల్లి మండలలో ప్రభుత్వ భూములు అక్రమార్కుల చెరలో ఉన్నట్లు సమాచారం.
భూముల 'ఆక్రమణల"లో ఉన్నవాళ్లు స్వచ్ఛందంగా ప్రభుత్వానికి అప్పగించాలంటూ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హెచ్చరించిన నేపథ్యంలో అక్రమార్కుల్లో వణుకు మొదలైంది. ప్రభుత్వ భూములను స్వాహా చేయడమే కాకుండా దర్జాగా రైతుబంధు,పీఎం కిసాన్ ద్వారా లబ్ది పొందిన అక్రమార్కులు నుండి భూములతో పాటు రైతుబంధు,పీఎం కిసాన్ డబ్బులు కూడా రికవరీకోసం డిమాండ్ నోటీసులు ఇచ్చారు.
ఈపరిణామాలన్నీ అక్రమార్కులలో వణుకు పుట్టిస్తున్నాయి. ఇప్పటికే జిల్లాలో పలువురు అక్రమార్కులపై చట్టపరంగా కేసులు నమోదు కావడం గమనార్హం.నిరుపేదలకు ఇంటి స్థలాల కోసం 75 గజాల భూమి లేదన్న చోట వేల ఎకరాల ప్రభుత్వం భూములు ఆక్రమించుకుని దర్జాగా అనుభవించిన పెద్దల్లో కలెక్టర్ చేసిన హెచ్చరికలు వణుకు పుట్టిస్తున్నాయి. ప్రభుత్వ భూములను తిరిగి రికవరీ చేసి ప్రభుత్వ ఆస్తులకు రక్షణ కల్పిస్తారన్న భరోసాను ఇస్తున్నాయి.రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రభుత్వభూములను ఆక్రమించిన అక్రమార్కులను కట్టడి చేస్తున్న కలెక్టర్ సంజయ్ కుమార్ ఝ తీరుపట్ల ప్రజల్లో హర్షం వ్యక్తం అవుతుంది.

## న్యూ మాక్స్ హెయిర్ సెలూన్ ను ప్రారంభించిన షారుక్ అర్వాత్



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జనవరి 27):–ఈరోజు ఖమ్మం జిల్లా కాలువడి నందు నూతనంగా ప్రారంభించబడిన న్యూ మాక్స్ హెయిర్ సెలూన్ సందర్శించి ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఖమ్మం నియోజకవర్గం టిఆర్ఎస్ యూత్ నాయకులు షారుక్ అర్వత్, అఫ్రోజ్, సీనియర్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు తోట రామారావు ఈ కార్యక్రమంలో పాల్గొని భవిష్యత్తులో ఏ న్యూ మాక్స్ సెలూన్ అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లాలని షాప్ యజమానికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## ఎలక్షన్ కమిషన్‌కు బిగాల తప్పుడు పత్రాలిచ్చారు..



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 27:అర్బన్? మాజీ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా అసెంబ్లీ ఎన్నికల సమయంలో అధికారులకు తప్పుడు అఫిడవిట్?లు అందజేశారని సీనియర్? కాంగ్రెస్? నాయకుడు ఆదె ప్రవీణ్?కుమార్? ఆరోపించారు. నగరంలోని కాంగ్రెస్? పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మాక్లూర్? మండలంలో 9.16 ఎకరాలను కేవలం రూ. 4 లక్షలకే కొన్నట్లు అధికారులకు ఇచ్చిన పత్రాల్లో చూపారని.. కానీ ఆ ఆస్తి విలువ రూ. 2.70 కోట్లు ఉందన్నారు. ఇలా ఆయన అఫిడవిట్?లో తప్పుడు సమాచారం ఇచ్చి అధికారులను, నగర ప్రజలను మోసం చేశారని.. చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను కోరారు.

## కల్చర్ ప్రోగ్రాం స్టేజిని ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 27 ( తెలంగాణ పత్రిక ): డాక్టర్ ఏ.ఎస్.రావు నగర్ డివిజన్ పరిధిలోని జమ్మిగడ్డ లో గల జై జవాన్ కాలనీ మాజీ సైనిక్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జై జవాన్ కాలనీ స్టేజ్ పార్క్ 2లో జరిగిన కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి తో కలిసి పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి. ఈ సందర్భంగా మాజీ సైనికులను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ రాష్ట్ర పార్టీ నాయకులు సోమ శేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు మాజీ డివిజన్ అధ్యక్షులు కాసం మహిపాల్ రెడ్డి జై జవాన్ కాలనీ అధ్యక్షుడు తిరుమలయ్య, వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి ఎం ఏ కరిం, సహాయ కార్యదర్శి జి యస్ యన్ రావు కోశాధికారి రాజు , సాహెబ్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మూడు రాష్ట్రాల నంబర్ ప్లేట్లతో మూడు రాష్ట్రాల లో తిరుగుతున్న వాహనం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 27 ( తెలంగాణ పత్రిక ): మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ వాహనాలను తనిఖీలు చేస్తుండగా ఈ వాహనంలో మూడునంబర్ ప్లేట్లు ఉన్నాయి,ఉత్తరప్రదేశ్,ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ,మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ రవీందర్ రెడ్డి వివరాల ప్రకారం తనిఖీ చేస్తున్న సమయంలో అతను ఉత్తరప్రదేశ్ నుండి తెలంగాణకు వస్తున్నాడు. అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ పట్టుబడిన వాహనదారుడు తెలంగాణ రాష్ట్రంలో వాహనాన్ని దుర్వినియోగం చేసాడు, వాహనం స్వాధీనం చేసుకుని నాగోల్ డ్రైవింగ్ ట్రాక్ లో పెట్టామని చెప్పారు .

## ఉత్తమ ఉద్యోగ అవార్డు అందుకున్న బాదె మల్లేష్

మందమర్రి టౌన్ జనవరి 27 (తెలంగాణ పత్రిక)బాదే మల్లేష్ సింగరేణి లోని ఎస్– పిసి వృత్తిలో ఉత్తమ ఉద్యోగి అవార్డు ను మందమర్రి జిఎం మరియు మందమర్రిఏరియాఏఐటియుసి నాయకుడు శైలేంద్ర సత్యనారా యణ చేతుల మీదుగా ఆ అవార్డును అందుకోవడం జరిగింది మల్లేష్



# పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

## మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు బర్కుటం తిరుపతి ఆధ్వర్యంలో

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 27:రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు రావడం పట్ల ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బర్కుటం తిరుపతి ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పద్మశ్రీ మందకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం చేసి పెద్ద ఎత్తున మందకృష్ణ మాదిగ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ దశాబ్దాల పోరాటానికి అరుదైన గౌరవం దక్కింది గతంలో ఎన్నో ప్రభుత్వాలు వచ్చినప్పటికి మంద కృష్ణను ఎవరు గుర్తించలేదని ఆవేదన వ్యక్తం చేశారు గణతంత్ర దినోత్సవ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం మందకృష్ణను గుర్తించడం చాలా సంతోషించదగ్గ విషయం అన్నారు మందకృష్ణమాదిగ 30ఏళ్ల పోరాటానికి ఆరుదైన గౌరవం లభించిందని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బర్కుటం తిరుపతి సంతోషం వ్యక్తం చేశారు ఫిబ్రవరి 7న హైదరాబాద్ నడిబొడ్డున జరిగే వెయ్యి గొంతులు లక్ష డప్పులు కార్యక్రమానికి మండలంలోని ప్రతి గడప నుండి డప్పుతో తరలిరావాలని,గడపకో డప్పు– గ్రామానికో బస్సు నినాదంతో కదిలి



రావాలని తిరుపతి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు గొల్లపల్లి తిరుపతి బిజెపి మండల అధ్యక్షులు గంట అశోక్ ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు ఇరిగి సందీప్ జోగు జగన్ ప్రధాన కార్యదర్శి శనిగారపు నరేష్ నాయకులు సుందరగిరి నరసయ్య ఎర్రోళ్ల భీమ్ రామ్ గద్దల గణేష్ ప్రవీణ్ గొల్లపల్లి స్వామి ఇరిగి ప్రవీణ్ బండమీది తిరుపతి రాములు లక్ష్మణ్ సుధాకర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు

# మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఘనంగా జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలు



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జనవరి 27):–: ప్రజాపాలనకు తెలంగాణ ప్రజలు ఫిదా అయ్యారని.... 2025 జనవరి 26 రాష్ట్ర చరిత్రలో గుర్తుండిపోయే రోజు అని... ఈ రోజునే తెలంగాణ యావత్తు మెచ్చేలా ప్రతిష్టాత్మకమైన నాలుగు పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అట్టహాసంగా ప్రారంభిస్తోందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మంలోని పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించా రు. ఈ సందర్భంగా జాతీయ జెండాను స్వర్ణకుమారి, దయాకర్ రెడ్డి ఎగుర వేశారు. జాతీయ గీతాలపన అనంతరం జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ.... ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీల అమలులో భాగంగా గణతంత్ర దినోత్సవం రోజున రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండలాల్లో రేషన్ కార్డు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా అనే నాలుగు పథకాలను ప్రారంభించుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ ఫలాలు దక్కేలా పక్కా ప్రణాళికతో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని వివరించారు. పథకాల అమలులో ఎలాంటి అవకతవకలు జరగకుండా ప్రత్యేకాధికారులను కూడా నియమించడం జరిగిందన్నారు. జాబితాలో పేర్లు రాని వారిని ప్రతిపక్షాలు రెచ్చగొట్టి ఉసిగొల్పె ప్రయత్నం చేస్తున్నాయని వారి మాటలు నమ్మి ఆందోళనలకు గురికావద్దని ప్రజలకు సూచించారు. మహానీయులను స్ఫూర్తిగా తీసుకుని కాంగ్రెస్ పార్టీ పరిపాలన కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దొడ్డా నగేష్, మహ్మద్ రఫీదా బేగం, శాఖమూరి రమేష్, మాజీ ఎంపీపీ బోడా మంగీలాల్, గుమ్మా రోశయ్య, లింగాల రవికుమార్, రాష్ట్ర ఓబీసీ మహిళా వైస్ చైర్మన్ హారిక నాయుడు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ముస్తఫా, భూక్యా సురేష్ నాయక్, కొప్పెర ఉపేందర్, అజ్మీర అశోక్ నాయక్, మద్ది కిశోర్ రెడ్డి, టెలికాం అడ్వయిజరీ కమిటీ మెంబర్లు ఉమ్మినేని కృష్ణ, షేక్ ఇమామ్, మందడపు తిరమలరావు, బోడా శ్రావణ్ కుమార్, కీసర పద్మజా రెడ్డి, గురుమూర్తి, చల్లా కృష్ణారెడ్డి, తాళ్లూరి రాము, తోట ప్రసాద్, కాంపాటి రమేష్, మొగిలిచర్ల సైదులు, ఒంటికొమ్ము శ్రీనివాస రెడ్డి, బొజెడ్ల రవి కుమార్, విప్లవ్ కుమార్, సాయికుమార్ యాదవ్, రమాదేవి, యడవల్లి సంతోష్, పాల నాగేశ్వరరావు, అశోక్, శేఖర్ రెడ్డి, ఎయిర్ టెల్ నరసింహారావు, రామిరెడ్డి, కరాటే వేణు, ఏనుగు మహేష్ తదితరులు పాల్గొన్నారు.లి

# ఆర్ట్ ఇంటర్నేషనల్ లో చైల్డ్ ఆర్ట్ కాంపిటీషన్ అవార్డు అందుకున్న చెడపంగు సాయి నవీన్



తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి జనవరి 27: హుజుర్నగర్ గురుకుల బాయ్స్ స్టూడెంట్ చెడపంగు సాయి నవీన్ కు ఆర్ట్ ఇంటర్నేషనల్ యంగ్ అండ్ చైల్డ్ ఆర్ట్ కాంపిటీషన్ 2025 అవార్డు వచ్చిందిహుజుర్నగర్ బాయ్స్ గురుకులాల్లో చదువుతున్న చెడపంగు సాయి నవీన్ 8వ తరగతి గానుగబండ గ్రామం తల్లిదండ్రులు సైదులు,శైలేజా,ఇంటర్నేషనల్ యంగ్ అండ్ చైల్డ్ ఆర్ట్ కాంపిటీషన్ 2025,మరియు దాఔల్ ఆర్ట్ ఫెస్టివల్ ఆర్గనైజేషన్ వారి దాఔల్ కాలేజ్ అఫ్ ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ఆధ్వర్యంలో ప్రపంచం స్థాయిలో డిసెంబర్ నెలలో 2024 నిర్వహించిన వివిధ ఆర్ట్ కాంపిటీషన్స్ లో కలరింగ్, ప్రపంచం స్థాయిలో అంతర్జాతీయ అవార్డు ప్రైజెస్ వచ్చింది. కేటగిరి సి (13,17 ఇయర్స్ ) అవార్డు ఫిబ్రవరి 23 2025 భువనేశ్వర్ ఒడిశా రాష్ట్రము లో ఇస్తారని గతంలో రంగోసత్వం ముంబై వారి సౌజన్య లో జాతీయ స్థాయిలో కోలాజ్ విభాగం లో మూడవ అవార్డు వచ్చింది.తెలిపారు నన్ను ఇంతగా ప్రోత్సహించిన మా ఆర్ట్ టీచర్ డాక్టర్ నాగజాను సూరేపల్లి వారికి నా మనస్పూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తునానని.నా తల్లితండ్రులకు కృతజ్ఞతలు చెప్తున్నాను. ఇంకా ముందు ముందు ఆర్ట్లో మంచి పేరు తెచ్చుకొని మా కుటుంబంకు, గురువులకు, స్కూల్ కి పేరు తెస్తానని అన్నాడు.స్కూల్ ప్రిన్సిపాల్ డి వెంకటేశ్వర్లు, హౌస్ మాస్టర్ వెంకన్న స్టాఫ్ అభినందనలు తెలిపారు.

# బీరప్ప స్వామికి కమనీయంగా కళ్యాణోత్సవం

## మల్గిలో గ్రామ దేవతలు దర్గా చర్చిలో ప్రత్యేక పూజలు

న్యాల్ కల్, జనవరి 27, ( తెలంగాణ పత్రిక) : తెలంగాణ, కర్ణాటక సరిహద్దు, మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే మండలంలోని మల్గి గ్రామంలో గ్రామ దేవతల జాతరోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఈనెల 25న ప్రారంభమైన వేడుకలో భాగంగా ఆదివారం శ్రీ బీరప్ప స్వామికి కళ్యాణోత్సవం, సోమవారం గ్రామ దేవతలు, దర్గాలు, చర్చిలో స్థానిక భక్తులు ప్రత్యేక పూజలు, ప్రార్థన చేశారు. బీరప్ప స్వామికి కళ్యాణోత్సవ కార్యక్రమం కనువిందుగా, కమనీయంగా భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. గ్రామానికి చెందిన మహిళలు అధిక సంఖ్యలో ఉత్సవాల్లో పాల్గొని బోనాలతో ఊరేగింపు నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన కూడలి, దేవాలయాల సమూహం నుండి గ్రామ శివారులోని శ్రీ బీరప్ప స్వామి దేవాలయం వరకు బోనాలతో తరలి వెళ్లారు. డప్పు వాయిద్యాలు, ఆట,పాటలు, భజనలతో ఊరేగింపుగా తరలి వెళ్లారు. అనంతరం ఆలయం చుట్టు బోనాలతో ప్రదిక్షణలు చేసి శ్రీ బీరప్ప స్వామిని దర్శించుకున్నారు. జాతర ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 28న మరియమ్మ, ఉరడమ్మ దేవతలకు బోనాల ఊరేగింపు. 29న శ్రీ లింగమయ్య స్వామి, శ్రీ లక్ష్మీ మాతకు బోనాల ఊరేగింపు కార్యక్రమాలను చేపట్టనున్నారు. స్థానిక భక్తులతో పాటు



సమీపంలోని వివిధ గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి శ్రీ బీరప్ప స్వామి గ్రామ దేవతలు దర్గాను దర్శించుకున్నారు కార్యక్రమంలో గ్రామానికి చెందిన ఉత్సవ నిర్వాహక భక్తులు జడ్గొండ మారుతి శివానంద శ్రీపతి సిద్ధారెడ్డి భూమారెడ్డి విట్టల్ రాజుఅజిముద్దిన్ ఇస్మాయిల్ షౌకత్ స్వామి దాస్ సంజీవరెడ్డి భీమన్న అర్జున్ ప్రతాపరెడ్డి జైపాల్ రెడ్డి నరసింహారెడ్డి స్వామి దాస్ దత్తు మారుతి కృష్ణ మహేష్ సిద్ధూ నగేష్ సునీల్ రాకేష్ సిద్ధూ తదితరులు పాల్గొన్నారు

## కట్ల చంద్రశేఖర్ రెడ్డి చేతుల మీదుగా తెలంగాణ పత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ..



రంగారెడ్డి జిల్లా,శేరిలింగంపల్లి నియోజకవర్గం, జనవరి 27, (తెలంగాణ పత్రిక):శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కట్ల చంద్రశేఖర్ రెడ్డి, మరియు యూత్ కాంగ్రెస్ 110 డివిజన్ ప్రెసిడెంట్ మధు కుమార్, చేతుల మీదుగా 2025 నూతన సంవత్సరం తెలంగాణ పత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించటం జరిగింది ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కట్ల చంద్రశేఖర్ రెడ్డి, మాట్లాడుతూహౌతెలంగాణ పత్రికహౌ ప్రజల సమస్యలపై పోరాడుతు నిజం మా విజన్ అంటూహౌ నిర్భయంగా ప్రజా సమస్యలనీ రాస్తున్న పత్రికహౌతెలంగాణ పత్రికహౌ ఇలాగే ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా ముందుకు వెళ్లాలని అన్నారు తెలంగాణ పత్రికహౌ యాజమాన్యానికి సిబ్బందికి విలేకరులకు శుభాకాంక్షలు తెలియ జేశారు మరియు యూత్ కాంగ్రెస్ 110, డివిజన్ ప్రెసిడెంట్ మధు కుమార్, మాట్లాడుతూహౌసమాజం లో జరుగుతున్న విషయాలను ప్రతిరోజు పత్రికహౌద్వారాహౌ ప్రజల వద్దకు చేరవేస్తున్న పత్రిక తెలంగాణ పత్రికహౌ అని అంటూ తెలంగాణ పత్రిక యాజమాన్యానికి విలేకరులకి శుభకాంక్షలు తెలిపారు...

## అంగన్వాడి కేంద్రాలు పరిశీలన సిడిపిఓ వీరలక్ష్మి



కొడిమ్యాల జనవరి 27.తెలంగాణ పత్రిక:కొడిమ్యాల మండల కేంద్రం లోని 10 అంగన్వాడి కేంద్రాలతో పాటు, నాచుపల్లి గ్రామంలోని ఐదు అంగన్వాడి కేంద్రాలు సిడిపిఓ వీరలక్ష్మి సోమవారం తనిఖీ చేశారు. జిల్లా సంక్షేమ అధికారి సూచనల మేరకు అంగన్వాడీ కేంద్రాలు నిర్వహిస్తున్న సొంత భవనాలు. కిరాయి భవనాలు రెండు ఫ్రీ భవనాలు లోపల గోడలు.నేల.పైకప్పు.కరెంటు.టాయిలెట్స్ వసతులు ఎలా ఉన్నాయి అని క్షుణ్ణంగా పరిశీలించారుప్రీస్కూల్ కార్యక్రమాలు రిజిస్టర్లు.కేంద్రంలోని నిత్యవసరసరుకులు తనిఖీ చేశారు.ఈసందర్బంగా అర్హులైన ప్రతి ఒక్కరికి అంగన్వాడీ సేవలు అందించాలని టీచర్ల కు సూచించారు.

## బెస్ట్ టాక్స్ పెయిర్ అవార్డు అందుకున్న పంజాల శ్రావణ్ కుమార్ గౌడ్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 27 ( తెలంగాణ పత్రిక ): గ్లోబల్ బిజినెస్ నెట్వర్క్ సంస్థ వ్యవస్థాపకులు శ్రీకాంత్ కదారి జీబీన్ సంస్థ ఏర్పాటు చేసి సమాజంలో ఉన్న హిందూ వ్యాపారం చేసే వ్యక్తులను ఒకటి చేసి ఒకరికొకరుగా పరిచయ వేదికలు ఏర్పాటు చేస్తూ వ్యాపారం అభివృద్ధిలో భాగంగా వారి సహకారాలు అందిస్తున్నారు. అందులో భాగంగా లకిడికపూల్ లో రిపబ్లిక్ డే సందర్భంగా బెస్ట్ టాక్స్ ప్లేయర్ అవార్డు వివిధ వ్యాపారాలు చేస్తున్న వారిని సన్మానించి టాక్స్ కడుతున్న వారికి మెమెంటో అందజేశారు, అవార్డు గ్రహీత పంజాల శ్రావణ్ గౌడ్ ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ తెలంగాణ ప్రధాన కార్యదర్శి మాట్లా డుతూ భారతదేశంలో వ్యాపారం చేసే ప్రతి ఒక్కరు ఇన్కమ్ టాక్స్ కట్టాలి భారతదేశంలో అభివృద్ధిలో పాలు పంచుకోవాలని నరేంద్ర మోడీ చేస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమంలో మన వంతు హిందువులు బాధ్యత తప్పకుండా ఉండాలి అని కోరడం జరిగినది.

## డాక్టరేట్ పొందిన కార్పొరేటర్ బొడిగే స్వాతి కృష్ణ గౌడ్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 27 ( తెలంగాణ పత్రిక ):పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ మాజీ కార్పొరేటర్ బొడిగె స్వాతి కృష్ణ గౌడ్ కు గౌరవ డాక్టరేట్ ను ప్రకటించిన న్యూ లైఫ్ తీయాలజికల్ యూనివర్సిటీ.బోడిగె స్వాతి కృష్ణ గౌడ్ చిన్న వయస్సులోనే రాజకీయాల్లో రంగప్రవేశం చేసి తనవంతు సామాజిక బాధ్యతగా పేద ప్రజలకు సేవ చేస్తూ వచ్చారు కార్పొరేటర్ గా ఉన్న తాను అనతి కాలంలోనే డివిజన్లోని ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ఇలా పలు రంగాల్లో సేవా కార్యక్రమాలు చేస్తూ అద్భుత ధైర్య సాహసాలను కనబర్చారు,ఇలాంటి సమయంలో మాజీ కార్పొరేటర్ బోడిగే స్వాతీ క్రిష్ణ గౌడ్ సామాజిక సేవలను గుర్తిస్తూ న్యూ లైఫ్ తీయాలజికల్ యూనివర్సిటీ రవీంద్ర భారతి లో జరిగిన కార్యక్రమంలోలి గౌరవ డాక్టరేట్ ను అందించారు.

## తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆవిర్భావదినోత్సవ

మందమర్రి టౌన్ జనవరి 27 (తెలంగాణ పత్రిక):ఈ రోజు ఉదయం: 09 గంటలకు మందమర్రి మార్కెట్ టిబి జీకే ఎస్ యూని యన్ ఆఫీస్ దగ్గర యూనియన్ జెండా పతాకావిష్కరణ చేసిన మంద మర్రి ఏరియా టీబీజీకేఎస్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ మేడిపల్లి సంపత్, అనంతరం కేక్ కట్ చేసి స్వీట్స్ పంచి సంబరాలు జరుపు కున్న మందమర్రి ఏరియా టీబీజీకేఎస్ యూనియన్ నాయకులు ఈ కార్యక్ర మంలో మందమర్రి పట్టణ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకు లు, టీబీజీకేఎస్, యూనియన్ ఏరియా నాయకులు, సెంట్రల్ ఆల్ డిపా ర్ట్మెంట్ నాయకులు, అన్ని గనుల పిట్ సెక్రెటరీలు వార్డు అధ్యక్షులు,యూత్ విద్యార్థి సోషల్ మీడియా నాయకులు, మహిళ నాయకురాలు పాల్గొన్నారు



# సంపాదకీయం

## సామ్రాజ్యవాదం వాణిజ్య వైరం

అమెరికా నాయకత్వంలోని సామ్రాజ్యవాద దేశాలు ఏకపక్షంగా ఇతర దేశాలపై విధించే ఆంక్షలకు ఐరాస నుండి ఎటువంటి ఆమోద ముద్రా లేదు. తమ చెప్పుచేతల్లో మెలగడానికి నిరాకరించే సాహసానికి ఒడిగట్టినందుకు ప్రపంచంలో మూడో వంతు దేశాల మీద ఇప్పటివరకూ ఏదో ఒక విధమైన ఆంక్షలను విధించినట్టు ఒక అంచనా. పశ్చిమ దేశాలలోని ఆర్థిక సంస్థలలో ఆ యా దేశాలు పెట్టిన పెట్టుబడు లను స్తంభింపజేయడం ఆ ఆంక్షలలోని ఒక భాగం. ఇరాన్, క్యూబా, ఉత్తర కొరియా వంటి దేశాల విషయంలో ఇదే జరుగుతోంది. ఇటీవల రష్యా కూడా వాటితో పాటు ఈ తరహా ఆంక్షలకు గురైంది. ఈ విధంగా సంపదను స్తంభింపజేయడం పెట్టుబడిదారీ సూత్రాలకే విరుద్ధం. అది కేవలం అంతర్జాతీయ దారి దోపిడీ మాత్రమే. కాని సామ్రాజ్యవాద దేశాలకు ఇటువంటి చర్యలు చేపట్టడంలో ఎటువంటి ఊగిసలాటలూ ఉండవు. పుండు మీద కారం జల్లినట్టు, ఇటీవల ఉక్రెయిన్ యుద్ధం సందర్భంగా స్తంభింపజేసిన రష్యన్ పెట్టుబడుల మీద వచ్చిన వడ్డీని ఆ రష్యా మీద ఉక్రెయిన్ సాగిస్తున్న యుద్ధానికే ఆర్థిక తోడ్పాటుగా అమెరికా అందించింది. ఇంకోవైపు నయా ఉదారవాద విధానాలను మూడవ ప్రపంచ దేశాల మీద అదే పనిగా రుద్దుతున్నారు. అదంతా ఆ దేశాల మంచికేనని మోసపుచ్చే విధంగా చెప్తున్నారు. అంతర్జాతీయ వ్యాపారం మీద ఎటువంటి షరతులూ, ఆంక్షలూ విధించకూడదన్నది ఆ విధానాలలో ఒక భాగం. కాని, అమెరికా తన వంతుకు వచ్చేసరికి మాత్రం అందుకు భిన్నంగా ఆంక్షలు విధించడానికి పూనుకుంది. తమ దేశంలో ఉపాధి అవకాశాలను పెంచుకోడానికి, వాణిజ్య లోటును తగ్గించుకోడానికి ఈ విధంగా చేస్తోంది. ఇతర దేశాలు మాత్రం ఆ విధంగా చేయడానికి వీలు లేదని కన్నెర్ర చేస్తుంది. అమెరికా అనుసరించే ఈ రక్షణాత్మక విధానం ప్రధానంగా చైనాను లక్ష్యంగా చేసుకుంది. ఇప్పుడు ఆ చర్యలను మరింత కఠినంగా అమలు చేయబోతున్నట్టు ట్రంప్ ప్రకటించాడు. చైనా నుండి వచ్చే దిగుమతులపై ఇప్పుడున్న సుంకాలకు తోడు అదనంగా మరో 10 శాతం సుంకాన్ని విధించనున్నట్టు ప్రతిపాదించాడు. చైనా నుండి అవాంఛనీయమైన ఔషధాలు దిగుమతి అవుతున్నాయని, అటువంటి సరుకులు రాకుండా చర్యలు తీసుకుంటా మని చైనా నాయకులు హామీ ఇచ్చినా దానిని నిలుపుకోలేకపోయారని, అందుకే అదనపు సుంకాన్ని విధిస్తున్నామని ట్రంప్ తన చర్యను సమర్ధించుకుంటున్నాడు. తాను ఏమనుకుంటే అది చేయగలనని అమెరికన్ సామ్రాజ్యవాదం భావిస్తోంది. తాను ఏం చేస్తే అదే చట్టం అన్నట్టు ఉంది. పెట్టుబడిదారీ వ్యవస్థ సూత్రాలనే తాను ఉల్లంఘించినా, తక్కిన దేశాలు ఏ సూత్రాలను పాటించాలో నిర్దేశించే తాను అవే సూత్రాలను ఉల్లంఘించినా అమెరికా లెక్క చేయదు. ఐతే, ఈ ఏకపక్ష ధోరణి ఇప్పుడు తీవ్ర సవాలును ఎదుర్కుంటోంది. ఇంకా చెప్పాలంటే కుక్క కాటుకి చెప్పు దెబ్బ అన్న పరిస్థితిని అమెరికా చవిచూస్తోంది. సెమి కండక్టర్ల తయారీకి సంబంధించిన టెక్నాలజీని చైనాకు ఎగుమతి చేయకూడదని అమెరికా నిషేధించింది. దానికి ప్రతిస్పందనగా చైనా యాంటిమొనీ అనే లోహాన్ని అమెరికాకు ఎగుమతి చేయకుండా నిషేధించింది (ఈ యాంటిమొనీని వివిధ "భద్రతా" సంబంధిత కార్యకలాపాలలో వినియోగిస్తారు.). దాని వలన అమెరికాలో యాంటిమొనీ ధర విపరీతంగా పెరిగింది. ఇటీవల తాము అమెరికా నుండి ముడిచమురు కొనుగోలును మొత్తంగా ఆపేస్తున్నామని చైనా ప్రకటించింది. ఇది అమెరికాకు పెద్ద దెబ్బ. ఇప్పటికే అమెరికన్ చమురు దిగుమతులను చైనా తగ్గించుకుంటూ వస్తోంది. 2023లో 15.06 కోట్ల బ్యారెళ్ళ ముడిచమురును దిగుమతి చేసుకుంటే దానిని 2024లో 8.19 కోట్ల బ్యారెళ్ళకు తగ్గించుకుంది. అంటే 46 శాతం తగ్గింది. అమెరికా నుండి ముడిచమురును కొనుగోలు చేసే దేశాలలో రెండవ అతి పెద్ద కొనుగోలుదారుగా ఉండిన చైనా ఇప్పుడు ఆరవ స్థానానికి తగ్గింది. ఇప్పుడు పూర్తిగా ఆ దిగుమతులను అమెరికా నుండి నిలిపివేయబోతోంది. ట్రంప్ హయాంలో అమెరికా ప్రపంచంలోనే అతి పెద్ద ముడి చమురు ఉత్పత్తిదారుగా, ఎగుమతి దారు గా తయారైంది. రష్యా నుండి యూరోపియన్ దేశాలు సహజ వాయువును దిగుమతి చేసుకోడానికి నిర్మించిన 'నార్డ్ స్ట్రీమ్' గ్యాస్ పైప్ లైన్‌ను 2022లో పేల్చివేయడం వెనుక సిఐఎ హస్తం ఉందని అమెరికన్ పాత్రికేయుడు సైమోర్ హెర్ష్ బలంగా వాదిస్తున్నాడు. అలా పేల్చివేయడం ద్వారా యూరప్ దేశాలు రష్యా నుండి దిగుమతి చేసుకునే బదులు అమెరికా మీద ఆధారపడవలసి వస్తుందన్నదే అమెరికా వ్యూహం. ఆ తర్వాత వాస్తవంగా అదే జరిగింది. కాని ఇప్పుడు చైనా అమెరికా నుండి చమురు కొనుగోలును నిషేధిస్తే అమెరికా కొత్త కొనుగోలుదారులను వెతుక్కోవలసి వస్తుంది. అమెరికా నుండి ముడి చమురు దిగుమతులను నిలిపి వేయాలని చైనా నిర్ణయించడం కేవలం ఒక తక్షణ వాణిజ్య ప్రతీకార చర్య మాత్రమే కాదు. అమెరికా మీద ఇంధన అవసరాల కోసం ఆధారపడే స్థితి నుండి బైటపడాలన్న ఆలోచన కూడా ఉంది. అలా ఆధారపడే స్థితి కొనసాగితే భవిష్యత్తులో అమెరికా ఎప్పుడైనా చైనాను బ్లాక్‌మెయిల్ చేసే అవకాశం ఉంటుంది. అమెరికా నుండి వచ్చే ముడిచమురు దిగుమతులను నిలిపివేస్తే అప్పుడు చైనా ఇంధన అవసరాలు ఎలా తీరుతాయి? దీనిని పరిష్కరించడానికి రష్యా నుండి, ఇరాన్ నుండి, వెనిజులా నుండి ముడి చమురు దిగుమతులను పెంచుకోవాలని చైనా నిర్ణయించింది. ఈ మూడు దేశాలూ అమెరికా దాడులకు లక్ష్యంగా ఉన్న దేశాలే. అవన్నీ అమెరికా ఆంక్షలను ఎదుర్కొంటున్నాయి. ఆంక్షల కారణంగా ఆ దేశాల నుండి ఎగుమతి అయ్యే ముడిచమురు ప్రస్తుతానికి చౌకగా దొరుకుతోంది. రష్యా నుండి ముడి చమురు కొనుగోలును పెంచితే అటు అమెరికా మీద ఆధారపడదమూ తగ్గుతుంది, ఇటు చౌకగా చమురు కూడా లభిస్తుంది. ఇది రెండు విధాలా చైనాకు ప్రయోజనకరమే దానికి భిన్నంగా ట్రంప్ యూరప్ మార్కెట్‌ను చేజిక్కించుకుని సాధించిన "విజయానికి" బదులు చైనా మార్కెట్‌ను కోల్పోయాడు. దానితోబాటు చైనాను ఒత్తిడి చేయగల శక్తి కూడా తగ్గిపోయింది. చైనా అనుసరిస్తున్న ఈ వైఖరి పట్ల ట్రంప్ చాలా ఆగ్రహంతో ఉన్నాడు. చైనా అమెరికాతో వాణిజ్య యుద్ధానికి దిగుతోందని ఆరోపిస్తున్నాడు. ఐతే, అమెరికాయే ఈ వాణిజ్య యుద్ధాన్ని ప్రారంభించింది అన్నది వాస్తవం. దానికి ప్రతిస్పందనగా చైనా రక్షణాత్మక చర్యలు చేపట్టింది. ఇంతకాలమూ నిస్సహాయంగా ఉండే బడుగు దేశాలను బెదరగొట్టడానికి, వాటిని తనకు అనుగుణంగా లొంగదీసుకోడానికి అమెరికా అనుసరిస్తున్న ఆంక్షల వ్యూహానికి భిన్నమైన దిశగా అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందాలు ఇప్పుడు మొదలయ్యాయి. ఇవి అమెరికన్ సామ్రాజ్యవాద ఆధిపత్యాన్ని బలహీనపరుస్తాయి. చాలా పరిమితమైన, వేళ్ళ మీద లెక్కించగల సంఖ్యలో ఉండే దేశాల మీద ఆంక్షలు విధించినంతకాలమూ ఆ ఆంక్షలు చాలా బలంగా ప్రభావం చూపగలిగాయి. ఆ దేశాలను లొంగదీసుకోడానికి తోడ్పడ్డాయి. కాని ఎప్పుడైతే అమెరికా ఆంక్షలకు గురయ్యే దేశాల సంఖ్య బాగా పెరిగిపోయిందో, అప్పుడు ఆ విధంగా ఆంక్షలకు గురైన దేశాల నడుమ ప్రత్యామ్నాయ వాణిజ్య ఏర్పాట్లకు ప్రాతిపదిక ఏర్పడింది.

# ముగిసిన ఎంపీఆర్ క్రికెట్ టోర్నమెంట్

## విజేతలకు బహుమతులు అందజేసిన మందముల పరమేశ్వర్ రెడ్డి







మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 27 ( తెలంగాణ పత్రిక ) ఎంపీఆర్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ముగిశాయి. రామంతాపూర్ కు చెందిన సందీప్, డివిజన్ అధ్యక్షులు రఫీ ఆధ్వర్యంలో ఈ టోర్నమెంట్ ను రామంతాపూర్ చిన్న చెరువు ఏరియాలో నిర్వహించారు. విజేతలకు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి బహుమతులను అందజేశారు. ఈ టోర్నమెంట్ లో విన్నర్స్ గా అసిఫ్ టీం, రన్నర్స్ సిద్ధిక్ టీం విజయం సాధించాయి. విజేతలకు నగదు బహుమతులుగా రూ.15,000, రూ.7,500 చొప్పున పరమేశ్వర్ రెడ్డి అంద చేశారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి టోర్నమెంట్ ను నిర్వహించిన నిర్వాహకులు సందీప్, రఫీ లను అభినందించారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రతినిది తౌఫిక్ జిమ్ సందీప్ ఆకారపు అరుణ్ ,ఉదయ్ భాస్కర్ గంగపుత్ర ,వజీర్ బాబా ,బులెట్ అశోక్ ,సంధ్యారాణి ,గాయత్రి, ఆదినారాయణ గౌడ్ ,పూస సత్తయ్య ,మహమ్మద్ అతీక్ సురేష్ యాదవ్ ,మిట్టు గౌడ్, హరీష్ గౌడ్, మొహమ్మద్ షకీల్ ,మామ షబ్బీర్ ,మహమ్మద్ నయీమ్ వాసు నాయక్ చిన్న సూరి మధు నాని సాయి జాను బన్నీ యాదవ్ పాల్గొన్నారు

# కాటమయ్య రక్ష కవచ్ కిట్ల ట్రైనింగ్

## బీసీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ వారు అచ్యుతాపురం రాక



దమ్మపేట తెలంగాణ పత్రిక జనవరి 27:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట మండలం, అచ్యుతాపురం గ్రామంలో దమ్మపేట కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘం సభ్యులకు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ మరియు బిసి వెల్ఫేర్ డిపార్ట్మెంట్ వారి శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కల్లుగీత వృత్తి దారులకు కాటమయ్య రక్ష కవచ్ కిట్ల ట్రైనింగ్ ని నల్గొండ జిల్లా నుంచి వచ్చిన శిక్షణ నిర్వాహకులు సమక్షంలో సోమవారం రోజున అచ్యుతాపురం గ్రామంలో రామాలయం ఎదురుగా గల తాటి చెట్ల వద్ద నిర్వహించారు. ట్రైనింగ్ అనంతరం సభ్యులకు బీసీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ అధికారిణి విజయలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ అట్టం లక్ష్మణరావు, దుర్గమ్మ మరియు ప్రొఫెషనల్ ఎక్సైజ్ శాఖ డిపార్ట్మెంట్ పి. భరత్ ఆధ్వర్యంలో కాటమయ్య రక్ష కవచ్ కిట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అచ్యుతాపురం గ్రామ ప్రజలు కొనకళ్ళ కృష్ణ, బైగాని కృష్ణ, కొనకళ్ళ లక్ష్మీనర్సు, పానుగంటి చెన్నారావు, గొల్లపల్లి సత్యనారాయణ, దమ్మపేట కల్లుగీత సొసైటీ ఇంచార్జ్ పానుగంటి లక్ష్మణ్ గౌడ్, సభ్యులు పానుగంటి రామారావు, కొనకళ్ళ వెంకట్రావు, కాసగాని సూరిబాబు, పానుగంటి వెంకటేశ్వరరావు, కొప్పుల రాంబాబు, బొమ్మగాని చిన్న లక్ష్మీనారాయణ, పానుగంటి దుర్గారావు, బైగాని రాంబాబు, గొల్లపల్లి ప్రసాద్, కొనకళ్ళ గంగాధరరావు, గొల్లపల్లి ఆదినారాయణ, కొనకళ్ళ చెన్నారావు, పర్సా చెన్నారావు, కొనకళ్ళ మహేష్, బైగాని సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు ఆర్గానిక్ పాడ్స్ రేషన్ షాపుల ద్వారా అందించాలి

## సీఎం గ్రామానికి భారీగా బయలుదేరిన మహిళలు

తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి జనవరి 27:మహిళలకు ఆర్గానిక్ పాడ్స్ రేషన్ షాపులు ద్వారా అందించాలని విన్నపం ఒక పోరాటం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షురాలు చీకూరి లీలావతి అన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో జనవరి 26 ఇందిరా పార్క్ నుంచి ముఖ్యమంత్రి స్వగ్రామం కొండ రెడ్డిపల్లి వరకు కారు ర్యాలీ ప్రభుత్వ పరిమిషన్తో ఆ గ్రామానికి చేరుకోవటం జరిగింది. మహిళలకు, విద్యార్థులకు నెలవారి అవసరమైన ఆర్గానిక్ ప్యాడ్స్ నురేషన్ షాపుల ద్వారా అందించాలని, చట్ట సభలో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ ప్రకారం అమలు చేస్తూ ఎన్జీవో లో పనిచేస్తున్న మహిళలకు ఎమ్మెల్సీ కేటాయించాలని, నెలసరి సమయంలోమూడు రోజులు సెలవులు ప్రకటించాలని, రోజుకిరోజుకు మహిళలపై హత్యలు అత్యాచారాలను ఎక్కువైతున్నాయి వాటిని కట్టడి చేసే బాధ్యత.ప్రభుత్వంపై ఉందని మహిళా దినోత్సవం మార్చి 8న వీటిని వెంటనే చేయాలని డిమాండ్ చేశారు. ఈ




విషయాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడానికి నిర్ణయించామని తెలిపారు. ఈ కార్యక్రమం సావిత్రిబాయి పూలే ఫౌండేషన్ సీఈవో పరమేశ్వరి, ప్రొఫెసర్ మొగులపల్లి బాగయ్య అధ్యక్షులు మీనంగోపి బోయ, నమిత, శారద, మధులత, నిర్మల, మంజుల హైకోర్టు అడ్వకేట్లు, రోజా కుమారి బీసీ నేత, ధనలక్ష్మి, నాగుల శ్రీనివాస్ యాదవ్ హైకోర్టు అడ్వకేట్, సత్యనారాయణ, నరసయ్య, బడే సాయి, వెంకటస్వామి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# రైతుల కళ్ళల్లో ఆనందం చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### -రానున్న స్థానిక ఎలక్షన్లలో నా బీసీలంతా ఐకమత్యంతో ఇందిరమ్మ రాజ్యాన్ని నిర్మించాలి- తెలంగాణ బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్

తెలంగాణ పత్రిక,హైదరాబాద్ జనవరి 27:తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల కళ్ళల్లో ఆనందం చూడడమే తమ లక్ష్యంగా పనిచేస్తూ ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మరియు రేషన్ కార్డులు మంజూరు చేయడం కాంగ్రెస్ పార్టీ వేసిన మరో ముందు అడుగు అని బిసి స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. సోమవారం నాడు ఆయన పత్రిక ప్రకటన విడుదల చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నాలుగు కీలక పథకాలు ప్రారంభం అయిన నేపథ్యంలో రైతులకు పంట పెట్టుబడి అందించే రైతు భరోసా, భూమి లేని రైతు కూలీలకు ఆర్థిక సహాయం అందించే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, పేదలకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలు ఇందులో అనేకమంది బీసీలు లబ్ధి పొందే అవకాశం ఉందని శ్రీకాంత్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. గత పది సంవత్సరాలుగా ఎలాంటి అభివృద్ధికి నోచుకోని వెనుకబడిన తరగతుల వారికి(బీసీలకి) కాంగ్రెసు రాష్ట్ర ప్రభుత్వం మన ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ అభివృద్ధి కార్యక్రమం యావత్తు తెలంగాణ రాష్ట్రానికి ఒక ముందడుగు



అని, దావోసు లో జరిగిన ఆర్థిక సదస్సు– 2025 తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడుల వరద రావడం అభినందనీయమని అన్నారు. ఎందరు ఏమీ అనుకున్నా రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో నా.. బీసీ కులాల కార్యకర్తలంతా స్థానిక సంస్థల ఎన్నికల్లో సమర శంఖారావం పూరించి గ్రామీణ ప్రాంతాలలో ఇందిరమ్మ రాజ్యాన్ని ఏర్పాటు చేసేందుకు మీ వంతు కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపు ఇస్తున్నానని యువ నాయకులు బిసి స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత గౌడ్ తెలియజేశారు.

# డ్రంకన్ డ్రైవ్ కేసులో ఐదుగురికి జైలుశిక్ష..



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 27 :బోధన్ మండల కేంద్రంలో మద్యం తాగి వాహనాలు నడిపిన కేసులో ఐదుగురికి జైలు శిక్ష విధిస్తూ న్యాయస్థానం తీర్పునిచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలో డ్రంకన్ డ్రైవ్తనిఖీలు చేస్తుండగా.. సంగం గ్రామానికి చెందిన గంగాదీపక్?, రెంజల్ బేస్‌నకు చెందిన సాయిలు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకున్నారు. సోమవారం సెకండ్? క్లాస్? మేజిస్ట్రేట్? ఎదుట హాజరు పర్చారు. బహిరంగంగా మద్యం తాగుతున్న మరో ఇద్దరికి, అంబేద్కర్? చౌరస్తాలో రోడ్డుపై పండ్ల బండి ఏర్పాటు చేసి అంతరాయం కలిగించిన ఒకరిని కూడా మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపర్చగా ఒకరోజు జైలుశిక్ష విధిస్తూ కోర్టు తీర్పునిచ్చిందని పోలీసులు తెలిపారు.

# దివ్యాంగులకు'కిరణ్ గౌడ్'ట్రై సైకిల్స్ వితరణ..



(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి జనవరి 27: దివ్యాంగులు సైతం సకలాంగుల తరహాలో తమ అవసరాల కు ఇతరులపై ఆధారకుండా ఒంటరిగానే కదలాలి. తిరుగాలి,ప్రయాణించాలి. అప్పుడే వారికి ఆత్మస్థైర్యం పెరుగుతుందని భావించాడు మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన మాజీ వార్డ్ మెంబర్ చిర్రగోని కిరణ్ గౌడ్. నడవలేని దివ్యాంగులకు ట్రై సైకిల్స్ వితరణ చేయాలనుకున్నాడు. తన సొంత డబ్బులను వెచ్చించి అదే గ్రామానికి చెందిన ఇద్దరు దివ్యాంగులు పిల్లలమర్రి కవిత, దాసరి ధర్మయ్య లకు కిరణ్ గౌడ్ తన సొంత డబ్బులు రూ.16,000 వెచ్చించి ట్రై సైకిల్స్ తీసుకువచ్చి సోమవారం అందజేశాడు. జనవరి 13న సైతం ఏర్పుల ఉప్పలయ్య అనే వికలాంగునికి ట్రై సైకిల్ ప్రజెంటేషన్ చేశాడు. దీంతో గ్రామస్తులు దివ్యాంగులపై కిరణ్ గౌడ్ కు ఉన్న ప్రత్యేక శ్రద్ధ ఔదార్యాన్ని కొనియాడుతూ అభినందిస్తున్నారు.

# గామా పౌండేషన్ ఆర్థిక భరోసా



చొప్పదండి, తెలంగాణ పత్రిక, జనవరి 27.గామా ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ చొప్పదండి నియోజకవర్గం కరీంనగర్ జిల్లా ఫౌండేషన్ సీఈఓ దుర్గ ప్రసాద్ ఆదేశాల మేరకు గామా ఫౌండేషన్ లో రిజిస్ట్రేషన్ చేసుకున్న కుటుంబాలకు ఆర్థిక భరోసా లో భాగంగా ఈ రోజు చొప్పదండిలో ప్రాజెక్ట్ డైరెక్టర్ జోగు పాల్ మాజీ ఎంపీపీ వల్లాల క్రిష్ణహరి ఆధ్వర్యంలో 130 కుటుంబాలకు 1000 రూపాయల చొప్పున పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ పేరుమండ్ల గంగయ్య గౌడు,ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస్,సురేష్,రాకేష్,ఎం సి ఓ అనుమల్ల రాజశేఖర్,దూస కైలాసపతి, ఎలిగేటి వెంకటేశం,సిరిపురం ఆంజనేయులు, వల్లాల సాయి కృష్ణ, ఇప్పనపల్లి రాజేశం, అనుమల్ల రమణ, సిరిపురం లింగమూర్తి, కళ్యాణం శ్రీనివాస్ వల్లాల వినయ్ కుమార్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మెడికల్ షాప్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్ తో కలిసి పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



కొత్తగూడెం ఆర్ సి జనవరి 27 (తెలంగాణ పత్రిక):కొత్తగూడెం ( ) గవర్నమెంట్ హాస్పిటల్ ఏరియాలో బాడిశ మోహన్ రావు, బాడిశ మహేష్ నూతనంగా ఏర్పాటు చేసిన విజయ ఫార్మసి మెడికల్ షాపు ప్రారంభోత్సవ కార్యక్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్ ,సింగరేణి జిఎం మొకాళ్ళ తిరుమలరావు తో పాటుగా టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు తక్కువ ధరలో మందులు ఇవ్వాలని కోరారు.

# మన వార్త పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన చుంచుపల్లి ఎస్ ఐ ఏం రవికుమార్

కొత్తగూడెం ఆర్ సి జనవరి 27 (తెలంగాణ పత్రిక ):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం స్థానిక పోలీస్ స్టేషన్లో మన వార్త పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ –2025ను ఎస్ ఐ ఎం రవికుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారదిగా మీడియా ఉండాలని ఆయన సూచించారు. అవినీతి అక్రమాలను ఎండ గట్టే విధంగా మీడియా ముందుంటుందని. ప్రజాస్వామ్యాన్ని అమలుపరిచే విధంగా మీడియా నాలుగో స్తంభంగా ఉంటుందని పేర్కొన్నారు, ఈ యొక్క కార్యక్రమంలో మన వార్త రూరల్ రిపోర్టర్ జక్కుల సంపత్, జిల్లా స్టాపర్ జక్కుల ఫాల్గుణ, మరియు రిపోర్టర్లు కురిమెళ్ళ శంకర్ , తూముల శ్రీనివాస్, ప్రేమ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.



# మల్లారెడ్డిపేటలో వీరాంజనేయ స్వామి విశిష్టతలు

**- కోరిన వారికి కొంగు బంగారం- స్వామిని దర్శిస్తే సర్వపాపలకు తొలగిపోవును**

**- మల్లారెడ్డిపేట వీరాంజనేయ స్వామి దేవస్థానంపై ప్రత్యేక కథనం**



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 27:రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని భీముని మల్లారెడ్డిపేటలో భీముని గుట్ట మీద ఉన్న వీరాంజనేయ స్వామి గుడి విశిష్టమైన నేపథ్యం కలది. ఇక్కడ మానేరు నది రెండు పాయలుగా విడిపోతుంది. ఐదు వేల ఏండ్ల క్రితం ఇక్కడే 'మాండవ్య' మహాముని ఆశ్రమం నిర్మించుకొని తపస్సు చేశాడట. గుట్టపై శివలింగాన్ని ప్రతిష్ఠించి, నిత్యం అభిషేకిం చేవాడట. అందుకే ఈ వాగుకు 'మాండవ్య నది' అన్న పేరొచ్చింది. కాలక్రమంలో అది 'మానేరు'గా స్థిరపడిపోయింది. ఎత్తయిన కొండలు. పచ్చని వనాలు. గలగలపారే వాగు. పక్కనే శివకేశవ ఆలయాలు. ప్రకృతి రమణీయతతో, ఆధ్యాత్మిక శోభతో అలరారుతున్నది 'భీముని మల్లారెడ్డిపేట'. భక్తుల కోరికలు తీర్చే పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్నది.

11వ శతాబ్దంలో ఈ ప్రాంతాన్ని చాళుక్యులు పాలించారు. వారి కాలం లోనే ఇక్కడి విశిష్టతను మాండవ్య ముని ప్రతిష్టించిన శివలింగ మహిమను తెలుసుకొని, ఒకే ప్రాంగణంలో సీతా రామలక్ష్మణులతోపాటు కేశవుడి ఆలయాలను కూడా నిర్మించారు. ఆలయానికి ముందు భాగంలో రెండంత స్తుల్లో నిర్మించిన రాతి మండపం మరో అద్భుతం. చాళుక్యుల శిల్పాకళా వైభవనికి గుర్తుగా అలరారే మండపాన్ని చూసేందుకు రెండు కళ్లు చాలవు. దీనిపైకి వెళ్లడానికి మెట్ల మార్గం కూడా ఉంది. ఈ మండపం పైకి ఎక్కి చూస్తే గుట్టల మధ్యనుండి పారే మానేరు నది, అటవీ ప్రాంత అందాలు కనువిందు చేస్తాయి. శివకేశవులు,సీతారామలక్ష్మణులతోపాటు ఇక్కడ కొలువైన తొమ్మిది అడుగుల ఏక శిలా ఆంజనేయస్వామి భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతున్నాడు. ముందు ఈ హనుమాన్ విగ్రహం లేదు. ఇది చాళుక్యుల కాలం తర్వాత ప్రతిష్టించిన విగ్రహం. గొప్ప మహిమాన్విత యంత్రంతో మునులు ఋషులు దీన్ని ప్రతిష్టించారని చెబుతారు. వీరాంజనేయ స్వామి నమస్కరించడానికి మడిచిన చేతులు సరిగ్గా శ్రీ రామచంద్ర మూర్తి వారి పాదాలకి సమాంతరంగా ఉంటాయి. పొద్దు పొడవగానే సూర్యకిరణాలు ఈ గుడి ప్రాంగణాన్ని బంగారు వర్ణంతో అభిషేకిస్తాయి. ఇది ఒక అద్భుతమైన వాస్తుగా చెప్పవచ్చు. ఈ



హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠాపన వెనకా ఒక కథ ప్రచారంలో ఉన్నది. పూర్వం ఈ గుట్టకు సమీపంలో ఓ బ్రహ్మారాక్షసి సంచరించేదట. యజ్ఞయాగాలు చేసుకొనే ఋషులకు ఇబ్బంది కలిగించేదట ఓ రోజు శ్రీరాముడు స్థానిక పూజారికి కలలో కనిపించి వనిపెంట గ్రామంలో ఆంజనేయుడి ఏకశిల విగ్రహం ఉన్నదనీ, దానిని తీసుకొచ్చి ఇక్కడ ప్రతిష్ఠించాలని చెప్పాడట. ఈ విషయాన్ని పూజారి జమీందార్లకు చెప్పాడట. ఆయన గ్రామ ప్రజలను వెంట బెట్టుకొని పనిపెంట గ్రామానికి చేరుకొన్నాడు. వీళ్ల ఎడ్లబండి ఆగిన చోట తవ్వకాలు జరిపారు. తొమ్మిది అడుగుల ఆంజనేయుడి ఏకశిలా విగ్రహం బయట పడింది. ఆ విగ్రహాన్ని తీసుకొచ్చి సీతారామాలయానికి ఎదురుగా ప్రతిష్ఠించి పూజలు చేయడంతో బ్రహ్మారాక్షసి పీడ విరగడైందనీ, అందరి ఆరోగ్యాలూ బాగుపడ్డాయని స్థానికులు చెప్పుకుంటారు. వనవాసంలో భాగంగా పాండవులు ఈ మాండవ్య నది ఒడ్డున కొద్దికాలం ఉన్నట్లు స్థల పురాణం చెబుతున్నది. ఆ సమయంలో ఇక్కడి గుట్టల వద్ద పాండవులు శిర్రగోనె ఆడుతుండగా శిర్ర వెళ్లి రెండు బండరాళ్ల మధ్య పడిందట. దీంతో భీముడు ఒక బండను రెండుగా చీల్చి, శిర్రను బయటకు తీశాడనీ, అందుకే ఈ గ్రామానికి 'భీముని మల్లారెడ్డిపేట'గా పేరు వచ్చిందని అంటారు. పాలీక బండ పేరుతో ఇక్కడ సహజ సిద్దంగా ఏర్పడిన గుహ ఉంది. అక్కడ భీముడు బండను చీల్చి ఎత్తిన గుర్తుగా అడుగులు ఉన్నాయి. గుట్ట కింద సహజసిద్ధంగా ఏర్పడ్డ కోనేరు ఉంది. దేవాలయం, పాండవుల ప్రతిష్ట అని మాండవ్య మహర్షి దర్శించిన ప్రదేశమని చెబుతారు. ఈ దేవాలయం, కాకతీయ శిల్పవైభావానికి నిదర్శనం. ఈ దేవాలయం ప్రాంగణంలో సీతారామలక్ష్మణులతోపాటు కేశవుడి ఆలయాలు, శివాలయం కూడా ఉన్నాయి. ఈ



దేవాల యానికి ముందు భాగంలో రెండంతస్తుల్లో నిర్మించిన రాతి మండపం ఉంది. ఇక్కడి వీరాంజనేయ స్వామి మహా మహితాన్వితమూర్తి భక్తులకోరికలు తీర్చే వరదుడుగా ప్రసిద్ధి. మంగళ శనివారాల లో జనం బాగా వస్తారు. తమలపాకు ,పూజ లు ఎక్కువ. వడమాల వేయిస్తారు భక్తులు. సంతానం కోసం ముడుపులు కడతారు.మాఘమాసం లో పెద్ద జాతర జరుగుతుంది. హనుమజ్జయంతి వైభవంగా చేస్తారు .ఇక్కడ కాకతీయ రాజులు విశ్రాంతి తీసుకున్న రెండస్తుల మేడ ఉంది .వేల ఏండ్ల చరిత్ర ఉన్న దేవాలయంగా స్థానిక కథనం . ఇక్కడ వెంకటేశ్వరస్వామి విగ్రహం, భద్రాచలం లో ఉన్నట్లు సీతారామ విగ్రహాలున్నాయి .శ్రీరామనవమి అయిదు రోజుల కార్యక్రమ0గా చేస్తారు . అన్నదానం చేస్తారు. ఇక్కడున్న రావి చెట్టుకింద ఉన్న ఒక బండమీద కూర్చున్నా ,దాని తాకినా భక్తులకు ఆంజనేయస్వామి స్వయం గా మనసులో దర్శనమిచ్చి కోరిన కోర్కె తీరుస్తాడనే నమ్మకం . మానసిక రుగ్మతలు గాలి ధూళి సోకినా భూతప్రేతాలు పట్టినా ఈ స్వామిని దర్శిస్తే పూర్తిగా నయమైపోతాయని ఇక్కడి వాళ్ళ విశ్వాసం

## అధికారుల అండదండలతో ఇసుక దందా

### చోద్యం చూస్తున్న రెవిన్యూ మరియు మైనింగ్ అధికారులు

**- మామూళ్ల మత్తులో అధికారులు.-మాజీ ప్రజా ప్రతినిధుల అండదండలతో తొలకలు**





కొత్తగూడెం ఆర్ సి జనవరి 27 (తెలంగాణ పత్రిక): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండల పరిధిలోని,హేమ చంద్రపురం, గ్రామపంచాయతీలో పగలు రాత్రి తేడా లేకుండా ఇసుక దందా నడుస్తుంది, కానీ ఈ ప్రాంతంలో రెవిన్యూ మరియు మైనింగ్ అధికారులకు నిమ్మకు నీరు ఎత్తకుండా వ్యవహరిస్తున్నారు . ఇకనన్న ఈ ఇసుక దందాను ఆపేవారు ఎవరు లేరా అని ప్రజలు అంటున్నారు ఒక ప్రజా ప్రతినిధి అండదండలతో ఈ దందా నడుస్తుంది, అదే కాకుండా ఈ ప్రాంతంలో మట్టి మాఫియా కూడా నడుస్తుంది పట్టపగలు తోలుతున్న గాని అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు . ఇకనైనా అధికారులు స్పందించి ఈ ఇసుక దందాను మట్టి దందాను నిలువరించాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు, దీని మీద పోలీసు యంత్రాంగం, కూడా స్పందించి వారిపై కేసులు నమోదు చేయాలని,లేని పక్షంలో ఎమ్మార్వో కి సిలిండర్ చేయాలని కేసులు బుక్ చేస్తేనే తప్ప ఈ ఇసుక దందా ఆగే పరిస్థితి లేదు .ఒక మాజీ ప్రజాప్రతినిధి. ఎవరైనా ఆఫ్ చేస్తే మేము అన్నకు చెప్పెను అన్న పోలీసువారితో చెప్పిండు అని మాట వేత దూరంలో వ్యవహరిస్తున్నారు . ఆ ప్రజా ప్రతినిధి పైన కూడా చర్యలు తీసుకోవాలని భూగర్భ జలాలు ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న ఈ ఇసుక దందా అని అరికట్టాలని రాత్రి వేళల్లో ప్రజలకు ఇబ్బందికరంగా డ్రైవర్లు అతివేగంతో మరియు హారన్లు కొట్టుకుంటూ ప్రజలకు నిద్ర లేకుండా భయ ఆందోళనకు గురి అవుతున్నారు, ఏ టైంలో ఏ ప్రమాదం జరుగుతుంది అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇకనైనా పోలీసు వారు మట్టి మరి యు ఇసుక దందాను ఆపాలని వారిపైన చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్నారు.

## రైతులకు అందుబాటులో ఉండి సేవలందించాలి

### వ్యవసాయ శాఖ సమీక్ష సమావేశంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



సిరిసిల్ల, జనవరి27,(తెలంగాణ పత్రిక):రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ఉత్తమ సేవలు అందించాలని వ్యవసాయ శాఖ అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వ్యవసాయ శాఖ పై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా మండలాల్లో ఏఏ పంటలు సాగు చేశారు? ఎరువులు ఇతర సామగ్రి పై ఆరా తీశారు.రైతు బీమా, పిఎం కిసాన్ తదితర పథకాలు లబ్ధిదారులకు అందేలా చూడాలని సూచించారు. రైతుల వివరాలు ఎప్పటి కప్పుడు ఆన్లైన్లో నమోదు చేసి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. శాఖ అధికారులు తమ పరిధిలోని ఫర్టిలైజర్ దుకాణాలను నిత్యం తనిఖీ చేయాలని, ఎరువులు, పురుగు మందుల నిల్వలు తదితరు అంశాలను పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. డిఏపి ఇతర ఎరువుల నిర్వహణపై జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం ను అడిగి తెలుసుకున్నారు. సాగుకు సంబంధించి విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. శాఖ పురోగతి, పథకాల అమలు తదితర అంశాలపై ప్రతివారం సమీక్ష సమావేశం నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, ఏడిఏ రామారావు, ఆయా మండలాల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారుల సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలి

### గ్రీవెన్స్ డేలో 30 ఫిర్యాదులు పరిశీలన...జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్( ఐపీఎస్)

తెలంగాణ పత్రిక,నల్లగొండ జనవరి 27:ప్రజా సమస్యలు సత్వర పరిష్కారమే లక్ష్యంగా ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వి విధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 30 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు.బాధితుల ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు.



## కొత్తగూడ మండలంలో 29న ఉచిత కంటి వైద్య శిబిరం

### భూక్య జంపన్న చారిటబుల్ సంస్థ ఆధ్వర్యంలో

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జనవరి 27. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ, గంగారం ప్రజలకు శుభవార్త!. ఈనెల 29 బుధవారం రోజున, కొత్తగూడ మండల కేంద్రంలోని అంగడి గ్రౌండ్స్‌లో ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని తెలిపారు. కంటి లోపం ఉన్నవారికి ఉచిత కంటి ఆపరేషన్ చేయబడును. కంటి చూపు మెరుగుపడేలా అవోయల్ అమర్చబడును. ఆపరేషన్ కు వచ్చే వృద్ధులు, యువకులు తమ వెంట ఆధార్ కార్డు, రేషన్ కార్డ్ ల జిరాక్సులు, ఫోన్ నెంబర్ లు, తమ చిరునామాలను తీసుకొని రాగలరు. శంకర కంటి హాస్పిటల్ నందు, కంటి ఆపరేషన్ చేయబడును. దానితో పాటుగా భోజనం వసతి సౌకర్యం ఉచితంగా కల్పించబడును. ఈ విషయాన్ని తమ బంధు మిత్రులకు, శ్రేయోభిలాషులకు, కుటుంబ సభ్యులకు, పేద ప్రజలకు, తెలియజేసి సహాయ పడగలరని కోరారు.



## కార్మిక సమస్యలపై జరుగు

## మహా సభను విజయ వంతం చేయండి

### టి బి ఎన్ ఆర్ కె ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిన్నారపు మహేందర్



ధర్మసాగర్ జనవరి 27( తెలంగాణపత్రిక ): జనవరి 31తారీఖున హైద రాబాద్ కార్మిక భవన్ లో కార్మిక సమస్యలపై భారీ మహా సభ జరుగునని ఈ సభకు ధర్మసాగర్ మండలంలోని కార్మికులంత తరలి రావాలనీ బిఎన్ఆర్ కె ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిన్నారపు మహేందర్ పిలుపునిచ్చారు సోమవారం మల్లక్ ల్లి గ్రామ అధ్యక్షులు గిన్నారపు రవి ఆధ్వర్యంలో కరపత్రం పోస్టర్లు విడుదల చేశారు. ఈ ఈ కార్యక్రమానికి గిన్నారపు మహేందర్ విచ్చేసి మాట్లాడుతూ కార్మిక శాఖ నుండి కార్మికులకు రావాల్సిన సంక్షేమ పథకాలకు చెందిన లబ్ధి నేరుగా లబ్ధిదారుల ఖాతాకి బదిలీ చేయడం ద్వారా ఈ పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేయడం జరిగేది. కానీ గత పది సంవత్సరాల కాలంలో కార్మిక శాఖలోని నిధులను ఇతర శాఖలకు మళ్లించడం ద్వారా సంక్షేమ పథకాలు లబ్ధిదారుడు చేసుకున్న దరఖాస్తులకు నగదు జమ చేయడం కోసం నిధులు లేకపోవడం వల్ల తీవ్ర జాప్యం ఎదుర్కోవడం జరుగుతుందని ఉన్న కొద్దిపాటి నిధులను కొందరు దరఖాస్తుదారులకు మంజూరు చేయడం వారు నిజమైన కార్మికులు కాకపోవడం దళారుల ద్వారా దరఖాస్తు చేయబడిన దరఖాస్తు లకు మాత్రమే సంక్షేమ పథకాల నిధులు జమ కావడం జరిగేది అలా కాకుం డా నిజమైన కర్మికులకు అందేలచూడలని కోరారు.డైరెక్టర్ అధికారులు కార్మికుల సంక్షేమాన్ని ఎల్ఐసికి అప్పజెప్పడం అత్యంత దారుణం సొంత గూటిని చక్కదిద్దుకోవటం నట్టుగా ఈ విధమైన నిర్ణయాలు నిరక్షరాస్యులైన పేద కుటుంబాల కార్మికులు జీవితాలు బుగ్గిపాలు చేయడమే ఏది ఏమైనా కార్మికుల సంక్షేమమే తమ బాధ్యతగా అధికారులు గుర్తించిన నాడే ఏ ఆధారం లేని ఆసంగటిత కార్మికుల కుటుంబాల్లో వెలుగులు నింపిన వారవుతారు అన్నారు.ఈ కార్యక్రమంలో గిన్నారపు రవి బైరపాక కుమార్ సింగారపు సతీష్ తాటికాయల శంకర్ కుక్కల సది తటికయాల వెంకటస్వామి ఓదెల రాజు బైరపాక ఇమ్మనియేలు.తాటి కాయల యాదగిరి రమేష్ రాజుమనోజ్ తదితదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పెద్దపులి సంచారం మళ్ళీ కలకలం రేపుతోంది

### ఆనవాళ్ళతో మళ్లీ ఉక్కిరి బిక్కిరి అవుతున్న ప్రజలు

కొడిమ్యాల. జనవరి 27,తెలంగాణ పత్రిక:కొడిమ్యాల మండలం కొండాపూర్ గ్రామంలో ఆదివారం పెద్దపులి సంచారం మళ్ళీ కలకలం రేపుతోంది.ఈనెల 23 న గుండు బాబు అనే రైతుకు చెందిన ఆవుపై దాడి చేసి చంపేసి తిన్న కలకలం రేపిన సంగతి తెలిసిందే.అయితే అప్పటినుండి అటవీశాఖ అధికారులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పులి కోసం గాలిస్తున్నారు.24న సిసి ఫుటేజ్ విడుదల చేసి పెద్దపులి సంచరిస్తుందని నిర్ధారించారు.ఆరోజు కనిపించిన పెద్దపులి కోసం అధికారులు గాలింపు చర్యలు చేపట్టినప్పటికీ ఇప్పటివరకు మళ్ళీ కనిపించలేదు.పులి కనిపించడం లేదని అంత ఊపిరి పీల్చుకుంటున్న సమయంలో అదే కోమటిగుట్ట ప్రాంతంలో కల్లు గండిలోని దండవేని తిరుపతి మామిడి తోటలో రెండు కుక్కలను చంపి తిని గ్రామ సమీపంలోని గుట్ట ప్రాంతంలో పొలాల వద్ద గ్రామానికి చెందిన పొలంలో రైతుకు పులి అడుగులు మళ్లీ కనిపించడంతో భయభ్రాంతులకు లోనై



గ్రామానికి చేరుకొని అధికారులకు సమాచారం అందించారు.అధికారులు వెళ్లి అడుగులు పరిశీలించి పులి అడుగులేనని నిర్ధారించడంతో ఒక్కసారిగా గ్రామస్తులు కంగుతిన్నారు.దీంతో అటవీశాఖ అధికారులు మళ్లీ పులిని వెతకడం ప్రారంభించారు.

## హాస్పిటల్ ముందు వైద్యురాలికి
# వ్యతిరేకంగా నిరసన చేపట్టిన సిబ్బంది

### - డాక్టర్ దుర్గ భవానిపై చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్



పినపాక ఆర్ సి,, జనవరి 27,,తెలంగాణ పత్రిక : పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బందిని నూటికి వచ్చినట్లు తిడుతూ వేధిస్తున్నారని పిన పాక వైద్యురాలు దుర్గ భవానిపై చర్యలు తీసుకోవాలని సిబ్బంది డిమాండ్ చేస్తూ సోమవారం నిరసన చేపట్టారు. పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు హాస్పిటల్ ప్రధాన గేటు ముందు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షలకు వైద్య ఆరోగ్యశాఖ ఐఎన్టియుసి జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ గొంది వెంకటేశ్వర్లు మద్దతు తెలిపారు. వారితో పాటు దీక్షలో కూర్చున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు ఉన్న క్యాజువల్ సెలవులు కూడా వినియోగించుకోకుండా డాక్టర్ చేస్తున్నారని మండిపడ్డారు. పరీక్షలకు వెళ్లే సమయంలో కూడా సిబ్బందికి సెలవు ఇవ్వకుండా ఆబ్సెంట్ వేస్తున్నారన్నారు. సిబ్బందికి అధిక పని వేళలు చేయాలంటూ ఇబ్బంది పెడుతున్నారన్నారు. సిబ్బంది ఇష్టారీతిగా దూషిస్తున్నారని దానికి నిరసనగా రిలే నిరాహార దీక్ష చేపట్టినట్లుగా తెలియజేశారు . ఇక్కడ నుండి పంపిస్తే జానంపేట గాని, కరకగూడెం వెళ్తామని డాక్టర్ అంటున్నారన్నారు. ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసిన ఎటువంటి ప్రయోజనం లేదన్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి వైద్యురాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అప్పటిదాకా దీక్షలు విరమించేది లేదని తెలిపారు. ఈ దీక్షలకు కరకగూడెం, జానంపేట వైద్య సిబ్బంది సైతం మద్దతు తెలిపారు. ఈ వైద్యురాలు మా మండలాలకు వద్దంటూ వారు కూడా దీక్షలో కూర్చున్నట్లుగా సమాచారం.

**ఎటువంటి ఎంక్వయిరీ కైనా సిద్ధం**

**-వారి పని వేళలు వారిని పనిచేయమంటే తప్పు అవుతుందా?**

**-ఇలా అయితే ఏజెన్సీలో ఎలా సేవ చేస్తాం -డాక్టర్ దుర్గాభవాని**

ఎవరి పనివేళలో వారిని చేయమని చెబుతున్నామని ఎవరిని వ్యక్తిగతంగా దూషించడం లేదని డాక్టర్ దుర్గాభవాని తెలియజేశారు. వారి సెలవులు వినియోగించుకోవడంపై ఎటువంటి ఆంక్షలు పెట్టలేదన్నారు. ఒకేసారి ఇద్దరు స్టాఫ్ నర్సులు సెలవులో ఉంటే ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించానన్నారు. సిబ్బందిని పనిచేయడం ఎలా తప్పవుతుందని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో 24 గంటలు సేవా అందించడానికి వైద్య వృత్తి లోకి వచ్చామన్నారు. తాను ఏంటో తన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో ఎవరిని అడిగినా చెబుతారని ఎంక్వయిరీ కి కూడా పూర్తిగా సిద్ధమని డాక్టర్ తెలియజేశారు. తన పని తాను చేయకుండా అడ్డుపడటం సరైన పద్ధతి కాదన్నారు. తన కాలికి గాయమై ప్రస్తుతం హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. ఉన్నత అధికారుల ఎంక్వయిరీలో తనది తప్పని తెలిస్తే ఎటువంటి చర్యలకి అయినా సిద్ధమని డాక్టర్ తెలిపారు. 24 గంటలు వైద్య సేవలు అందించే వైద్యశాలలో తాను ఒక్కరే వైద్యురాలిని ఉన్న పూర్తిస్థాయిలో న్యాయం చేస్తున్నానని తెలిపారు.

## అంగన్వాడి, ప్రభుత్వ హాస్పిటల్ నూతన భవనాలు
## నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించాలి


### అధికారులకు ఆదేశాలు జారీ...
### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



తెలంగాణ పత్రిక,నల్గొండ జనవరి 27:పాతబడిన అంగన్వాడి కేంద్రాలు, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు ,ఏరియా ఆసుపత్రుల స్థానంలో నూతన భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మండలాల ప్రత్యేక అధికారులు, సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు .అలాగే పాతబడిన అద్దె భవనాలలో నిర్వహిస్తున్న అంగన్వాడీ కేంద్రాలను వెంటనే కొత్త భవనాలలోకి మార్చాల్సిందిగా ఆమె ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.అనంతరం ఆమె జిల్లా అధికారుల సమ్మిళిత సమావేశంలో వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం నుండి ప్రారంభించిన రైతు భరోసా పెండింగ్ దరఖాస్తులన్నింటిని నెలాఖరులోగా పరిష్కరించాలని జిల్లాలోని అందరూ రెవెన్యూ డివిజనల్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు .అలాగే ప్రభుత్వ ప్రాధాన్య పథకాల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం వహించొద్దని చెప్పారు. ప్రజావాణి ద్వారా స్వీకరించిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, జిల్లా స్థాయితో పాటు ,మండల గ్రామస్థాయిలో ఫిర్యాదుల పరిష్కారాన్ని వేగవంతంగా చేయాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాలు పాత అద్దె భవనాలలో నిర్వహిస్తున్నట్లయితే పడిపోయేందుకు అవకాశం ఉందని, దానివల్ల పిల్లలకు ప్రమాదం జరిగే ఆస్కారం ఉన్నందున వెంటనే కొత్త భవనాలలో కి మారాలని ఆమె సూచించారు. అలాగే జిల్లాలోని పాత భవనాలలో నిర్వహించే ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు, ఏరియా ఆసుపత్రులు ,అంగన్వాడీ కేంద్రాల స్థానంలో నూతన భవనాలు నిర్మించేందుకు ప్రతిపాదనలు సమర్పించాలని మండలాల ప్రత్యేక అధికారులు, సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు.సోమవారం సుమారు( 119 ) మంది పిర్యాదుదారులు వారి ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ తో పాటు, అధికారులకు సమర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జంతువులపై క్రూరత్వాన్ని ప్రదర్శించకుండా అవగాహన కల్పించేందుకు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు.జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ కోటేశ్వరరావు ,గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి,పశు సంవర్ధక శాఖ జిల్లా అధికారి,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మరణంలో వీడని భార్యాభర్తల బంధం
## భర్త మరణించిన గంటల వ్యవదిలోనే భార్య మృతి

### సామాజిక కార్యకర్త కర్నె రవి ఇంట విషాదం



పినపాక ఆర్ సి,, జనవరి 27,,తెలంగాణ పత్రిక :మూడుముళ్ళు, ఏడడుగులతో ఏర్పడిన ఆ బంధం కాటికి చేరే వరకూ అలాగే సాగింది. అనారోగ్యంతో భర్త మృతి చెందిన గంటల వ్యవధిలో భార్య కూడా కన్నుమూసింది. ఈ విషాద ఘటన మణుగూరు మండలం పగిడేరు గ్రామంలో జరిగింది. భార్యాభర్తల బంధం శాశ్వతం. వారిరువురు ఒకరికోసం ఒకరు బతకడమే జీవితం.. ఇది నిజం.. అందుకు సజీవ సాక్ష్యం ఆ దంపతుల జీవితం.. వివరాల్లోకి వెళ్తే పగిడేరు గ్రామానికి చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త కర్నె రవి తండ్రి సోమయ్య అనారోగ్యంతో ఈనెల 24న మృతి చెందారు .కాగా, తన భర్త మరణాన్ని తట్టుకోలేని భార్య కర్నె నాగమ్మ గుండె ఆగిపోయింది. జీవితాంతం తోడు నీడగా ఉంటామని చేసిన పెళ్లి నాటి ప్రా మాణాన్ని పాటిస్తూ భర్త వెంటే పయనించింది ఆ ఇల్లాలు. మృత్యువు లోను వారి బంధం విడిపోలేదు. సోమవారం భార్య నాగమ్మ గుండెపోటుతో మృతి చెందింది. గ్రామానికి చెందిన భార్య భర్తలు, సామాజిక కార్యకర్త రవి మాతృ మూర్తులు ఇద్దరు కొన్ని గంటల సమయంలోనే చనిపోవడంతో రవి ఇంట తీవ్ర విషాదం నెలకొంది. గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. పలువురు ఆయనను పరామర్శించి మనోధైర్యం చెప్పారు. విధి విచిత్రం.. ఇలాంటి కష్ట సమయంలో మీకు ఆ దేవదేవుడుమనో ధైర్యం ప్రసాదించాలని,మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని మరియు ఈ తీరని దుఃఖాన్ని భరించే శక్తిని మీకు, మీ కుటుంబ సభ్యులకు ప్రసాదించాలని కోరుకుంటున్నాను.

## వేయి గొంతులు లక్ష డప్పుల మహా కళా ప్రదర్శన..

### - న్యాయమైన హక్కులకు అడ్డుస్తే చావు డప్పు కొడతాం. - స్వాగతిస్తే లగ్గం డప్పు కొడతాం - కళా మండలి జిల్లా అధ్యక్షులు ప్రభు కళామండలి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీరామ్- జిల్లా మహిళా డప్పు కళా మండలి అధ్యక్షురాలిగా నక్క జ్యోతి.- ప్రధాన కార్యదర్శిగా భావాని.



హుజురాబాద్ జనవరి 27 (తెలంగాణ పత్రిక):ఎస్సీ వర్గీకరణ సాధన కై ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ తలపెట్టిన వేయి గొంతులు లక్ష డప్పుల మహా కళా ప్రదర్శన కరీంనగర్ జిల్లా మహిళా డప్పు కళా మండలి అధ్యక్షురాలిగా నక్క జ్యోతిని రాష్ట్ర కోఆర్డినేటర్, ఉమ్మడి కరీంనగర్ ఇన్చార్జి రామంచ భరత్ ఆదేశాల మేరకు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందిఅదేవిధంగా జిల్లా ఉపాధ్యక్షురాలుగా భాగ్యలక్ష్మి డప్పు రాధ, దేవునూరి సమ్మక్క కాసర్ల సంధ్య శైలజసహాయ కార్యదర్శులుగా కళ ,కమల పూలమ్మ, సమ్మక్క, రాజేశ్వరి, సభ్యురాలుగా వజ్రమ్మ, సుగుణ, పావని, స్వరూప, లలిత, పల్లె రమామంజుల కొంకటి రమక్క నుఎన్నుకోవడంఅభినందనీయమని అన్నారుఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారుఈ సందర్భంగాకళామండలి జిల్లా అధ్యక్షులు అంబాల ప్రభాకర్ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణ కోసం 30 సంవత్సరాలుగా సుదీర్ఘ పోరాటం చేయగా ఆగస్టు 1 న సుప్రీం కోర్టు 7 జడ్జీల ధర్మాసనం ఎస్సీ వర్గీకరణ న్యాయమైన డిమాండ్ అని వర్గీకరణ చేయడం ద్వారా వారి వారి జనాభా నిష్పత్తి ప్రకారం 59 కులాలకు సమన్యాయం జరుగుతుందని తీర్పు ఇవ్వడంతో సంపన్న మాలలు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని, వారి కుట్రలను ఈ ప్రపంచానికి డప్పు , పాట ద్వారా తెలియచేయాలని ఉద్దేశంతో మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారనీ30 సంవత్సరాల పాటు సుదీర్ఘ పోరాటం చేశానని, 30 రోజులు కవులు, కళాకారులు, డప్పు కళాకారులు, గాయకుల పాత్రకీలకమనితెలిపారనిఅన్నారు సుప్రీంకోర్టు తీర్పు రాగానే దేశంలో నే మొదటగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా ఎస్సీ వర్గీకరణ చేస్తామని తెలిపి ఇప్పుడు మాలలకు తలొగ్గి జాప్యం చేస్తున్నారని తెలిపారు. ఫిబ్రవరి 7లోపే ఎస్సీ వర్గీకరణ పై రేవంత్ రెడ్డి సర్కార్ స్పష్టత తెలియజేయాలని కోరారు ఎస్సీ వర్గీకరణ కు అడ్డుపడ్డ వాళ్లకు చావు డప్పు, స్వాగతించే వారికి లగ్గం డప్పు కొడతామని తెలియజేశారుఅందులో భాగంగానే కరీంనగర్ జిల్లాలో ఉన్నటువంటి మహిళ డప్పు కళా నాయకులతో సమావేశమై ఎంపిక చేయడం జరిగిందని తెలిపారుఈ కళా నాయకురాల్లతో పురుషుల డప్పు కళాకారులకు దీటుగా ఫిబ్రవరి 7న హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై లక్ష డప్పులు వేల గొంతులు మహా కళా ప్రదర్శనలకు వేలాది మంది మహిళా డప్పుకళాకారులచేప్రత్యేక డప్పు, దరువు ఆకర్షణీయంగా ఉంటుందని తెలిపారుఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా కళామండలి ఉపాధ్యక్షులు అంబాల శ్రీరామ్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు వీణవంక మండలం కళామండలి అధ్యక్షులు అంబాల మధునయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నాయకుల పై జరిగిన దాడిని ఖండించిన ఎమ్మెల్సీ - ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్



(తెలంగాణ పత్రికా ప్రతినిధి ఖమ్మం జిల్లా జనవరి 27) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామం నందు తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన 4 పథకాలను అమలు చేయడానికి నిన్న ఏర్పాటు చేసిన సభ లో బెండలపాడు గ్రామం కు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు కోడెం రవి పై కాంగ్రెస్ పార్టీ వారు దాడి చేయగా, తన తలకు బలమైన గాయం కాగా ఖమ్మం కార్తీక్ మల్టీ స్పెషాలిటీ హాస్పి టల్ నందు రవి ని చేర్పించారు..ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ మరియు మాజీ అశ్వరావుపేట శాసనసభ్యులు మెచ్చ నాగేశ్వరరావు, కొడెం రవిని మరియు తన కుటుంబ సభ్యులను హాస్పిటల్ నందు పరామర్శించారు, బిఆర్ఎస్ పార్టీ తరఫున తన పై జరిగిన దాడికి, న్యాయం జరిగేవరకు పోరాడతామని హామీ ఇచ్చినారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామంలో నిన్న జరిగిన ప్రభుత్వ సభ నందు, ఇటువంటి దాడి జరగటం చాలా సిగ్గుచేటు, కాంగ్రెస్ గుండాల దుశ్చర్యను బిఆర్ఎస్ పార్టీ ఖండిస్తుంది, ఈ దాడి చేయుటలో ఉన్న ప్రతి ఒక్కరి పై శిక్ష పడేలా మేము చూస్తాం, అలానే కోడెం రవికి బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుంది, అని స్పష్టం చేశారు. మాజీ శాసనసభ్యులు మెచ్చ నాగేశ్వరరావు, ఖమ్మం రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, మేడ మోహన్ రావు, గొట్టేముక్కల శ్రీను, తదితర అశ్వరావుపేట నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెర ముందు దండాలు...తెర వెనుక దందాలు
# అనుమతి లేకుండా నిబంధనలను అతిక్రమించి

### మట్టి దందాకు అధికారుల అభయ హస్తం



సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక జనవరి 27 :సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ కేంద్రంలో మున్సిపాలిటీలో ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకుండా నిబంధనలను అతిక్రమించి ఫణిగిరి రామస్వామి గుట్ట వద్ద ప్రభుత్వ భూముల్లో జేసీబీతో అడ్డగోలుగా తవ్వి పగలు రాత్రి అనే తేడా లేకుండా ట్రిప్పర్లతో యథేచ్ఛగా తరలించి మట్టిదందా కొనసాగిస్తూ ప్రజా ధనాన్ని కొల్లగొడుతున్నారు. ఈ మట్టిదందాలో అధికార పార్టీకి చెందిన కొంతమంది నాయకులు భాగస్వామ్యులుగా ఉన్నారని సమాచారం. ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే స్థానిక మున్సిపాలిటీ రోడ్లకు మట్టి అవసరమంటూ ప్రజలను తప్పుదారి పట్టించి బహిరంగంగా రియల్ ఎస్టేట్ వెంచర్లకు తరలించి అక్రమార్కులు కోట్ల రూపాయల దందా చేస్తున్నారు. ఇట్టి అక్రమ మట్టిదందాపై రెవెన్యూ , మైనింగ్, పోలీస్ , పర్యావరణ శాఖల అధికారులు సీరియస్‌గా చర్యలు తీసుకుంటే ఈ సమస్యను అరికట్టవచ్చు కానీ మట్టి అక్రమ దందాకు అధికారుల అభయ హస్తం ఉందనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. కొంతమంది సంబంధిత శాఖల అవినీతి అధికారులకు కొందరు అధికార పార్టీకి చెందిన నేతలు మిలాఖతై తెర ముందు దండాలు తెర వెనుక దందాలు అన్న చందాన మట్టిదందా వర్ధిల్లుతుంది.మట్టి మాఫియాపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఈ దందాతో రాజకీయ నాయకుల సంబంధాలపై సమగ్ర విచారణ జరపాలని ప్రజల డిమాండ్ కొనసాగుతోంది

# లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 27 అప్లై చేసుకున్న 3 నెలలోపు చెక్కులు వచ్చే విదంగా కృషి చేసిన ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలుపుతు హర్షం వ్యక్తం చేసిన లబ్ధిదారులు. సీఎంఆర్ఎఫ్ అప్లై చేసుకున్న మొత్తం ఖర్చులో 50% లబ్ధిదారులకు చెల్లించాలని అసెంబ్లీలో డిమాండ్ చేస్తా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ నిజామాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిజామాబాదు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు వివిధ కారణాలతో అనారోగ్యంతో బాధపడి చికిత్స చేసుకున్న బాధితులకు సీఎం సహాయ నీది ధ్వరా 103మందికి 29,64,524 రూపాల విలువ గల చెక్కులు అందించడం జరిగిందన్నారు... ఇప్పటివరకు ఎక్కువ మొత్తం సీఎంఆర్ఎఫ్ చెక్కులు అర్బన్ నియోజకవర్గనికి రావడం జరిగిందని అన్నారు ఎటువంటి జాప్యం లేకుండా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి సెక్రటరేట్ కి పంపించడం జరుగుతుందని అన్నారు.. రాష్ట్ర ప్రభుత్వం బాధితులకు అప్లై చేసుకున్న మొత్తంలో 15%, 20% మాత్రమే చెల్లిస్తుందని లక్షల్లో ఖర్చు ఉంటే 15వేలు, 20వేలు ఇస్తే సామాన్యులకు చికిత్స ఖర్చు ఆర్థిక భారంగా మారుతుందని అన్నారు.. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో సీఎంఆర్ఎఫ్ అప్లై చేసుకున్న మొత్తంలో 50% ప్రభుత్వం చెల్లించేలే డిమాండ్ చేస్తానని తెలియజేసారు.. గత ఎమ్మెల్యే హయాంలో సంవత్సరాలు గసిన చెక్కులు రాలేదని ఇప్పుడు అప్లై చేసుకున్న 3 నెలలో చెక్కులు వచ్చేలా కృషి చేసిన ఎమ్మెల్యే కి లబ్ధిదారులు అందరు కృతజ్ఞతలు తెలిపి హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ కార్పొరేటర్లు,మండల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీ కొని వ్యక్తి మృతి



హుజురాబాద్ జనవరి 27 (తెలంగాణ పత్రిక)కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామ శివారులో పెద్దగుట్ట సమీపంలో గుర్తు తెలియని వాహనం ద్విచక్ర వాహనదారున్ని ఢీకొట్టడంతో తీవ్ర గాయాలతో ఆ వ్యక్తి ఎక్కడికి దుర్మరణం చెందారు. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సింగపూర్ గ్రామ శివారులో పెద్దగుట్ట సమీపంలో కరీంనగర్ వరంగల్ జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనంపై వెళ్తున్న హుజురాబాద్ మండలం మాందాడిపల్లి గ్రామానికి చెందిన మామిడాల రవీందర్ రెడ్డి 53 అనే వ్యక్తి శరీరం పై నుండి భారీ వాహనం వెళ్లడంతో శరీరం నుజ్జు నుజ్జు అయి ఆక్కడికక్కడే మృతి చెందారు. రోడ్డు గుండా వెళ్లే వాహనదారులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అక్కడికి వెళ్లి సంఘటన స్థలాన్ని పరిశీలించి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హుజురాబాద్ ఆసుపత్రిలోని మార్చురికి తరలించారు. అయితే మృతుడు రవీందర్ రెడ్డి తన పొలంకు వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా మరికొద్ది దూరంలో ఇల్లు వస్తుందనే క్రమంలోనే గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టి తీవ్రగాయాలతో మృతి చెందడంతో అతని కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా రోదించారు. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు జరుపుతున్నట్లు టౌన్ సిఐ జి తిరుమల గౌడ్ తెలిపారు.

## కబ్జా కి గురైన ప్రభుత్వ భూమి



దమ్మపేట తెలంగాణ పత్రిక జనవరి 27 దమ్మపేట మండలంలో కబ్జాకు గురైన ప్రభుత్వ భూమి కొన్ని వేల ఎకరాల ప్రభుత్వ భూములను సర్వే చేసి పేదలకు పంచాలని కలెక్టర్ గారికి తుడుం దెబ్బ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగినది భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ గారికిఈరోజు ప్రజా దర్బార్ సందర్భంగా ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ ఆధ్వర్యంలో కలెక్టర్ గారికి మేమరండం ఇవ్వడం జరిగినది, వారు మాట్లాడుతూ దమ్మపేట మండలంలోనే కొన్ని వేల ఎకరాల ప్రభుత్వ భూములు అన్యకాంతమై ఉన్నవి,కబ్జాకు గురైనటువంటి ప్రభుత్వ భూములను సర్వే చేసి మండల పరిధిలో ఉన్నటువంటి భూములు లేని నిరుపేదలకు పంచాలని,ఎమ్మార్వోలకు ఎన్నిసార్లు వినతి పత్రాలు ఇచ్చిన కూడా స్పందన లేదు,ఏజెన్సీ ప్రాంతంలో మా ఆదివాసి చట్టాలకు విరుద్ధంగా కొందరు భూ బకాసురులు ప్రభుత్వ భూములపై పాగా వేసి ఉన్నారని,వెంటనే వాటిని సర్వే చేసి కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని కోరడం జరిగినది, తంబళ్ల రవి,బండారు సూర్యనారా యణ,పాల్గొన్నారు.

# కొత్త వాహనం మోజులు భారీ దోపిడీలు!

## టూ వీలర్ వాహనాలకు డాక్యుమెంటరీ ఛార్జ్ పదివేల?

- ఇన్సూరెన్స్ చేయిస్తామని గాలికి వదిలేస్తున్న షో రూములు- బండి రిజిస్ట్రేషన్ పేరుతో భారీ దోపిడీలు- ఓడీలు గారడీతో ఘరానా మోసాలు- అమాయక గిరిజనులను పీక్కుతింటున్న ఫైనాన్స్ కంపెనీలు- పట్టణంలోని 100% బండ్లకు ఇన్సూరెన్స్ లేనట్టేనా!- కట్టిన సొమ్ము పాయ కొనుగోలు చేసిన వాహనం పోయే- అశ్వరావుపేట పట్టణంలో టూ వీలర్ షోరూంల ఘరానా మోసాలు









అశ్వరావుపేట జనవరి 27 ( తెలంగాణ పత్రిక):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట పట్టణాల్లో టూ వీలర్ షోరూములు రోజుకు ఒకటి పుట్టగొడుగుల పుట్టుకొస్తున్నాయి దీనికి ప్రధాన కారణం వివిధ రకాల ఫైనాన్స్ కంపెనీలు ముందుగా వాహనాలకు పెట్టుబడి పెట్టడమే ప్రధాన కారణం షోరూం యాజమాన్యం టూ వీలర్ కంపెనీ డీలర్ షిప్ తీసుకుని ఎంతో కొంత డిపాజిట్ చేయటంతో అటువంటి షోరూమ్ యాజమాన్యం డీలర్ షిప్ వ్యక్తికి టూ వీలర్ వాహనాలను కొంత రాయితీతో డెలివరీ చేస్తుంది దీంతో యాజమాన్యం ముందుగా ఫైనాన్స్ కంపెనీ తో ఒప్పందా లను కుదుర్చుకొని రకరకాల వస్తువులను టూ వీలర్ వాహనాలకు తగిలించి అమాయక గిరిజన యువకులను ఆకర్షించే విధంగా షోరూం యాజమా న్యం స్కీములను ప్రకటన రూపంలో ప్రజల ముందుకు తీసుకుపోతుంది దీంతో ఆకర్షితులైన యువకులు కొత్త బండి మోజుతో ఎంత వడ్డీ అయినా బరాయిస్తామని రకరకాల ధ్రువీకరణ పత్రాలపై యువకులు సంతకాలు సరదాగా టూవీలర్ వాహనాలను కొనుగోలు చేస్తుంటారు ఇది కాస్త రోజులు మాత్రమే ఈ సరదా ఉండటం వాళ్లకు శాపంగా మారుతుంది. ముందు ఒక మాట తర్వాత మరో మాటగా తయారైన షోరూం యా




జమాన్యంషో రూమ్ నందు ఉన్న టు వీలర్ లను కస్టమర్ కి చూపించే సమయమున ముందుగా వారు కేవలం జీరో వడ్డీతోనే వాహనాన్ని తీసుకొని వెళ్లవచ్చని నమ్మ పలుకుతారు తదుపరి టూ వీలర్లకు డాక్యుమెంటేషన్ చార్జెస్ ఎంతో కొంత కొద్దిగా అంటూ నమ్మ పలుకుతారు బండి ఎటువంటి ఇబ్బందులు కలిగిన తమ వద్ద అన్ని సౌకర్యాలు అంటూ నమ్మిస్తారు. బండి రిజిస్ట్రేషన్ అందరికంటే మా కంపెనీ తక్కువ అంటూ బ్రిడి కొట్టిస్తారు (ఓడీలు) నెలసరి వడ్డీలు రెండు మూడు కట్టకపోయినా పర వాలేదని అబద్ధ పలుకులు పలుకుతారు కానీ బండి తీసుకున్న కస్టమర్ నుండి అధిక మొత్తంలో పిండటంలో వీరికి ఎవరు సాటి ఉండరు. అందరికంటే ముందుగానే ప్రతి విషయంలో మేమున్నామంటూ నెల నెల ఐదు నుంచి పదివేల రూపాయల వరకు వడ్డీలు రూపంలో వసూళ్లకు పాల్పడుతూ హింసకు ప్రేరేపిస్తూ ఉంటారు.

ఫైనాన్స్ కంపెనీలకు డీలర్లకు ముందుగానే ఓ అగ్రిమెంట్

టు వీలర్ షోరూం లోని ఏర్పాటు చేస్తున్నామంటే మా కంపెనీ నుండి ఫైనాన్స్ తీసుకోమన్నంటూ ముందుకు వచ్చి టూవీలర్ల సైతం ఉచితంగా దిగుమతులు చేసే కంపెనీలు అనేకంగా దర్శనమిస్తున్నాయి వాటిలో ముఖ్యంగా బజాజ్ ఫైనాన్స్ కంపెనీ శ్రీరామ్ ఫైనాన్స్ కంపెనీ విష్ణు ప్రియ ఫైనాన్స్ కంపెనీ వంటి కంపెనీల యాజమాన్యం ఎటువంటి హామీ పత్రాలు లేకుండానే షోరూం డీలర్ల తో సన్నిహితంగా ఉంటూ వాళ్ళ వద్ద నుండి ఓ రహస్య ఒప్పందాలను కుదుర్చుకొని టు వీలర్ వాహనాలకు రకరకాల బొమ్మలను అమర్చి వాటి ఖరీదులను నిర్ణయించి వినియోగదారుడికి కట్టబెట్టడంలో ఇరువురిది కీలక పాత్రగా చెప్పుకోవచ్చు దీంతోపాటు బండికి ఇన్సూరెన్స్ చేపిస్తున్నామని ముందుగానే వినియోగదారుడు వద్ద నుండి సొమ్ము కాజేసి ఇన్సూరెన్స్ సైతం చేయించకుండా గాలికి వదిలేసిన సందర్భాలు అశ్వరావుపేటలో వేల సంఖ్యలో కనిపిస్తుంటాయి ఇటువంటి సందర్భంలో వినియోగదారుడికి ప్రమాదవశాత్తు ఏదైనా సంఘటన జరిగిన సందర్భంలో ఇన్సూరెన్స్ జర గలేదని చేతులెత్తేయటం అశ్వరావుపేట టూ వీలర్ షోరూం యాజమాన్యం నికి వెన్నతో పెట్టిన విద్యగా మారింది.

డాక్యుమెంట్ చార్జెస్ అంటూ 10.000 పై మాటే వసూళ్లు

టు వీలర్ వాహనాలు కొనుగోలు చేసే సమయంలో వినియోగదారుడుకు బండి రిజిస్ట్రేషన్ మరియు డాక్యుమెంటేషన్ చార్జెస్ అంటూ సుమారు పదివేల రూపాయల నుండి 15వేల రూపాయల వరకు ముందుగానే వసూలు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారాలు నిజానికి వినియోగదారుడు కొనుగోలు సమయంలో ఎంతో అత్యుత్సాహంతో కొత్త బండి కొనుగోలు అంటూ ఎంతైనా విక్రయించుటకు ఉత్సాహవంతుడై

కనిపిస్తుంటాడు ఇటువంటి సందర్భంలో షోరూం యాజమాన్యం మాయలో పెట్టి అతను వద్ద నుంచి వేల రూపాయలను ముందుగానే వసూలు చేసే మార్గాన్ని ఎంచుకుంటారు ఇటువంటి దానికి డాక్యుమెంటేషన్ చార్జెస్ మరియు ఇతర ఇతర చార్జెస్ అంటూ రకరకాల సాకులతో వేల రూపాయలను దండు కోవటం వీరికి మించిన మరొక దందా ఉండదని అశ్వరావుపేట పట్టణవాసుల విమర్శలు.

అధిక వడ్డీ (ఓడీలు) పేరుతో రోజువారి దందాలు

వాహనం దారుడు కొత్త బండిని కొనుగోలు చేసి ఐదు ఆరు నెలలు క్రమేపి తప్పకుండా వడ్డీ కడుతున్న సమయంలో ఆర్థిక కుటుంబ భారం కావడంతో ఒకటి నుండి మూడు నెలల వరకు వడ్డీ కట్టని యెడల రంగంలోకి ప్రవేశిస్తారు ఫైనాన్స్ కంపెనీ దూతలు వారు ప్రయాణించే టూవీలర్లు ఆయిలు వారు తాగుతున్న టీలు వారు తినుబండారాలను సైతం అన్ని బండి కొనుగోలుదారులు వద్దనుండి వసూలు చేయటం సర్వసాధారణం అయింది ఇటువంటి సందర్భంలో ముందుగా బండి విక్రయాలు సమయంలో షోరూం యాజమాన్యం వద్ద ఒప్పందం ప్రకారం తీసుకున్న మాట ఒకటి చేసేది మరొకటిగా మారటం ఒక్కసారిగా చీకటమయంలా కనిపిస్తుంది నిజానికి టు వీలర్ కొనుగోలు సమయంలో కేవలం జీరో వడ్డీతో వాహనాలు కొనుగోలు చేయవచ్చు అని ప్రకటనలు చేయటం తదుపరి ఐదు రూపాయల నుండి పది రూపాయల వరకు వడ్డీల రూపంలో వస్తువులు చేయటం

సర్వసాధారణంగా ఉంటుంది ఇటువంటి దందాపై ఏ శాఖ దాడులు చేసిన సందర్భాలు గానితనిఖీలు చేసిన సంఘటన గాని మచ్చుకైనా కనబడిన సందర్భాలు ఉండవు. ఇప్పటికైనా జిల్లా స్థాయి ఉన్నత అధికా రులు స్పందించి అశ్వరావుపేట పట్టణంలో ఉన్న టు వీలర్ షోరూంపై మెరుపు దాడులు నిర్వహిస్తే అంతులేని నమ్మలేని నిజాలు బయటపడే అవకాశాలు ఉంటాయని అమాయక టూవీలర్ విక్రయిదారుల వద్ద నుండి తీసుకువచ్చిన వాహనాల సంఖ్య బయటపడే అవకాశం ఉంటుందని అశ్వరావుపేట పట్టణం వాసుల కోరుకుంటున్నారు.

---

## మంత్రి సీతక్క చొరవతో దుప్పట్లు పంపిణీచేసిన గంగారం ఎస్సై రవికుమార్



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జనవరి 27. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గంగారం మండలంలోని అన్ని గ్రామాలలో కలిపి 600 దుప్పట్లను, తెలంగాణ రాష్ట్ర పంచాయ తీరాజ్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క చొరవతో, గిరిజన ప్రజలకు చలికాలం తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటారని, గ్రామాలలో వృద్ధులకు ఎస్సై రవికుమార్ ఆధ్వర్యంలో, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి రాధారపు కొమురయ్య, మండలం మహిళా అధ్యక్షురాలు ఈసం నరసక్క, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గుండగాని శ్రీధర్, బాలు నాయక్, గిరగాని ప్రవీణ్, జున్ను అశోక్, అక్క పెల్లి సాంబయ్య, రాహుల్, రామస్వామి, రామారావు, సేవాలాల్, పోలీస్ బృందం పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ప్రభుత్వ విప్ గొంగడి సునీత

యదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జనవరి 27సాయి గూడెం గ్రామంలో బండి సిద్దులు బండి శ్రీను తండ్రి బండి సిద్దయ్య ఆదివారం నాడు ఉదయం మరణించగా వారి కుటుంబాన్ని సోమవారం రోజున మాజీ ప్రభుత్వ విప్ మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శిం చినారు.వారితోపాటు మున్సిపల్ మాజీ చైర్మన్ వస్పరి శంకరయ్య పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్ మాజీ పట్టణ అధ్యక్షుడు మొరిగాడి వెంకటేష్ పట్టణ ఉపాధ్యక్షుడు బీదని బాలరాజు గ్రామ శాఖ అధ్యక్షుడు గంగాధరి సుధీర్ కొండ చంద్రారెడ్డి మిల్క్ సొసైటీ చైర్మన్ ఊదరి రాములు పుట్ట పవన్ గోపు మహేందర్ రెడ్డి చింతకాయల అంజయ్య యూత్ అధ్యక్షుడు చింతకాయల నగేష్ భీమ గాని నర్సింలు గవ్వల నరసింహులు టిఆర్ఎస్ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..



## విద్యాసంస్థల డ్రైవర్స్ నీశ్నతులు వారి అనుభవాలు సమాజానికి ఉపయోగపడ

### - రహదారి భద్రత ప్రచారకర్తలుగా వ్యవహారించాలి
### - జిల్లా రవాణా అధికారి కె. శ్రీనివాస్ రెడ్డి



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 27. కామారెడ్డి విద్యాసంస్థల డ్రైవర్స్ నీశ్నతులు అని, వారి అనుభవాలు సమాజానికి ఉ పయోగపడేలా రహదారి భద్రత ప్రచారకర్తలుగా వ్యవహారించాలి అని జిల్లా రవాణా అధికారి కె. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రహదారి భద్రత మాసోత్సవలలో భాగంగా ఎస్. పి. ఆర్ స్కూల్ లో నిర్వహించన కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా విద్యాసంస్థల డ్రైవర్స్, లారీ డ్రైవర్స్ నీ ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఈ అవగాహన కార్యక్రమంలో కళాబృందం ఆధ్వర్యంలో గీతలాపన, వీడియోలా ద్వారా ప్రమాదాలు జరగటానికి కారణలు వివరిస్తూ కార్యక్రమం ప్రారంభించారు. జె. శ్రీనివాస్ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ప్రతిరోజూ మనం వెళ్ళే మార్గం అని ఆశ్రద్ధ, అతినమ్మకంతో ఉదాసినంగా వాహనాలు నడుపరాదు అని విద్య సంస్థల డ్రైవర్స్ కి సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్. టి. ఏ. మెంబెర్ అజాజ్ ఖాన్, ఎస్. పి. ఆర్ స్కూల్ కరెస్పాండంట్ మారుతీ రావు, మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ ఆర్. నాగలక్ష్మి , అత్యంత శ్రద్ధాసాక్తులతో కార్యక్రమంలో పాల్గొన్న డ్రైవర్స్ కి, ఎస్. పి. ఆర్ స్కూల్ యాజమాన్యం కి ధన్యవాదములు తెలిపారు.

## హుజురాబాద్ పురపాలక సంఘం అధికారిగా ప్రఫుల్ దేశాయ్



హుజురాబాద్ జనవరి 27 (తెలంగాణ పత్రిక)హుజరాబాద్ పురపాలక సంఘం ప్రత్యేక అధికారిగా కరీంనగర్ జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈమధ్య పాలకవర్గం పదవి కాలం పూర్తి కావడంతో జిల్లా అదనపు కలెక్టర్ ను ప్రత్యేక అధికారిగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు జిల్లా అదనపు కలెక్టర్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పురపాలక సంఘం కమిషనర్ సమ్మయ్య ఇతర అధికారులు పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలియజేశారు.

## విద్యతోనే సమాజ పురోభివృద్ధి సాధ్యం

### ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి




ఇల్లంతకుంట, జనవరి27,(తెలంగాణ పత్రిక)విద్యతోనే సమాజ పురోభివృద్ధి సాధ్యపడుతుందని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. సోమవారం ఇల్లంతకుంట మండల కేంద్రంలోగల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ)లో కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతో కలిసి 8,9,10 వ తరగతి విద్యార్థినులకు ఐఐటీ జేఈఈ ఫౌండేషన్ ఆన్లైన్ కోర్స్ తరగతులను వారిద్దరు కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడారు. వ్యక్తిగత,సమాజ పురోభివృద్ధికి విద్యమాత్రమే మార్గదర్శిగా నిలుస్తుందన్నారు. విద్యారంగంలో మహిళలకు సాధికారత లేకుంటే దేశం సమగ్ర అభివృద్ధిని సాధించబోదనీ స్పష్టం చేశారు. అందుకే మహిళలు చదువుల్లో రాణించాలన్నారు. విద్యార్థినులకు విద్యతోపాటు జీవన నైపుణ్యాలు, సమస్యల పరిష్కార పద్ధతులు నేర్పించే ఈ ప్రత్యేక తరగతులు విద్యార్థినుల భవిష్యత్తుకు బలమైన పునాది అవుతాయని ఆయన తెలిపారు. సమర్థత, ఆత్మవిశ్వాసాన్ని ఎలా మెరుగుపరచుకోవాలో వివరించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రత్యేక విద్యా కార్యక్రమాలు కేవలం విద్యార్థినుల చదువుని మెరుగుపరచడమే కాకుండా, వారిలో సృజనాత్మకత, నిర్ణయాత్మక శక్తిని పెంచుతాయన్నారు.

ఆన్లైన్ ఫౌండేషన్ కోర్సులు విద్యార్థులు సద్వినియం చేసుకొని వారు అనుకున్న లక్ష్యాలు చేరుకోవాలని ఆకాంక్షించారు తల్లిదండ్రుల కలలను సహకారం చేయాలని పేర్కొన్నారు. విద్యార్థినులు ప్రతి స్పందించిన తీరును చూసి కలెక్టర్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఈవో జగన్మోహన్ రెడ్డి, జి సి డి ఓ పద్మజ, ఎంపీడీవో, కేజీబీవీ ఎస్ఓ శిరీష, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు



## ఒగ్గు కళాకారుడు నంద నరేష్ స్వామి కి గౌరవ డాక్టరేట్ అవార్డుఅందజేత



తెలంగాణ పత్రిక వలిగొండ జనవరి 27:యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలోని బైరాన్ నగర్ కాలనీ కొలను పాక గ్రామస్తులు నంద నరేష్ స్వామి అమెరికాలో , USA ప్రముఖ ఒగ్గు కళాకారుడు నంద నరేష్ కు బర్కిలీ, చికాగో, (యూఎస్ఏ )కు చెందిన యునైటెడ్ థియోలాజికల్ రీసెర్చ్ యూనివర్శిటీ గౌరవ డాక్టరేట్ ను శనివారం తమ యూనివర్సిటీలో రిటైర్డ్ జడ్జ్ మధుసూదన్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒగ్గు కళా రంగంలో నంద నరేష్ చేస్తున్న సేవలకు గౌరవ డాక్టరేట్ అందజేయడం జరిగిందని తెలిపారు. టెక్నాలజీ సహాయంతో ఒగ్గు కళా రంగంలోని విశేషాలను ఎప్పటికప్పుడు సోషల్ మీడియా వేదికగా భవిష్యత్ తరాలకు తెలియజేస్తున్నారని పేర్కొన్నారు. నంద నరేష్ మాట్లాడుతూ..

అంతరించిపోతున్న ఒగ్గు కళా ను తాను సోషల్ మీడియా వేదికగా సమాజానికి తెలియజేస్తున్న తనను గుర్తించి గౌరవ డాక్టరేట్ అందించడం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తు లో మరింత చురుకుగా తన సేవలను కొనసాగిస్తానని తెలిపారు. యునైటెడ్ థియోలాజికల్ రీసెర్చ్ యూనివర్శిటీ గౌరవ డాక్టరేట్ అందించడం తనకిచ్చిన గౌరవంగా భావిస్తానని తెలిపారు. కార్యక్రమంలో వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ ఇండియా చీఫ్ కోఆర్డినేటర్ బింగి నరేందర్ గౌడ్ పాల్గొన్నారు.

## అట్టహాసంగా జిల్లా ఆవోపా ప్రమాణ స్వీకారోత్సవం

హుజూరాబాద్ జనవరి 27 (తెలంగాణ పత్రిక):స్థానిక కృష్ణా నగర్ లోని ఆవోపా భవనంలో కరీంనగర్ జిల్లా ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ కార్యవర్గ ప్రమాణస్వీకారం ఆదివారం రాత్రి అట్టహాసంగా జరిగింది. తెలంగాణ రాష్ట్ర ఆవోపా ప్రధాన కార్యదర్శి బచ్చు శ్రీధర్, అడ్వైజర్ గంజి స్వరాజ్ బాబు, ఉపాధ్యక్షులు సామా నారాయణ లు ముఖ్య అతిథిలుగా హాజరై జిల్లా ఆవోపా 2025-2027 కాలానికి నూతన కార్యవర్గము చేత ప్రమాణ స్వీకారం చేయించారు. మొదట జిల్లా అధ్యక్షులు కొమురవెల్లి వెంకటేశం, ప్రధాన కార్యదర్శి అయిత ఈశ్వర్ ప్రసాద్, కోశాధికారి కట్కూరు సుధాకర్ లను, ఉ పాధ్యక్షులుగా కొండురి శ్రీనివాస్, కొత్త ప్రకాశ్, దశరథం , వి రవీందర్, ఐత సుధాకర్, పబ్బా అరుణ లతోపాటు ఇతర కార్యవర్గ సభ్యులను, అదే విధంగా జిల్లా మహిళా విభాగ్ అధ్యక్షురాలిగా బొద్ల గీత రాణి, ప్రధాన కార్యదర్శి లక్కాకుల శ్రీదేవి, కోశాధికారి అక్కినపల్లి లతో పాటు ఇతర కార్యవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమా నికి వైశ్య భవన్ అధ్యక్షులు చిదుర సురేష్ , జిల్లా మహా సభల అధ్యక్షులు కన్న కృష్ణ, హుజురాబాద్, జమ్మికుంట, టౌన్ ఆవోపా ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



## సోమేశ్వర సన్నిధిలో అన్నదానం



మల్లాపూర్ జనవరి 27 2025 (తెలంగణ పత్రిక) కోల్చినవారికి కొంగు బంగారం అయి కోరికలు తీర్చే శ్రీ కనక సోమేశ్వర స్వామి ఆలయ సన్నిధిలో గుట్ట కింద చిట్టాపూర్ గ్రామానికి చెందిన సింగారపు కళ్యాణి నాగరాజు దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.అన్నిదానల్లో కంటే అన్నదానం గొప్పది అంటారు . అందుకే దేవుడి సన్నిధిలో అన్నదానం చెయ్యడం ఆనందంగా ఉందని నాగరాజు తెలిపారు.దీనిలో భక్తులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఘనతంత్ర దినోత్సవం రోజు మద్యం ఎరులై పారింది

### - చూడడానికి కిరాణా షాపులు అమ్మేదంతా మందు సీసాలు

బోయినిపల్లి (తెలంగాణ పత్రిక, జనవరి 27)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలంలోని గ్రామాల్లో కిరాణా షాపుల ముసుగులో విచ్చలవిడిగా ఘనతంత్ర దినోత్సవం రోజు మద్యం ఎరులై పారింది అధిక ధరలకు మద్యం అమ్మకాలు చేస్తూ బెల్ట్ షాపులు నడుపుతున్నా, అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో, సంబంధిత ఎక్సైజ్ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదు అని బోయినిపల్లి మండల ప్రజలు అంటున్నారు. గ్రామాలలోని బెల్ట్ షాపులలో విరివిగా మద్యం లభించడంతో యువకులు మద్యానికి బానిసలై, భవిష్యత్తును కోల్పోతున్నారు. తాగి తాగి కుటుంబాలు రోడ్డున పడ్డ సంఘటనలు ప్రతి రోజు వింటున్నాం చూస్తున్నాం.కాని సంబంధిత అధికారులు తూతూ మంత్రంగా నామమాత్రంగా తనిఖీలు చేస్తూ, బైండోవర్ చేసి వదిలేస్తుండడంతో బెల్ట్ షాప్ నిర్వాహకుల ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది. మండలం లో బెల్ట్ షాపుల దందా నయా మాఫియాగా మారింది , ఉన్నతాధికారులు మౌనం వహించడం వెనుక అసలు మతలబు ఏమిటో అంతుచిక్కడం లేదు????? బోయినిపల్లి మండలంలోని బూరుగుపల్లిలికొరేంలివిలాసాగర్లికోదురుపాకలిమానువాడలివెంకట్రావుపల్లిలిగ్రామలలో ఒక్క ఊరులో 5నుండి6 బెల్ట్ షాపులు రాత్రి పగలు అనే తేడా లేకుండా మద్యం విక్రయిస్తుంటారు , ఘనతంత్ర దినోత్సవం జనవరి 26 వ రోజు జాతీయ జెండా ఎగరవేసిన రోజు కిరాణం షాప్ ల ముసుగులో మద్యం విక్రయిస్తున్న , అధికారులు ఎందుకని పట్టించుకోవడంలేదు ???? అని మహిళలు అంటున్నారు.లేక????? తీసుకుంటూ వదిలేస్తున్నారా అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని గ్రామాలలో అయితే వైన్స్ షాప్ లకు దీటుగా బెల్టు షాపులలో మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. ఈ రోజు జెండా పండగ కాబట్టి ఒక్కో బీరు కు రూ.50 నుంచి 60, క్వార్టర్ సీసా పై రూ.30 నుంచి 40 అదనంగా అమ్ముకుంటూ, మందు బాబుల జేబుకు చిల్లులు పెడుతు బెల్ట్ బాబులు మాత్రం జేబులు నింపుకుంటున్నారు.ఈ రోజు జెండా పండగ కాబట్టి నిన్న రాత్రి అధిక సంఖ్యలో మందు విక్రయించి వాళ్ళ అడ్డా లకు తరలించి 26 జనవరి న వరద ప్రవాహం లా పారిస్తున్నారు. బెల్ట్ షాపుల గురించి సంబంధిత అధికారులు పట్టింకకోవడం లేదు , కాబట్టి జిల్లా కలెక్టర్ అయినా చర్యలు తీసుకొని, ఈ బెల్ట్ షాప్ వ్యవస్థను నిర్వీర్యం చేసి మా కుటుంబాలను, గ్రామాలను, కాపాడాలని బోయినిపల్లి మండల ప్రజలు వేడుకుంటున్నారు.



## మల్లాపూర్ ప్రీమియర్ 3వ లీగ్ లో పాల్గొన్నా సుజిత్ రావు

మల్లాపూర్ జనవరి 27 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండల కేంద్రం లో జరిగే (%ప్రీూ%-3) మల్లాపూర్ ప్రీమియర్ లీగ్ - 3వ సీజన్ కు ముఖ్య అతిధిగా హాజరై లీగ్ ను లిటీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావులిప్రారంభించారు. అనంతరం జెర్సీ లను ఆవిష్కరణ చేయడం జరిగింది. మీరు మాట్లాడుతూ ఎంపీపీ నిర్వహిస్తున్న ఆర్గనైజేషన్ సభ్యులకు ప్రతేక కృతజ్ఞతలు తెలపడం జరిగింది.యువకుల లో క్రీడా స్ఫూర్తి పెంపొందించడానికి ఒక మంచి అవకాశం అని .దీనిని స్ఫూర్తిగా తీసుకొని రాబోయే రోజులలో పెద్ద ప్లాట్ ఫామ్ లో పెద్ద గేమ్స్ లో ఆడాలని ఇలాగే ముందుకు కొనసాగాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమం లో మల్లాపూర్ ప్రీమియం లీగ్ ఆర్గనైజషన్ సభ్యులు మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి,మెట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్,కిసాన్ సెల్ రాష్ట్ర జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి,అంతడుపుల నర్సయ్య (మార్కెట్ చైర్మన్ మల్లాపూర్),ఎల్లల జలపతి రెడ్డి,జిల్లా సేవాదళ్ అధ్యక్షులు అందె మారుతీ,ఫిషర్మన్ మండల అధ్యక్షులు రొడ్డ రాజు,కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి గంధం రాజేశం,మొగిలిపేట వీడీసీ చైర్మన్ మహబూబ్ ఖాన్,మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్ పాషా,మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు భైరవేణి శశి గౌడ్,మాజీ ఎంపీటీసీ సింగరపు అశోక్, ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల భరత్ రాజ్,సందిరెడ్డి శ్రీనివాస్,గోపిడి శ్రీనివాస్,బిట్ల నరేష్,ముద్దం శరత్,జోగినపెల్లి లింగారెడ్డి,యండి జాఫర్,ఇప్పపెల్లి గణేష్,గోపిడి నరేష్,కోటగిరి ఆనంద్ గౌడ్,బైండ్ల శ్రీకాంత్,పవన్,మొగిలి రాజేందర్, యండి సల్మాన్ ఖాన్,శంకర్,యండి షకీల్,వేల్పుల దాస్,బన్నీ,సమీర్ సర్కార్ క్రీడాకారులు మరియు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని టిఎస్ పిఆర్ టియూ తరపున తహసీల్దార్ కి వినతి పత్రం

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జనవరి 27టి ఎస్ పిఆర్ టి యూ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం పిలుపు మేరకు సి పి ఎస్ విధానాన్ని రద్దు చేయాలని పిఆర్టియు ఆలేరు మండల శాఖ తరపున మండల తహసీల్దార్ కి వినతి పత్రం అందించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పి ఆర్ టి యూ టి ఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి గడసంతలమధుసూదన్ మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేసి ఓ పి ఎస్ విధానాన్ని అమలు చేయాలని సిపిఎస్ విధానం రద్దు అయ్యేంతవరకు పిఆర్టియు సంఘం ఉద్యమిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మాదాని జోసెఫ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రుషపాక రాములు ఆకుల వేణుగోపాల్ సత్యనారాయణ రెడ్డి పూల నాగయ్యచామల శ్రీధర్ లక్ష్మణ్ సైదులు సంపత్ తదితరులు పాల్గొన్నారు.



## రత్నంపేట రోడ్డు నిర్మాణానికి మోక్షం ఎన్నడు కలుగును

### - గ్రామస్తుల పక్షాన సిపిఎం పార్టీ శాఖ డిమాండ్.

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జనవరి,27)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం రత్నంపేట గ్రామానికి వచ్చే ఈ మట్టి రోడ్డు ఏదైతే ఉందో గత నలభై సంవత్సరాల నుంచి అభివృద్ధికి నోచుకోకపోవడం పాలకుల నిర్లక్ష్య వైఖరికి నిదర్శనం అని చెప్పుకోవాలి, అలాగే సిగ్గుపడవలసిన అవసరం కూడా ఎంతైనా ఉన్నది. భారత గణతంత్ర దినోత్సవ 76 వసంతాలు పూర్తి చేసుకున్న కూడా గ్రామీణ ప్రాంత రోడ్ల అభివృద్ధికి నోచుకోకపోవడం ఈ పాలకుల వైఖరిని ఎలా అర్థం చేసుకోవాలి.ఇప్పటికైనా మారుమూల గ్రామీణ ప్రాంత రోడ్లమీద దృష్టి పెట్టి, నిధులు మంజూరు చేసి ఈ మట్టి రోడ్లను డాంబర్ రోడ్డు గా మార్చి మండలానికి అనుసంధానం చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురిజాల శ్రీధర్, గ్రామస్తులు అత్తెన రాజయ్య, గడ్డి శ్రీధర్, రామంచ వంశీ తదితరులు పాల్గొన్నారు.



## మండల క్లబ్ నూతన కార్యవర్గం...

జగిత్యాల జనవరి 27(తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి):రాయికల్ మండల క్లబ్ కార్యదర్శిగా మహ్మద్ రుక్కు ,సంయుక్త కార్యదర్శిగా గట్టురమేష్ నర్సయ్య, కోశాధికారిగా సింగని రమేష్, సాంస్కృతిక కార్యదర్శిగా వాసరి రవి,క్రీడల కార్యదర్శిగా బత్తిని భూమయ్య,కార్యవర్గ సభ్యులుగా భూసనవేణి శ్రీనివాస్,చౌడారపు లక్ష్మీ నారాయణ,ఏలేటి నర్సింహరెడ్డి, గంప ఆనందం, కొత్తపెల్లి ప్రసాద్, బోంగిని భూమాగౌడ్,ఆర్మూరి నరేందర్, కుంట జీవన్ రెడ్డి, గౌరవ సలహాదారులుగా ఎద్దండి లింగారెడ్డి,చల్లశేఖర్ ఎన్నికైన్నట్లు ఎన్నికల కమిటీ కన్వీనర్ మోర హన్మాండ్లు తెలిపారు.



## ప్రభుత్వ పాఠశాలకు ప్రింటర్ అందజేత

జగిత్యాల జనవరి 27(తెలంగాణ ప్రతిక జిల్లా ప్రత): రాయికల్ మండలంలోని వీరాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల (పూర్వ విద్యార్థులు) విజినరీ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో 7వేల రూపాయలు విలువచేసే కలర్ ప్రింటర్ ను సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు కు అందజేశారు.ఈ సందర్భంగా విజినరీ యూత్ సభ్యులు మాట్లాడుతూ.... పాఠశాల అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లోనే నిష్టాతులైన ఉపాధ్యాయులచే విద్యాబోధన జరుగుతుందని,మన గ్రామ విద్యార్థులను మన పాఠశాలలో చేర్పించి చదివించాలని గ్రామస్తులను కోరారు.కాగా విజినరీ యూత్ సభ్యులను గ్రామస్తులు,పలువురు అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మాద శేఖర్,అత్తినేని గంగరాజం,దిండిగాల రాజేష్, ఉపాధ్యాయులు కన్నవేని మల్లారెడ్డి,హరికృష్ణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు




## పాత పెన్షన్ పునరుద్ధరించాలి...

### - సబ్ కలెక్టర్,ఎమ్మార్వో కు వినతి
### - పిఆర్టియు మిర్యాలగూడ యూనియన్

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జనవరి 27:ఉపాధ్యాయ ఉద్యోగులను మోసం చేస్తూ సిపిఎస్, యుపిఎస్ వంటి అంకెల గారడి చేసే పెన్షన్ స్కీమ్ వద్దని,పాత పెన్షన్ పునరుద్ధరించాలని పి.ఆర్.టి.యు మిర్యాలగూడ ఆధ్వర్యంలో స్థానిక సబ్ కలెక్టర్, ఎమ్మార్వో కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్,తాసిల్దార్ స్పందించి మీరు ఇచ్చిన వినతి పత్రాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ అర్బన్,మండల శాఖల అధ్యక్ష కార్యదర్శులు మునగాల రామిరెడ్డి ,కందుల వెంకట్ రెడ్డి, అనుముల సైదిరెడ్డి, గుర్రం రమేష్,పిఆర్టియు రాష్ట్ర జిల్లా మండల బాధ్యులు హబీబా, కళమ్మ, జయంతి, పార్వతి ,ఫిరోజ్, సంధ్య సిపిఎస్ ఉపాధ్యాయులు అలీ,రమేష్ జ్యోతి, సౌమ్య తదితరులు పాల్గొన్నారు.




## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన సుజిత్ రావు

మల్లాపూర్: జనవరి 27 2025 (తెలంగాణ పత్రిక) మొగిలిపేట గ్రామానికి చెందిన తోకల తాతయ్య కొన్ని రోజుల క్రితం మరణించగా సోమవారం రోజున టిపిసిసి డెలిగెడ్ సభ్యులు కల్వకుంట్ల సుజిత్ రావు పరామర్శించారు. ఆయన వెంట మెట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్దన్ , కిసాన్ సెల్ రాష్ట్ర జయింట్ వాకిటి సత్యం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షుడు కొమ్ముల చిన్నారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి గంధం రాజేశం, విడిసి చైర్మన్ మహబూబ్ ఖాన్, ఏదులపురం నరేష్, గంగపుత్ర సంఘ సభ్యులు తోకల రాజు, దుబాక రాము, బొల్లి భాస్కర్, తోకల శ్రీధర్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



## వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రి లో అరుదైన చికిత్స...

వేములవాడ, జనవరి 27,(తెలంగాణ పత్రిక) రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రి లో రాజన్న సిరిసిల్ల జిల్లా రాళ్ళపేట గ్రామానికి చెందిన 53 సంవత్సరాల మహిళకి ఫిల్లోడ్స్ టూమర్ అనే రొమ్ములో గడ్డని ప్రత్యేక అరుదుగా ఇచ్చే మత్తు ద్వారా వైద్య బృందం తొలగించారు.మామూలుగా నరం ద్వారా శరీరం మొత్తం మత్తు వచ్చేలా చేసి గడ్డని తొలగిస్తారు.అలా కాకుండా వేములవాడ లో ఉన్న మత్తు వైద్య బృందం డా. పెరికె తిరుపతి,డా.రవీందర్,డా.రాజశ్రీ,డా.ప్రియాంక,డా. సిద్దార్థ్ మరియు ఇతర సహాయక సిబ్బంది కలిసి రీజినల్ తొరసిక్ ఎపిడ్యూరల్ అనే పద్ధతిలో మత్తు మందుని పంపి రోగికి ఆపరేషన్ సమయంలో అలాగే ఆసుపత్రిలో ఉన్నన్ని రోజులు నొప్పి పూర్తిగా తెలవకుండా ఉండే విధంగా చేశారు.ఇట్టి ఆపరేషన్ నీ సీనియర్ సర్జన్ డా.పెంచలయ్య నేతృత్వంలో డా.రాజేంద్ర,డా.జెస్సీ,డా.రత్నకుమారి మరియు ఇతర సహాయక సిబ్బంది ఝాన్సీ, బ్లొసం కలిసి విజయవంతంగా నిర్వహించారు.



## ఘనంగా ఎలక్ట్రిషన్ దినోత్సవం...

మందమర్రిటౌన్ జనవరి 27 (తెలంగాణ పత్రిక) మందమర్రి ప్రయివేట్ ఎలక్ట్రిషన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఎలక్ట్రిషన్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సోమవారం పట్టణంలోని ప్రధాన మార్కెట్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో థామస్ అల్వా ఎడిషన్ చిత్రపటానికి నివాళు అర్పించి ఎలక్ట్రిషన్లు జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ నేడు విద్యుత్ దీపకాంతులతో పగలు రేయి అనే బేధం లేకుండా అన్ని పనులనూ సులువుగా చేసుకునేందుకు కారణం థామస్ ఆల్వా ఎడిసన్ విశేష కృషి అని తెలిపారు. థామస్ ఆల్వా ఎడిషన్ బల్బుని కనిపెట్టిన జనవరి 27న ఎలక్ట్రిషన్ దినోత్సవంగా పరిగణిస్తూ ఎలక్ట్రిషన్లు అంతా పండగ లాగా ఘనంగా జరుపుకుంటామని తెలిపారు. ఎలక్ట్రిషన్స్ అందరం ఐకమత్యంతో సంఘం బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎలక్ట్రిషన్లు, ప్లంబర్లు పాల్గొన్నారు.



## పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం



**- ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణి చేసి బాణసంచా కాల్చి సంబరాలు...**

**- దశాబ్దాల పోరాటానికి అరుదైన గౌరవం దక్కిందన్న ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దొబ్బల బాబు...**

చిగురుమామిడి,జనవరి 27(తెలంగాణ పత్రిక):ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు రావడం పట్ల కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు సోమవారం సంబరాలు జరిపారు.చిగురుమామిడి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద పద్మశ్రీ మందకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, స్వీట్లు పంపిణీ చేసి టపాసులు కాల్చారు.గతంలో ఎన్నో ప్రభుత్వాలు వచ్చినప్పటికి మంద కృష్ణను ఎవరు గుర్తించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.గణతంత్ర దినోత్సవ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం మందకృష్ణను గుర్తించడం చాలా సంతోషించదగ్గ విషయం అన్నారు.మందకృష్ణమాదిగ 30ఏళ్ల పోరాటానికి ఆరుదైన గౌరవం లభించిందని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దొబ్బల బాబు సంతోషం వ్యక్తం చేశారు. ఫిబ్రవరి 7న హైదరాబాద్ నడిబొడ్డున జరిగే వెయ్యి గొంతులు,లక్ష డప్పులు కార్యక్రమానికి మండలంలోని ప్రతి గడప నుండి డప్పుతో తరలిరావాలని,గడపకో డప్పు-గ్రామానికో బస్సు నినాదంతో కదిలి రావాలని దొబ్బల బాబు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లింగాల సాయన్న, నాయకులు కాతా మల్లయ్య, బోయిని శీను,ఆది మల్లయ్య, ఎడెల్లి సంపత్,మట్టేల లక్ష్మణ్, జిల్లెల రమేష్,వెంకటస్వామి, బత్తుల చంద్రమౌళి,గాదేపాక రవీందర్,కొమ్ముల భాస్కర్,గడిపే కొమరయ్య,తదితరులు పాల్గొన్నారు.

## 'వర్షిత'కు ఎంఇఓ రూపా రాణి అభినందన,



(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి జనవరి 27: మండల కేంద్రం ఇనుగుర్తి హై స్కూల్ కు చెందిన 8వ, తరగతి బాలిక తూళ్ల హర్షిత ను ఆ పాఠశాల హెచ్ఎం జంగ రూపా రాణి తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు సోమవారం అభినందించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి ఎస్ జె పి ఐ పోటీల్లో వర్షిత అసాధారణ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయింది. దీంతో బాలిక ఈ నెల 31 నుంచి ఫిబ్రవరి 2 వరకు మెదక్ జిల్లా తుప్రాన్ లో జరిగే స్టేట్ లెవెల్ పోటీల్లో పాల్గొననుంది. విద్యార్థులు చదువులోనూ ఆటల్లోనూ రాణించాలని సూచించారు.డిపి ప్రణయ్ ను సైతం అభినందించారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి...



**- మహిళా సాధికార హబ్ జెండర్ స్పెషలిస్ట్ మౌనిక**

భీమారం జనవరి 27(తెలంగాణ పత్రిక ):భీమారం మండలం నర్సింగాపూర్ గ్రామం లో బేటి బచావో బేటి పడావో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మహిళా సాధికార హబ్ జెండర్ స్పెషలిస్టు మౌనిక, ఫైనాన్షియల్ లెటర్ సి లిప్సిక మాట్లాడుతూ బేటి బచావో బేటి పడావో పథకం గురించి లింగ వివక్షత, లింగ సమానత్వం,బాల్య వివాహాల నిరోధక చట్టం, సఖీ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 181, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, డిజిటల్ ఎడ్యుకేషన్, పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 100, సీనియర్ సిటిజన్ హెల్ప్ లైన్ నెంబర్ 14567, గుడ్ డు టచ్ బ్యాడ్ టచ్, మాదకద్రవ్యాలు గర్ల్ చైల్డ్ ఎడ్యుకేషన్, నేషనల్ ఎమర్జెన్సీ నెంబర్ 112, ఆన్లైన్ సేఫ్టీ, సైబర్ క్రైమ్,సుకన్య సమృద్ధి యోజన, మిషన్ వాత్సల్య , ఆడపిల్లల ప్రాముఖ్యత,మహిళా సాధికారత మొదలగు హెల్ప్ లైన్ నెంబర్ ల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ కృష్ణమూర్తి,స్కూలు లో అధ్యాపకులు మరియు స్కూల్ పిల్లలు పాల్గొన్నారు.

# మై భారత్ - నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో రోడ్డు భద్రత వారోత్సవాలు

**- ముఖ్య అతిథిగా ట్రాఫిక్ ఎస్ ఐ సముద్రాల రాజు**

వేములవాడ(తెలంగాణ పత్రిక, జనవరి 27)రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లో ఈరోజు కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రోడ్డు భద్రత వారోత్సవాలను పురస్కరించుకొని ఒకరోజు అవగాహన కార్యక్రమాన్ని 25 మంది యువకులతో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చినటువంటి ట్రాఫిక్ ఎస్ఐ సముద్రల రాజు, మాట్లాడుతూ ఈరోజు ప్రతి ఇంట్లో ఒక బైక్ లేదా స్కూటర్ ఉంటుందని ఈ క్రమంలో మనం టూ వీలర్స్ మీద వెళ్లినప్పుడు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, టూవీలర్ ప్రమాదాల్లో ఎక్కువ మంది యువకులు ప్రమాదాల బారిన పడుతున్నారని, యువత ట్రాఫిక్ నిబంధనలను దృష్టిలో ఉంచుకొని స్పీడు లిమిట్, హెల్మెట్ తప్పకుండా ధరించాలని అన్నారు. అలాగే మద్యము సేవించి వాహనాలు నడపవద్దని, త్రిబుల్ రైడింగ్ చేయవద్దని, కారులో వెళ్తే తప్పకుండా సీటు బెల్టు పెట్టుకోవాలని, అన్నారు అలాగే ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని ట్రాఫిక్ రూల్స్ ను ప్రతి ఒక్కరూ పాటించినట్లయితే చాలావరకు ప్రమాదాలను యువత తగ్గించవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ పొందుతున్న 25 మంది యువకులు ఒక్కొక్కరు 25 మందికి అవగాహన కల్పించాలని అన్నారు. కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా వచ్చినటువంటి ఎన్ వై కె ఎస్ జిల్లా అకౌంటెంట్ ఆఫీసర్ రవీందర్,మాట్లాడుతూ యువత ట్రాఫిక్ రూల్స్ పట్ల సరియైన అవగాహనతో వెహికల్స్ నడపాలని తద్వారా ప్రమాదాలను చాలావరకు తగ్గించవచ్చని బ్లూటూత్ పెట్టుకుని వెహికల్స్ నడపడం వల్ల సరైన ఏకాగ్రత ఉండక ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని డ్రైవింగ్లో బ్లూటూత్ లు వాడవద్దని అన్నారు. అలాగే ప్రయాణాలలో తీసుకొనవలసిన వివిధ జాగ్రత్తల గురించి ఉదాహరణలతో వివరించడం జరిగింది. ఈ శిక్షణలో పాల్గొన్న యువత మిగతా వారి మిత్రులందరికీ అవగాహన కల్పించాలని ఇది మంచి కార్యక్రమం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ వై కె ఎస్ ఏ వాలంటరీ గంగిపల్లి స్వామి కుమార్, మైలారం మహేష్, యువజన సంఘం అధ్యక్షులు గంగిపల్లి రాజశేఖర్, వికాస్, రమేష్, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు ఈ శిక్షణలో పాల్గొన్న 25 మంది యువకుల చేత



భద్రత ప్రతిజ్ఞను చేయించడం జరిగింది. అలాగే నెహ్రూ యువ కేంద్ర కార్యాలయం నుండి బస్టాండ్ ట్రాఫిక్ సిగ్నల్స్ వరకు ర్యాలీ నిర్వహించి వాహనాలపై హెల్మెట్ లేకుండా వెళుతున్న ప్రయాణికులను ఆపి శిక్షణ పొందిన యువకులు అవగాహన కల్పించడం జరిగింది. పాల్గొన్న 25 మంది యువకులకు అతిథుల చేత ప్రశంసా పత్రం అందజేయడం జరిగింది.

# క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి...

పాలకుర్తి జనవరి 27(తెలంగాణ పత్రిక): పాలకుర్తి పట్టణ కేంద్రంలోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం వద్ద గౌడ సంఘం వారు ప్రతిష్టాత్మకంగా రూపొందించిన నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి క్యాలెండర్ను ఆవిష్కరించి గౌడ కుల సమాజానికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తి, నాయకత్వం, వారి త్యాగాలను కొనియాడారు. గౌడ కులం నైపుణ్యాలకు, వారసత్వ సంపదకు తెలంగాణ సంస్కృతిలో ఉన్న ప్రత్యేకతను గుర్తుచేశారు.గౌడ కుల సమాజం ప్రతిష్టాత్మకమైన భూమికను నిర్వహించిందని, కేవలం ఆర్థికంగానే కాకుండా సామాజిక అభివృద్ధిలో కూడా కీలకంగా నిలిచిందని పేర్కొన్నారు.వారి సంప్రదాయాలు, సామాజిక సేవలను కొనియాడారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌడ కులం సంక్షేమానికి ఎల్లప్పుడూ కృషి చేస్తోందని, కుల వృత్తులు, గౌడపల్లి నిర్మాణాలు,అభివృద్ధి కార్యక్రమాలకు మరింత నిధులు మంజూరు చేయడంలో ప్రత్యేక దృష్టి సారిస్తామని హామీ



ఇచ్చారు.గౌడ కుల యువత ఇలాంటి స్ఫూర్తిదాయక నాయకుల చరిత్రను స్మరించుకొని, విద్య, ఉద్యోగాలు, వ్యాపార రంగాల్లో ముందుకు సాగాలని సూచించారు. కుల సమాజం సంక్షేమం కోసం యువత అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.గౌడ సంఘం నాయకులు ఎమ్మెల్యేని ప్రత్యేకంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌడ కుల సభ్యులు, పార్టీ సీనియర్ నాయకులు, గ్రామస్థులు, మరియు ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అర్జీలకు సకాలంలో పరిష్కారం చూపాలి...

**- ప్రజావాణి లో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**- 152 దరఖాస్తుల రాక**

సిరిసిల్ల, జనవరి27,(తెలంగాణ పత్రిక)ప్రజావాణిలో వచ్చే అర్జీలకు సకాలంలో పరిష్కారం చూపాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియం లో సోమవారం ప్రజావాణి నిర్వహించి, ప్రజల నుంచి దరఖాస్తులను కలెక్టర్, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అర్జీలు తీసుకుని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రెవెన్యూ శాఖకు 71, జిల్లా సంక్షేమ అధికారి 14, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల 11, డీసీఎస్ఓ 9, ఉపాధి కల్పన శాఖకు 6, ఎంపీడీవో కోనరావుపేట, ఎస్డీసీకి ఐదు చొప్పున, జిల్లా పంచాయతీ అధికారికి 4, సర్వే శాఖకు 3, మెడికల్ కళాశాల, విద్యాశాఖ, మిషన్ భగీరథ, వ్యవసాయ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, ఎంపీడీవో తంగళ్లపల్లి కి రెండు చొప్పున, మైన్స్, నీటి పారుదల శాఖ, ఎల్ డీఎం, హ్యాండ్ లూమ్ అండ్ టెక్స్టైల్స్, జిల్లా సహకార అధికారి, ఎస్పీ ఆఫీస్, డీఎస్సీ డీఓ, యూత్ అండ్ స్పోర్ట్స్ ఆఫీసర్, అటవీశాఖ, ఎంపీడీవో ఎల్లారెడ్డిపేట, చందుర్తి, బోయినపల్లికి ఒకటి చొప్పున వచ్చాయి. మొత్తం 152 దరఖాస్తులు వచ్చాయి. వృద్ధురాలి ఇబ్బందిపై కలెక్టర్ సత్వర స్పందన నడవలేక ఇబ్బంది పడుతున్న ఓ వృద్ధురాలి సమస్యపై కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తక్షణం స్పందించారు. ఆమెకు వీల్ చైర్ అందజేసి, ఇబ్బందిని దూరం చేశారు. సిరిసిల్ల పట్టణానికి చెందిన మేరుగు విజయ చాలా రోజులుగా నడవలేక ఇబ్బంది పడుతున్నారు. సోమవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణికి వచ్చారు. తన దరఖాస్తును కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కు అందజేయడంతో ఆయన వెంటనే స్పందించి వీల్ చైర్ ఇవ్వాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజంను ఆదేశించగా, ఆయన విజయకు వీల్ చైర్ అందజేశారు. తన సమస్యను సత్వరమే పరిష్కరించి వీల్ చైర్ అందజేసిన కలెక్టర్ కు వృద్ధురాలు కృతజ్ఞతలు తెలిపారు. ఇంత త్వరగా సమస్య పరిష్కారం కావడంతో హర్షం వ్యక్తం చేశారు.







# శివ స్వాములకు నారాయణ సేవ ( అన్నదాత)...

ఆమనగల్లు జనవరి 27 తెలంగాణ పత్రిక రంగారెడ్డి జిల్లా ఆమనగల్ పట్టణం అయ్యప్ప కొండ భవాని రామలింగేశ్వర స్వామి శివాలయం లో సోమవారం బూరుగుపల్లి రాజేశ్వరి, మహేష్ దంపతులు శివ స్వాములకు అన్నదానం చేశారు. శివ స్వాములు అందరూ దంపతులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా తాత మహేష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శివ స్వాములు శివరాత్రికి శివయ్యను దర్శించుకోవడానికి లక్షలాదిమంది భక్తులు శ్రీశైలం తరలి వెళ్తారన్నారు. శివమాల వేసిన స్వాములందరూ ప్రతిరోజు కఠినమైన దీక్ష చేస్తూ శివయ్యకు ప్రత్యేక పూజలు చేస్తూ ఉంటారన్నారు. మండలం కాలం పాటు కఠినమైన నియమనిష్టలు భక్తిశ్రద్ధలతో శివయ్య దీక్షను కొనసాగిస్తారన్నారు . దీక్షలో బాగాగా కటిక నేల మీద పడుకోవడం , 41 రోజుల పాటు చన్నీటి స్నానం చేయడం, పాదరక్షలు వేసుకోకపోవడం నిబంధన పాటిస్తారు అన్నారు. ఏకభుక్తం వంటి కఠిన నిబంధనలు పాటిస్తూ శివయ్యను వేడుకుంటారన్నారు. పరమశివుని స్వామి మాలా వేసుకున్న స్వాములకు అన్నదానం చేయడం ఆనందదాయకమన్నారు. శివయ్య మనందరి వెంటా జంట ఉండి తమందరిని కాపాడుతారన్నారు.గురుస్వామి బిట్టి సాయిలు



మాట్లాడుతూ ప్రతి ఏటా దాతలు వచ్చి శివ స్వాములకు అన్నదానం చేయడం అభినందనీయమన్నారు. శివ లీలలు అనంతాలు శివ స్వరూపాలు అనేకాలన్నారు. అటువంటి స్వరూపాలలో అర్చనకు వీలుగా ఆగమ శాస్త్రాలు అతి ముఖ్యమైన 25 రూపాయలను చెప్పాయన్నారు. వాటినీ పంచ కృత్యాలు అంటే సృష్టి, స్థితి, సంహార, తీరోధాన అనుగ్రహ రూపాలుగా విభజించి చక్కని కథలను జతి చేర్చి సంకలనం చేశారన్నారు. భవాని రామలింగేశ్వర స్వామి ఆలయంలో సామలు ప్రతిరోజు నిత్య పూజలు హెూమాలు నిర్వహిస్తారన్నారు. ప్రతిరోజు రుద్ర హెూమం నిర్వహిస్తారన్నారు. సర్వేజనా సుఖినోభవంతు అంటూ



ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్య ఐశ్వర్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని కోరుకుంటూ పూజలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు శీను అశోక్ రాజశేఖర్ వెంకటేష్ గణేష్ రాజు వెంకటేష్ స్వాములు, కన్నె స్వాములు, స్వాములు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల ప్రజావాణిలో 43 ఫిర్యాదులు



జనవరి 27 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం జగిత్యాల పట్టణంలో నిర్వహించిన ప్రజావాణిలో 43 ఫిర్యాదులు వచ్చినట్లు కలెక్టర్ సత్యప్రసాద్ తెలిపారు. వచ్చిన ఫిర్యాదులు సంబంధిత శాఖల అధికారులకు పంపించి సమస్యలను సత్వరం పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు బిఎస్ లత గౌతంరెడ్డి ఆర్డీవోలు మధుసూదన్ జివాకర్ రెడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మేడిగడ్డ తాండ లో సీసీ రోడ్డు ప్రారంభించిన మాజీ ఎంపీపీ అనిత

ఆమనగల్లు జనవరి 27 తెలంగాణ పత్రిక రంగారెడ్డి జిల్లా అమనగల్లు మండలం మేడిగడ్డ తాండ గ్రామపంచాయతీ లోని 5వ.వార్డులో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదేశాల మేరకు ఎస్,డీ.ఎఫ్ నిధుల తో 5 లక్షల రూపాయలు సిసి రోడ్ మంజూరు కావడం ఆనందదాయకమని మాజీ ఎంపీపీ అనిత విజయ్ అన్నారు. గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి వినోద, ఏ.ఈ అభిషేక్, పంచాయతీ కార్యదర్శి వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు జయ రాథోడ్ లతో కలిసి సీసీ రోడ్డు కు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే కసిరెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చినట్టు వంటి హామీలను తూచా తప్పకుండా ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటు వెళ్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి కి మేడిగడ్డ తాండ గ్రామ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మల్లేష్, మాజీ ఎంపీటీసీ పరమేశ్వర్, డిల్లర్ కృష్ణ, రాంజ్య నాయక్, నాయకులు మల్లేష్, మల్ల, కిషన్, హరిలాల్, రఘు, కళ్యాణ్, సిద్ధు, నరేష్, రవీందర్, శ్యామ్ సింగ్, లాలు, మురళిమాల్యా తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలి...

**- మండల బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి కోల ఆంజనేయులు**



మునగాల – ప్రతినిధి, జనవరి 27, (తెలంగాణ పత్రిక)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఆరు గ్యారెంటీల హామీలో భాగంగా నాలుగు పథకాలను జనవరి 26 నమునగాల మండలం తాడ్వాయి లో కోదాడ ఎమ్మెల్యే ప్రారంభించారు. పేద కుటుంబాలకు చెందిన వ్యక్తులకు, ఒంటరి మహిళలకు, వారు ప్రకటించిన జాబితాలో పేర్లు లేకపోవడం బాధాకరమని మండల బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి కోల ఆంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ఆంక్షలు లేకుండా అందించాలని, జాబ్ కార్డుతో పని దినాలతో సంబంధం లేకుండా అందించాలని అధికారులు నిబద్ధతతో పనిచేసే అర్హులైన ప్రతి ఒక్కరిని గుర్తించి వారికి అన్యాయం జరగకుండా చూడాలని, లేనిచో బాధితుల పక్షాన పోరాటాలకు సిద్ధమని అన్నారు.

# డోర్స్ క్యాలెండర్ ఆవిష్కరించిన కలెక్టర్



సిరిసిల్ల, జనవరి27,(తెలంగాణ పత్రిక) డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాజన్న సిరిసిల్ల(డోర్స్) 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సోమవారం ఆవిష్కరించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో డోర్స్ ఫౌండర్ అండ్ చైర్మన్ అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, అసోసియేషన్ బాధ్యులతో కలిసి ఆవిష్కరించి, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాజన్న సిరిసిల్ల(డోర్స్) అధ్యక్షులు జిల్లా పశు వైద్యాధికారి రవీందర్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ, జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి శేషాద్రి, ట్రెజరర్, చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ శ్రీనివాసాచారి, వైస్ ప్రెసిడెంట్స్ జడ్పీ సీఈవో వినోద్, ఎస్డీసీ రాధాభాయ్, డీసీఓ రామకృష్ణ అసోసియేషన్ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షల నిర్వహణకు తగిన ఏర్పాట్లు చేయాలి

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**- మార్చి 5 వ తేదీ నుంచి పరీక్షలు**

సిరిసిల్ల, జనవరి27,(తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహించడానికి తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇంటర్ పరీక్షల నిర్వహణ పై సోమవారం సంబంధిత అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, ఆయా శాఖల అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వం నిర్ధేశించిన షెడ్యూలు ప్రకారం నిర్వహించుటకు కట్టుదిటమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు .జనరల్ అలాగే వొకేషనల్ ప్రాక్టికల్ పరీక్షలు వచ్చే నెల 03-02-2025 నుంచి 22-02-2025 వరకు ఉదయం 09.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు, మధ్యాహ్నం 02.00 గంటల నుంచి 05.00 గంటల వరకు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఇంటర్ పరీక్షలు మార్చి 05-03-2025 నుంచి 25-03-2025 వరకు ఉ. 9.00 నుండి మ.12.00 వరకు పరీక్షలు జరుగుతాయని, ఫస్టియర్ విద్యార్థులు 5.065, సెకండ్ ఇయర్ విద్యార్థులు 4,245 మొత్తం 9,310 మంది పరీక్షలకు హాజరుకానున్నారని కలెక్టర్ వెల్లడించారు. పరీక్షల నిర్వహణకు జిల్లాలో మొత్తం 16 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ప్రభుత్వం పరీక్షల నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా పరిక్షలు రాసేలా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. విద్యార్థులు ఒక గంట ముందుగా పరీక్షా కేంద్రానికి హాజరుకావాలని సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో అవసరమైన మౌలిక వసతులు ఏర్పాట్లు చేయాలని, ప్రతి కేంద్రం వద్ద ఏ.ఎన్.ఎం స్థాయిలో వైద్య సిబ్బంది, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఫస్ట్ ఎయిడ్ కిట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. జిల్లాలో పరీక్ష ప్రశ్నపత్రాలను నిల్వ జేసెందుకు పోలీస్ స్టేషనలో తగిన ఏర్పాట్లు చేయాలని, ప్రశ్నపత్రాలకు బందోబస్తు కల్పించాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన సదుపాయాలు కల్పించాలని, పరీక్ష కేంద్రాల వద్ద తప్పనిసరిగా నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, సెంటర్లలో మాస్ కాపీయింగ్ మరియు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.పరీక్షలు జరిగే రోజుల్లో ఆర్టీసీ అధికారులు బస్సులు నడిపించాలని ఆదేశించారు.పరీక్షలకు విద్యార్థులకు ఒత్తిడి లేకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయలు వారికి ధైర్యం చెప్పాలని అన్నారు. జిల్లాలో పరీక్షలు నిర్వహించే పరీక్షలకు ప్రశ్న పత్రాలను పోలిసు వారి బందోబస్తు వుంచి తీసుకొని వెళ్లాలని, జిల్లాలోని రెవెన్యూ శాఖ పరీక్షా కేంద్రాలకు ఫ్లైయింగ్ స్క్వాడ్ లను ఏర్పాటు చేసి పరీక్ష జరుగుతున్న తీరు పై నిఘా వుంచాలని , 144 సెక్షన్ అమలు చేయాలని, పరీక్షా కేంద్రాల పరిసరాల్లో జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని ఆదేశించారు.పరీక్షా కేంద్రాల వద్ద మంచి నీరు , ఫ్యాన్లు, లైట్లు సరి అయిన విదంగా వుండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని , వెలుతురు వుండేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్ష నిర్వహణ అనంతరం సమాధాన పత్రాలను సరిగా సీల్ చేసి పోస్టల్ ద్వారా తరలించే ప్రక్రియ పకడ్బందిగా చేపట్టాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు సరైన సమయంలో చేరుకునే విధంగా బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులను అదనపు కలెక్టర్ సూచించారు. సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి శ్రీనివాస్, డీఈఓ జగన్ మోహన్ రెడ్డి, డి.ఎం.హెచ్.ఓ డా. రజిత, ఆర్.టి.సి, సెస్, పోస్టల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# వినయంలో నక్క.. అవినీతిలో అనకొండ....

**- సునీల్ రావు, గంగుల, బండి సంజయ్ మ్యాచ్ ఫిక్సింగ్**

**- గాంధీ కుటుంబంపై అవాకులు చవాకులు పేల్చితే నాలుక చీరేస్తాం**

**- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు**

కరీంనగర్ జనవరి 27 (తెలంగాణ పత్రిక) :వినయంలో నక్క , అవినీతిలో అనకొండ , వికాసం విషయంలో విషపురుగు , అభివృద్ధికి ఆటంకం అయినా ఐకాన్ ఫారామూష్ మేక వన్నె పులి సునీల్ రావు అని కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు మండిపడ్డారు. ఇలాంటి ఘనత వున్న సునీల్ రావును ఆలింగనం చేసుకొని బండి బరితెగించారని విమర్శించారు.సోమవారం వెలిచాల రాజేంద్రరావు మీడియాతో మాట్లాడుతూకరీంనగర్ ప్రజలకు సునీల్ రావుకు గంగులకు జరిగిన పంపకాలు వారి నోటి నుండే వినే అవకాశం కల్పించినందుకు సునీల్ రావు కు ధన్యవాదాలు తెలుపుతున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్, బిజెపి మధ్యలో మ్యాచ్ ఫిక్సింగ్ ల సినిమా తెరమీదకి తెచ్చినందుకు కోటి కృతజ్ఞతలు అని తెలిపారు. కేఎన్ఆర్( డిఎంఫ్1)సునీల్ రావు, గంగుల అవినీతి పంపకాలు, దోపిడి మ్యాచ్ ఫిక్సింగ్ కేఎన్ఆర్ -(2 సీక్వెల్) లో సునీల్ రావు , గంగుల , బండి సంజయ్ ల మ్యాచ్ ఫిక్సింగులు అని ఆరోపించారు. అనకొండ తోడేలు, నక్క మూడు కలిసి సహవాసం చేస్తే ఏం జరుగుతుందో, ఎలా పీక్కుతున్నాయో ఎన్ని పంచాయతీలు వస్తాయో అదే ఈ సినిమా ద్వారా బయటపడిందన్నారు. ఈ నిజాయితీ ఏంది అనకొండ ను నేను ఎక్కడైనా మేయడం మింగేయడమే కదా నాకు తెలిసిన పని అన్నట్టు సునీల్ రావు ఆలోచన అని మండి పడ్డారు. నాకు నా వాటా అందేంతవరకు కరీంనగర్ తల్లినైన అమ్మకానికి పెట్టే వైఖరితో ఉన్న నేను అనకొండ మరియు నక్కతో పాటు తోడేలు కు కూడా వాటా అందాల్సిందే గంగుల అనుకుంటున్నాడని విమర్శించారు. కరీంనగర్ ప్రజలారా మేల్కోండి. అనకొండ, తోడేలు మరియు నక్కలను తరిమి కోట్టాలని రాజేందర్ రావు పేర్కొన్నారు. అడవిలోనికి ఇంకొక అవకాశం వారికి ఇవ్వకుండా మనల్ని మోసం మరియు ద్రోహం చేయకుండా ఈ రక్త పిపాసుల్ని పర్మనెంట్ గా ప్రజలు తరిమి కొట్టాలని సూచించారు. మున్సిపల్ కార్పొరేటర్ స్థాయి నుంచి కేంద్ర హెూంశాఖ సహాయమంత్రి స్థాయికి ఎదిగిన బండి సంజయ్ గారి బాధ్యతారహిత వ్యాఖ్యలు ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. ఒక రాష్ట్ర బీజేపీ శాఖ అధ్యక్షుడిగా పనిచేసి, రెండు సార్లు ఎంపీగా గెలిచిన వ్యక్తి మాట్లాడే మాటలా ఇవేనా అని ప్రశ్నించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ప్రధాని ఆవాస్ యోజన పేరు పెట్టాలని, కొత్త రేషన్ కార్డులపై కాంగ్రెస్ ఫొటోలు పెట్టొద్దంటున్నారు. అలా అయితేనే కేంద్రం డబ్బులు మంజూరు చేస్తుందని.. లేకపోతే ఒక్క రూపాయి కూడా ఇచ్చేది లేదంటున్నారు. బండి సంజయ్. ఇంత గౌరవప్రదమైన హెూదాలో ఉన్న వ్యక్తి ఇంతలా దిగజారి మాట్లాడతారా అని ప్రశ్నించారు.కేంద్రప్రభుత్వం%ౌ% రాష్ట్ర ప్రభుత్వాలకేమీ దానధర్మాలు చేయట్లేదు. పన్నుల వాటా ప్రకారమే నిధులు ఇస్తోంది తప్ప ఒక్క రూపాయైనా అదనంగా ఇస్తోందా.? అని మండిపడ్డారు. ఇందిరమ్మ పేరే మీకు ఇబ్బందిగా అనిపిస్తే.. మరీ బీజేపీ పూర్వ నాయకుల పేర్లతో పథకాలు ఎందుకు అమలుచేస్తున్నారు కదా అని సవాల్ విసిరారు .? దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామజ్యోతి యోజన, దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన, అటల్ బిహారీ



వాజ్ పేయిా జనరల్ స్కాలర్షిప్ స్కీమ్ వంటి పథకాలు మీకు కనిపించట్లేదా.? మరీ వారి పేర్లు ఎందుకు పెట్టారు.? రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు, ఇండ్లకు ఇందిరమ్మ పేరు పెడితే ఎందుకు డబ్బులు ఇవ్వరో మేము చూస్తామని హెచ్చరించారు. పథకాలకు నిధులు బండి సంజయ్ తన ఇంట్లో నుంచి ఇవ్వడం లేదు.. ఇంకోసారి గాంధీ కుటుంబంపై అవాకులు చెవాకులు పేలితే సహించేది లేదని, నాలుక చీరేస్తామని బండి సంజయ్ ని హెచ్చరించారుతెలంగాణ నుంచి ఉన్న ఇద్దరు కేంద్ర మంత్రులున్నా ఉపయోగం లేకుండా పోయిందన్నారు.. కనీసం ఒక్క రూపాయైనా రాష్ట్రానికి అదనంగా తెచ్చారా? ప్రజలు ఏ నమ్మకంతో అయితే గెలిపించారో దాన్ని దృష్టిలో పెట్టుకుని ఆ విషయం మీద దృష్టిపెడితే బాగుంటుందనీ వెలిచాల రాజేందర్ రావు బండి సంజయ్ కు హితవు పలికారు. బండి నిత్యం గి ఘీంకరించి వల్లించే దేశం, ధర్మం, దైవం, దేవాలయం, దీపం, ధూపం, ధార్మికం అని చెప్పే నీతి బోధన పాటించడం అంటే ఇదేనా అని ప్రశ్నించారు.

# రోడ్డు భద్రత నియమాలు పాటిద్దాం-సురక్షితంగా గమ్యాన్ని చేరుద్దాం

మందమర్రి టౌన్ జనవరి 27 (తెలంగాణ పత్రిక )బెల్లంపల్లి ఏసిపి రవికుమార్జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా బెల్లంపల్లి ఎసిపి రవికుమార్, మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి, ఎస్సై రాజశేఖర్, పోలీస్ సిబ్బందితో కలిసి సిఈఆర్ క్లబ్ మనమర్రిలో ఆటో డ్రైవర్లకు, ప్రైవేట్ పాఠశాలల వ్యాన్ డ్రైవర్లకు, ద్విచక్ర వాహనదారులకు,ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి మంచిర్యాల బృందం వారు పాల్గొని తమ పాటల ద్వారా వాహనదారులకు అర్థమయ్యే రీతిలో వివరించారు.ఈ సందర్భంగా బెల్లంపల్లి ఏసిపి మాట్లాడుతూ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రత నియమాలు పాటించి వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని తెలిపారు. మానవ తప్పిదం వల్లే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. రోడ్డు దాటేవారు తప్పకుండా ఒక్క అక్షరం ఆగి చూసి రోడ్డు దాటాలని, మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు తప్పకుండా సీట్ బెల్ట్ పెట్టుకుని వాహనాలు నడపాలని తెలిపారు. ఒక్క రోడ్డు ప్రమాదం కుటుంబం మొత్తం పై ప్రభావం చూపుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని,



డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని, సూచించారు. లాంగ్ డ్రైవ్ చేసే డ్రైవర్లు విశ్రాంతి ప్రదేశాలలో వాహనాలు ఆపుకొని విశ్రాంతి తీసుకుని సమయస్ఫూర్తిగా వాహనాలు నడపాలని తెలిపారు. పెద్ద పెద్ద వాహన డ్రైవర్లు వాహనాలను పార్కింగ్ ప్రదేశంలో మాత్రమే పార్కు చేయాలని సూచించారు. రాత్రి సమయంలో వాహనాలు పార్కు చేసేటప్పుడు పార్కింగ్ లైట్లు తప్పకుండా వేయాలని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో కూడా రాత్రి సమయాలలో రోడ్లపై వాహనాలు నిలపవద్దని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రత నియమాలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి, ఎస్ఐ రాజశేఖర్, ఏఎస్ఐ మజీద్, పోలీస్ సిబ్బంది, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు, మరియు వాహనదారులు పాల్గొన్నారు.


# మాజీ సర్పంచ్‌ని సన్మానించిన బహుజన నాయకులు

మునగాల – ప్రతినిధి, జనవరి 27, (తెలంగాణ పత్రిక)మునగాల మండలం బరాఖాత్ గూడెం గ్రామం మాజీ సర్పంచ్ కొప్పుల వీరమ్మ ను బహుజన నాయకులు రావిరాల సుమన్ ఆధ్వర్యంలో సోమవారం ఘనగంగా సన్మానించారు. అందులో భాగంగా సుమన్ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధి చేశారని, పార్టీలకు సంబంధం లేకుండా అన్ని వార్డుల్లో అబివృద్ధి చేశారని తెలిపారు. ఇందిరమ్మ కాలనీ ని కాంగ్రెస్ నాయకులు కబ్జా చేశారని. గ్రామ కంఠంలో లేని ప్రాంతాలలో కూడా నాడు అభివృద్ధి పనులు చేసి బిల్లులకి అవస్థలు పడుతున్నామని. కాంగ్రెస్ మాయ మాటలు నమ్మి ఓటు వేసినందుకు కాంగ్రెస్ నాయకులు నట్టేట ముంచారని. గతంలో కాంగ్రెస్ పార్టీలో గెలిచిన వార్డు మెంబర్లు కూడా వార్డులో పని చేయకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. గతంలో షాడో ఎమ్మెల్యే అంటూ పోస్టులు పెట్టిన నాయకులు ఇప్పుడు గ్రామానికి ముగ్గురు షాడో ఎమ్మెల్యేలుగా తయారయ్యారని. ఈ సన్మాన కార్యక్రమాన్ని చూసిన కాంగ్రెస్ నాయకులకు బుద్ధి రావాలని రావిరాల సుమన్ కోరారు. ఈ కార్యక్రమంలో పవన్, అశోక్, సురేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.



## మా పూర్వీకుల భూములను కబ్జా చేస్తూ మమ్మల్ని బెదిరింపులకు గురి చేస్తున్నారు

**- బంజ నాగయ్య వారసులు**



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 27. కామారెడ్డి జిల్లా గాంధారి మండల కేంద్రానికి చెందిన బంజ నాగయ్య వారసులైన బంజ శంకర్ అప్ప, బంజ సంగప్ప, బంజరాజప్ప లు తమ తాతల నాటి భూమి సర్వే నెంబర్ మూడులో ఉన్న స్థలాన్ని మండల కేంద్రానికి చెందిన బమన్ రవి అనే వ్యక్తి ఇతరులతో కలిసి తమను బెదిరిస్తూ కబ్జా చేసుకుని వాటిని ప్లాట్లుగా చేసి విక్రయిస్తున్నారని, వీరికి ప్రభుత్వం అధికారులు సహకరిస్తున్నారని, ఆ భూమిపై ఎలాంటి రిజిస్ట్రేషన్లు చేయకుండా నిలిపివేయాలని కోరుతూ సోమవారం ప్రజావాణిలో కలెక్టర్కు ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్యదర్శి మండల తహసిల్దార్లు తమ స్థలాన్ని సర్వే నెంబర్ వేయకుండా అసెస్మెంట్ నెంబర్తో రిజిస్ట్రేషన్లు చేస్తున్నారని గాంధారి మండల కేంద్రానికి చెందిన భమన్ రవి అని వ్యక్తి తమ భూమిని కబ్జా చేసి తప్పుడు పత్రాలు సృష్టించుకుని వారసత్వ భూమిగా చెప్తూ తప్పుడు రిజిస్ట్రేషన్లకు పాల్పడుతున్నాడు అన్నారు. దీనిపై అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేసి తమకు న్యాయం చేయాలని కలెక్టర్ ను కోరమన్నారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం సిద్ధం చేయాలి



మునగాల – ప్రతినిధి, జనవరి 27, (తెలంగాణ పత్రిక) మునగాల మండల కేంద్రంలో గల మోడల్ స్కూల్ ను మండల ఎంపిడిఓ రమేష్ దీన దయాళ్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందించే బోజన మెనూలో ఎలాంటి తప్పితాలు జరగకుండా మెనూ ప్రకారమే భోజనం సిద్ధం చేయాలన్నారు. మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులతో పాటు తిని నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు. ఎలాంటి పొరపాట్లు జరిగినా చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీవో శ్రీనివాస్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## సాధారణ సమావేశంలో 31 అంశాలు ఆమోదం

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జనవరి 27 (తెలంగాణ పత్రిక): సిద్దిపేట పురపాలక సంఘ కార్యాలయంలో చైర్ పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం సోమవారం నిర్వహించడం జరిగింది. ఎజెండాలో 31 అంశాలను పొందుపరచగా కౌన్సిల్ సభ్యులు వాటిని ఆమోదించడం జరిగింది. ఇట్టి సమావేశంలో పలు సమస్యలను కౌన్సిల్ సభ్యులు చైర్ పర్సన్ దృష్టికి తీసుకురాగా సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఈ సమావేశంలో కమిషనర్ అశ్రిత్ కుమార్, వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, కౌన్సిల్ మరియు కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ మరియు ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## "మెగా జాబ్ మేళా -2025" పోస్టర్ ను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జనవరి 27ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్లేస్ మెంట్ సెల్ ఆధ్వర్యంలో మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ సహాకారంతో ఈనెల 30న నిరుద్యోగ విద్యార్థులకు "మెగా జాబ్ మేళా -2025" ఏర్పాటు చేయబడింది. ఈ సందర్భంగా ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మెగా జాబ్ మేళా-2025 పోస్టర్ ను సోమవారం నాడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...యువత చదువుకున్న చదువుకు తగ్గ ఉద్యోగం వారి నైపుణ్యతకు తగ్గ ప్రతిఫలం ఈ జాబ్ మేళాలో లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజారాం,వైస్ ప్రిన్సిపాల్, ప్లేసెమెంట్ ఆఫీసర్ ఎస్.నాగమణి,వి.నందకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భీమారం మినీ స్టేడియం స్థలానికి హద్దులు వేసిన రెవెన్యూ అధికారులు



భీమారం జనవరి 27 (తెలంగాణ పత్రిక): భీమారం మండల కేంద్రంలో గత కొన్ని సంవత్సరాల నుంచి క్రీడా ప్రాంగణం లేక ఇబ్బంది. ఇబ్బంది ఉందని స్థానిక నాయకులు యువత ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి వినతి పత్రం అందజేయగా వెంటనే స్పందించి భీమారం యువతకు క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేసి సోమవారం రోజున రెవెన్యూ అధికారులు ఆర్ ఐ, మరియు సర్వేయర్ వచ్చి క్రీడా ప్రాంగణమునకు హద్దులు వేశారు. ఈ ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఈ మినీ స్టేడియం స్థాపన కొరకు గత రెండు సంవత్సరాలుగా కృషి చేస్తున్న యువజన నాయకులు ఆవిడ పు రవితేజ, సందనవేణి అజయ్, బాదావత్ విశాల్, మరియు భీమారం యువకులు నాయకుల పాత్ర ఎంతో ఉందని సమిష్టి కృషివల్నే ఈ మినిస్ట్రీడియం ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా ఈ మినీ స్టేడియం స్థల కేటాయింపుకు కొరకు ప్రత్యేకంగా కృషిచేసిన జిల్లా రాష్ట్ర నాయకులు సత్యనారాయణ రెడ్డి కి, మండల నాయకులు అలకటి తిరుపతి, తైనేనిరవి, వీరబోయిన బాణేష్,మరియు కాంగ్రెస్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు అలకాటి తిరుపతి తగినేని రవి ఆవిడపు రవితేజ సంజన వేణి అజయ్ శ్రీనివాస్ మరియు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ క్రీడాకారులను నైపుణ్యాన్ని వెలికి తీయడమే లక్ష్యంగా జిల్లా స్థాయి పరివర్తన్

**- యువతేజం కబడ్డీ పోటీలు**
**- కబడ్డీ పోటీల వాల్ పోస్టర్ ఆవిష్కరణ**
**- జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపీఎస్**






తెలంగాణ పత్రిక,నల్లగొండ జనవరి 27:నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మిషన్ పరివర్తన్ – యువతేజం కార్యక్రమంలో భాగంగా గ్రామీణ యువత యొక్క క్రీడా నైపుణ్యాలు పెంపొందించేందుకు గాను కబడ్డీ క్రీడలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పి తెలిపారు.ఆసక్తి గల గ్రామీణ యువకులు తమ యొక్క టీం సభ్యుల పేర్ల జాబితాను సంబంధిత పోలీస్ స్టేషన్ లో తేది 02-02-2025 లోపు నమోదు చేసుకోగలరని పేర్కొన్నారు.2025 ఫిబ్రవరి 2వ తేదీ నుండి 09వరకు మండల స్థాయిలో కబడ్డీ పోటీలు నిర్వహించనున్నారు.గెలుపొందిన అభ్యర్థులకు మొదటి బహుమతిగా 5000 రూపాయలు ద్వితీయ బహుమతి గా 2500 రూపాయలు తృతీయ బహుమతిగా 1500 రూపాయలు బహుకరించబడును మండల స్థాయిలో గెలుపొందిన అభ్యర్థులకు తేది 2025 ఫిబ్రవరి 10 నుండి 16 వరకు డివిజన్,జిల్లా స్థాయిలో నిర్వహించనున్నారు.డివిజన్ స్థాయిలో గెలుపొందిన అభ్యర్థులకు ప్రథమ బహుమతిగా 10000 రూపాయలు, ద్వితీయ బహుమతి గా 5000 రూపాయలు, తృతీయ బహుమతిగా 2500 రూపాయలు బహుకరించబడును.డివిజన్ స్థాయిలో గెలుపొందిన అభ్యర్థులకు జిల్లా స్థాయిలు పోటీలు నిర్వహించబడును. జిల్లా స్థాయిలో గెలుపొందిన అభ్యర్థులకు మొదటి బహుమతిగా గా 25000 రూపాయలు,ద్వితీయ బహుమతిగా 15000 రూపాయలు, తృతీయ బహుమతిగా 10000 రూపాయలు బహుకరించబడును.కావున జిల్లా యువకులు ఉత్సాహంగా పాల్గొనగలరని అన్నారు. అనంతరం జిల్లా కార్యాలయం నుండి కబడ్డీ పోటీల సంబంధించి పోస్టర్ విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్పి డియస్పి రమేష్, నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి,మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు, టూ టౌన్ సిఐ రాఘవరావు పాల్గొన్నారు.

# ప్రజావాణి లో వచ్చిన పెండింగ్ అర్జీలను పరిష్కరించండి


**-జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 27.ప్రజావాణిలో వచ్చిన అర్జీలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పలు శాఖల్లో పెండింగులో ఉన్న ప్రజావాణి దరఖాస్తులపై సత్వర చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఇప్పటి వరకు 19501 అర్జీలు రాగా, 18838 అర్జీలను పరిష్కరించడం జరిగిందని, ఇంకనూ 663 అర్జీలు పెండింగులో ఉన్నాయని తెలిపారు. ఈ రోజు(71) అర్జీలు రావడం జరిగిందని తెలిపారు. ఆయా శాఖల అధికారులు పెండింగులో ఉన్న అర్జీలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా దినపత్రికల్లో వస్తున్న వ్యతిరేక వార్తలకు రేజాయిన్డర్స్ వెంటనే పంపించాలని తెలిపారు. ఆదివారం రోజున లాంఛనంగా ప్రారంభించిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాల కార్యక్రమాన్ని విజయవంతం చేసినందులకు, 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినందులకు అధికారులకు, ఉద్యోగులకు కలెక్టర్ శు భాకాంక్షలు తెలిపారు.కొత్తగా రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను పరిశీలించాలని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు సంబంధించిన దరఖాస్తులను పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని అన్ని మండలాల, మున్సిపల్ లోని ప్రజాపాలన కేంద్రాల్లో నాలుగు పథకాలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పై వచ్చిన ఫిర్యాదులను పురస్కరించుకొని దరఖాస్తులను ఫిజికల్ గా పరిశీలించాలని తెలిపారు. ఒకే కుటుంబం లో రెండు, మూడు ఇండ్లు మంజూరు అయినట్లు పత్రికల్లో వచ్చిన వార్తల(ఇతర జిల్లాల్లో) ఆధారంగా పంచాయతీ కార్యదర్శులు మరొకసారి లబ్ధిదారుల ఇండ్లు పరిశీలించాలని తెలిపారు.ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ రంగనాథ్ రావు, జడ్పీ సీఈవో చందర్, పలు శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



# దాంపత్య జీవనానికి శివపార్వతులె ఆదర్శం అర్బన్ ఎమ్మెల్యే..







నిజామాబాద్ (తెలంగాణ పత్రిక జనవరి 27నిజామాబాద్ భక్త బృందం కమిటీ ఆధ్వర్యంలో వినాయక నగర్ బస్వ గార్డెన్లో గత ఏడు రోజులుగా బ్రహ్మ శ్రీ ఫణతుల మేఘరాజ్ శర్మ చే శ్రీ శివ పురాణ ప్రవచనము నిర్వహించడం జరుగుతుంది నేడు చివరి రోజు శివపార్వాతుల కళ్యాణనికి వేల సంఖ్యలో హాజరైన భక్తుల నడుమ అంగరంగ వైభోవంగా కల్యాణమహోత్సవం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ హాజరై ప్రత్యేక పూజ,కళ్యాణం, హారతి కార్యక్రమాలలో పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు హిందూ ధర్మంలో జరిగే పెళ్ళి, కన్యధానం, దాంపత్యం యొక్క గొప్పతనం వల్లే ప్రచాత్య దేశాలకు మన సంస్కృతి, సంప్రదాయాలు ఆదర్శంగా నిలుస్తున్నాయి అన్నారు.ఆదర్శ దంపతులైన శివపార్వతులు దాంపత్యం జీవనం సాగించే అందరికి ఆదర్శం అన్నారు, మహాశివుడు పార్వతి దేవిని గౌరవించి అర్ధ శరీరభాగాన్ని ఇచ్చి అర్ధనారీశ్వరుడిగా మారి సమస్త మానవాళికి స్త్రీగా భార్యను ఎలా గౌరవించలో గొప్ప సందేశాన్ని ఇచ్చారన్నారు.సనాతన ధర్మ రక్షణకు కంకణ బద్దులై హిందూ జాతిని జాగృతం చేయడంలో ఇందూర్ భక్త బృందం వారు నిర్వహిస్తున్న కార్యక్రమాలను అభినందించారు.అనంతరం భక్తులకు నిర్వహించిన మహా అన్నదానం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆగమయ్య గురుస్వామి, చెన్న గంగరత్నం, పార్శి రాజు, ఎంసాని రవి, లఖిశెట్టి శ్రీనివాస్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్ లక్ష డప్పులు వెయ్యి గొంతులు

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 27. తెలంగాణ వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులకు మరియు జిల్లా నాయకులకు మండల గ్రామస్థాయి నాయకులకు కార్యకర్తలకు ఫిబ్రవరి 7 వా తేదీన ఆరోగ్యశ్రీ ప్రధాత వికలాంగుల ఆత్మబంధువు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మందకృష్ణ మాదిగ తలపెట్టిన లక్ష డప్పులు వెయ్యి గొంతులు కార్యక్రమానికి గ్రామస్థాయి నుంచి వికలాంగుల హక్కుల పోరాట సమితి మాదిగలను ఐక్యం చేస్తూ అలాగే మన వికలాంగులను కూడా ఐక్యం చేస్తూ లక్షలాదిగా ప్రతి ఒక్కరూ డప్పు తీసుకొని హైదరాబాద్ తరలిరావాలని మరియు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వికలాంగుల హక్కుల పోరాట సమితి ఎమ్మార్పీఎస్ నాయకత్వానికి పూర్తిగా మద్దతుగా ఉంటుందని వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షురాలు



సుజాత సూర్య వంశీ తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ ని కలిసిన ములుగు జిల్లా నాయకులు భూక్య జంపన్న...

ఏటూరునాగారం(ములుగు) జనవరి27 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:హైదరాబాదులోని నంది నగర్ లో మాజీ మంత్రివర్యులు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని బిఆర్ఎస్ ములుగు జిల్లా నాయకుడు భూక్య జంపన్న తన రాజకీయ గురువు అయినటువంటి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తో కలిసి పుష్పగుచ్ఛమ్ అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ జంపన్న మీరు చేసే సేవా కార్యక్రమాలు బాగున్నాయని హర్షం వ్యక్తం చేశారు. రాబోవు రోజుల్లో ములుగు జిల్లాలో బి ఆర్ ఎస్ పిలుపునిచ్చే ప్రతి కార్యక్రమంలో చురుకుగా పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు..జంపన్న తో పాటు గుండారపు రాజు గంగపుత్ర , బాధవత్ రాజ్ కుమార్,విక్రమ్ యాదవ్ , అన్నారపు నాగార్జున , ములుగు రాజన్న , వేణుగోపాల్ , శ్రీనివాస్ రెడ్డి , తదితరులు



హాజరయ్యారు.

## మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేకాధికారిగా కలెక్టర్ బాధ్యతల స్వీకరణ..

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 27:నిజామాబాద్ నగర పాలక సంస్థ ప్రత్యేకాధికారిగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. పాలకవర్గం పదవీకాలం పూర్తి కావడంతో కలెక్టర్?ను ప్రత్యేకాధికారిగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు కలెక్టర్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఇతర అధికారులు కలెక్టర్?కు పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు.



## పద్మశ్రీ అవార్డు గ్రహీత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ





### - ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా పాలాభిషేకం

సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక జనవరి 27ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల సుదీర్ఘ ప్రజా పోరాటంలో ఎన్నో విజయాలు సొంతము చేసుకున్న మందకృష్ణ మాదిగను కేంద్ర ప్రభుత్వం గుర్తించి 76వ గణతంత్ర దినోత్సవం రోజున పద్మశ్రీ అవార్డు ప్రకటించిన ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలో మండల అధ్యక్షులు మేరేగా మట్టపల్లి మాదిగ ఆధ్వర్యంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికిముఖ్యఅతిథిగా సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాసు గోపి మాదిగ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూమందకృష్ణ మాదిగ కు కేంద్ర ప్రభుత్వం గుర్తించి పద్మభూషణ్ అవార్డు ఇవ్వటం హర్షించదగ్గ విషయమని, ఒక్క మాదిగ జాతికే కాకుండాదేశ ప్రజల కోసం ఎన్నో పోరాటాలు పోరాడిన యోధుడు మంద కృష్ణ అన్న అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంజేఎఫ్ సంయుక్త కార్యదర్శికొమ్ము మహేష్ మాదిగ, నియోజకవర్గ ఎం జె ఎఫ్ అధ్యక్షులు బయ్యారపు రవీందర్ మాదిగ, కళాకారుల మండల నందిగామ గోపి మాదిగ,మండల అధికార ప్రతినిధివిజయ్ మాదిగ,మండల సహాయకార్యదర్శి విజయ్ కుమార్,మండల నాయకుడు తెల్ల విజయ్ మాదిగ,రెడపంగు రాము కస్తాల రవీందర్ శశి,యాకూబ్,లక్కీ,వంశీ, గోపి మోజెస్ తిమోతి నవీన్ మనోజ్ తదితరులు యువకులు పాల్గొన్నారు.

## జిల్లా ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్ష ఎన్నిక



సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక జనవరి 27 సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని వాసవి భవన్ లో సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మా శెట్టి అనంత రాములు ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్ష పదవికి ఎన్నికకు జిల్లా ఎలక్షన్ ఆఫీసర్ గా వనమా వెంకటేశ్వర్లు, లక్ష్మీ శెట్టి శ్రీనివాసులు వ్యవహరించగా సూర్యాపేట జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలలోని ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు. సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం వాయిల సింగారం కు చెందిన వెంపటి వెంకటేశ్వర్లు సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. ఒక్కరే నామినేషన్ వేయడంతో వెంపటి వెంకటేశ్వర్లు



సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికవ్వనున్నారు ఈ సందర్భంగా ఆయనకు పలువురు ఆర్య వైశ్యలు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఫిబ్రవరి రెండో తారీఖున అధ్యక్ష బాధ్యతలు చేపట్టే అవకాశాలు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనా రవి, నాగేశ్వరరావు,శ్రీనివాస్ ,శ్రీను,మురళీ, తదితరులు పాల్గోన్నారు

## తెలంగాణ గిరిజన ఉపాధ్యాయుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి జనవరి 27 తెలంగాణ గిరిజన ఉపాధ్యాయుల సంఘం 2025 వ సంవత్సరం నూతన జిల్లా క్యాడర్ క్యాలెండర్లను ఆదివారం మండల విద్యాశాఖ కార్యాలయంలో మండల విద్యాధికారి వెంకటాచారి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బానోతు వెంకట్రామ్ నాయక్, మండల అధ్యక్షులు బానోతు రామకృష్ణ నాయక్, ప్రధాన కార్యదర్శి మంజునాథ్ నాయక్, బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు .



## కంది పంట కొనుగోలుకు జిల్లాలో 8 కేంద్రాల ఏర్పాటు

### - జిల్లా మార్కెడ్ మేనేజర్ డి మహేష్ కుమార్

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 27.జిల్లాలో కందులను కొనుగోలు చేయడానికి 8 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా మార్కెడ్ మేనేజర్ డి మహేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. కామారెడ్డి జిల్లాలో 56189 ఎకరాలలో కంది పంట వేయడం జరిగిందనీ, దీనికి గాను ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మార్కెడ్ తరపున రైతులకు మద్దతు ధర క్వింటాల్ కు రూ. 7550 , లభించడం కోసం (8) కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని జిల్లా స్థాయి కొనుగోలు కమిటీ నిర్ణయం తీసుకోవడం జరిగిందనే ప్రకటనలో పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల వివరాలు మద్నూర్, జుక్కల్, పిట్లం, బిచ్కుంద, తాడ్వాయి, బోర్లామ్, గాంధారి, పద్మాజివాడీ తదితరచోట్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు అయినా ప్రకటనలు పేర్కొన్నారు. కావున రైతులు గమనించి తమ పంటను 12 శాతం తేమ ఉండేటట్లు ఎండబెట్టి కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రభుత్వ మద్దతు ధర పొందగలరురాణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## గుర్తు తెలియని మృత దేహం లభ్యం

గంగాధర జనవరి 27 (తెలంగాణ పత్రిక) : గంగాధర మండలం కురిక్యాల గ్రామ శివారు వరద కాలువ దగ్గర సోమవారం అనుమానాస్పద స్థితిలో గుర్తు తెలియని ఆడ మనిషి మృత దేహం లభ్యమైంది. ఈ మృత దేహం దాదాపు 25 నుంచి 30 సంవత్సరాలు ఉంటుంది ఆని తెలిపారు. ఇట్టి మృతదేహాన్ని గుర్తు పట్టిన వారు ఈ క్రింది నంబర్లకు తెలియజేయవల్సింద గా గంగాధర ఎస్సై తెలిపారు.ఎస్ఐ గంగాధర,8712670768 గంగాధర పోలీస్ స్టేషన్ 8331940542



## ఘనంగా గ్రీన్ డే వేడుకలు...



జగిత్యాల జనవరి 27(తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి):రాయికల్ పట్టణంలోని విశ్వశాంతి పాఠశాలలో "గ్రీన్ డే" అనే ఆనందకరమైన మరియు సందేశాత్మక నిర్వహించారు . ఈ కార్యక్రమంలో పిల్లలందరూ గ్రీన్ డ్రెస్ ధరించి చూపరులను ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మచ్చ గంగాధర్ మాట్లాడుతూ పిల్లలలో పర్యావరణ స్పృహను పెంపొందించడం మరియు వారిలో బాధ్యతాయుత భావాన్ని కలిగించడం. ఆకర్షణీయమైన కార్యకలాపాలు మరియు ఇంటరాక్టివ్ సెషన్‌ల ద్వారా చిన్న అభ్యాసకులు పర్యావరణ పరిరక్షణ యొక్క ప్రాముఖ్యతను మరియు వారి దైనందిన జీవితంలో పర్యావరణ అనుకూల పద్ధతులను అవలంబించడం యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడానికి ఒక ప్రయాణాన్ని ప్రారంభించారు. విత్తనాలు విత్తడం – ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంతో కొన్ని రోజుల క్రితం ప్రతి బిడ్డకు కుండలలో విత్తనాలు విత్తడానికి అవకాశం కల్పించబడింది. వాటిపై పెరిగే చిన్నచిన్న రెమ్మలను చూసి ఉత్సాహ పడ్డారు . పిల్లలు పచ్చటి టీ షర్టులు ధరించి, పచ్చని అమెజాన్ అడవిలా కనిపించారు మరియు వారి టిఫిన్‌లలో ఆకుపచ్చ చిరుతిళ్లు తిన్నారు. కలరింగ్ సెషన్‌లో పిల్లలు క్యాప్సికమ్, పుచ్చకాయ, కప్ప, గ్రీన్ డైనోసార్ మరియు గొంగళి పురుగు చిత్రాలకు రంగులు వేశారు.గ్రీన్ డే వేడుకల్లో పిల్లలు ఆనందించడమే కాకుండా పర్యావరణంపై లోతైన అవగాహన మరియు ప్రశంసలను కూడా పెంచుకున్నారు. ప్రారంభ దశలో ఇటువంటి చొరవ పచ్చదనం మరియు అత్యంత స్థిరమైన భవిష్యత్తుకు దోహదపడే పర్యావరణ స్పృహ కలిగిన వ్యక్తుల తరాన్ని రూపొందించడంలో కీలకమైనది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మచ్చ లలిత, విద్యాన్వేష్ ,ఉపాధ్యాయులు మహేష్ ,రంజిత్, షారు ,సంజన, శృతి ,రజిత, హిందూజా ,శ్రీజ ,మనీషా, స్రవంతి ,అపర్ణ ,మమత తదితరులు పాల్గొన్నారు.

## పత్రికలు ప్రజా గొంతుకలు...



### - క్యాలెండర్ ఆవిష్కరణలో తాహశీల్దార్ మంగా


తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి జనవరి 27పత్రికలు ప్రజావంతికలు అని మఠంపల్లి తాసిల్దార్ మంగ అన్నారు. మఠంపల్లి మండల కేంద్రములో ఆదివారం ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ నూతన సంవత్సరం క్యాలెండర్ ను ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బానోతు పాండు నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోతు రవిందర్ నాయక్ ఆధ్వర్యంలో తహశీల్దార్ మంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తాహశీల్ధార్ మాట్లాడుతూ జర్నలిస్టు వృత్తిలో ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమైనదని ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పనిచేయాలని తహశీల్దార్ మంగా అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ జానీ పాషా, మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జయరాజు, డిసిసిబి డైరెక్టర్ కొమ్ము సైదులు, ఎంఆర్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భాస్కర్, మాజీ సర్పంచ్ కృపానందం, ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షుడు మల్లేష్, అడ్వకేట్ గోవిందు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# స్విస్ లో కూడా బురఖా బ్యాన్..!

స్విట్జర్లాండ్‌లో బహిరంగ ప్రదేశాల్లో బురఖా ధరించడంపై నిషేధం అమల్లోకి వచ్చింది. ప్రజలు తిరిగే ప్రైవేట్ భవనాల్లో కూడా బురఖా నిషేధించబడుతుంది. ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారికి 1,000 స్విస్ ఫ్రాంక్‌లు (రూ. 96,947) జరిమానా విధించబడుతుంది. ఈ నిర్ణయాన్ని ముస్లిం సంస్థలు, హక్కుల కార్యకర్తలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. 2021లో జరిగిన దేశవ్యాప్త ప్రజాభిప్రాయ సేకరణలో, 51 శాతం మంది బురఖా నిషేధానికి అనుకూలంగా ఓటు వేశారు. ఈ నిర్ణయాన్ని అక్కడి పార్లమెంట్ కూడా ఆమోదించింది. దాదాపు 8.85 మిలియన్ల జనాభా కలిగిన స్విట్జర్లాండ్‌లో, ముస్లింలు 5 శాతం ఉన్నారు. ఈ కొత్త చట్టం ప్రకారం, బహిరంగ ప్రదేశాల్లో ముఖాన్ని కప్పి ఉంచడం నిషేధించబడింది, ఈ నిబంధనను ఉల్లంఘిస్తే వెయ్యి స్విస్ ఫ్రాంక్‌ల (దాదాపు రూ. 96 వేలు) జరిమానా విధించబడుతుంది. స్విట్జర్లాండ్‌లో 2021 ప్రజాభిప్రాయ సేకరణలో ఆమోదించబడిన ఈ నిషేధాన్ని ముస్లిం సంస్థలు విమర్శించాయి. విశేషమేమిటంటే, 2009లో దేశంలో కొత్త మినార్ల నిర్మాణాన్ని నిషేధించిన గ్రూపునే బురఖాపై నిషేధం విధించింది.2021లో జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో స్విట్జర్లాండ్‌లో 51.21 శాతం మంది ప్రజలు ఈ నిషేధానికి మద్దతుగా ఓటు వేశారు. మితవాద స్విస్ పీపుల్స్ పార్టీ దేశంలో బురఖా నిషేధాన్ని ప్రతిపాదించింది, ఇది దేశ సాంస్కృతిక విలువలు, ప్రజా భద్రతను కాపాడుతుందని వాదించింది. దీని తరువాత, 2022 సంవత్సరంలో దేశ జాతీయ కౌన్సిల్ ఈ చట్టాన్ని ఆమోదించింది. దీని ప్రకారం, బహిరంగ ప్రదేశాలు, కార్యాలయాలు, దుకాణాలు, రెస్టారెంట్లలో మహిళలు తమ ముఖాలను పూర్తిగా కప్పి ఉంచడం నిషేధించబడింది.బురఖా నిషేధానికి సంబంధించి స్విస్ ప్రభుత్వం విమానాల్లో లేదా దౌత్య, కాన్సులర్ ప్రాంగణాల్లో బురఖా నిషేధం వర్తించదని స్పష్టం చేసింది. ఇది కాకుండా, మతపరమైన ప్రదేశాలు, ఇతర పవిత్ర ప్రదేశాలలో ఒక వ్యక్తి తన ముఖాన్ని కప్పుకోవడానికి కూడా అనుమతించబడతారు. ఆరోగ్యం, భద్రతా కారణాలు, సాంప్రదాయ ఆచారాలు లేదా వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఫేస్ కవర్లు అనుమతించబడతాయని ప్రభుత్వం తెలిపింది. కళాత్మక లేదా వినోద కారణాలతో పాటు ప్రకటనల ప్రయోజనాల కోసం వారికి ఈ ఆమోదం మంజూరు చేసింది.

## మెగాస్టార్ 'విశ్వంభర' సినిమాకు

# ఓటీటీ సమస్య..?




ప్రస్తుతం సినిమాలకు థియేట్రికల్ హక్కుల బిజినెస్‌తో సమానంగా జరుగుతుంది ఓటీటీ వ్యాపారం. ఓ సినిమా నిర్మాణంలో ఖర్చుపెట్టిన వ్యయంలో దాదాపు అరవై శాతం పైగా ఓటీటీ హక్కుల రూపంలో వస్తుందని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. అయితే ఇది ఆ సినిమాలో నటీనటులు, దర్శకుడు ఇతర అంశాలపై ఆధారపడి ఉంటుంది. చిన్న సినిమాల ఓటీటీ హక్కులు తీసుకోవడంలో కాస్త బెట్టు చేసినా ఓటీటీ సంస్థలు ముఖ్యంగా అగ్రతారలు నటించే సినిమాల హక్కులు కొనడంలో పోటీ పడుతుంటాయి. అయితే ఇప్పుడు అగ్రతారల విషయంలో కూడా హక్కులను కొనే ధర విషయంలో ఓటీటీ సంస్థలు అచితూచి అడుగులేస్తున్నాయట. ఇప్పుడు విశ్వంభర ఓటీటీ హక్కుల విషయంలో నిర్మాతలు కోట్ చేసిన అమౌంట్‌ను ఇవ్వడానికి ఓటీటీ సంస్థలు ఆలోచనలో పడ్డారని తెలుస్తోంది. మెగాస్టార్ చిరంజీవి హీరోగా వశిష్ట మల్లిడి దర్శకత్వంలో యూవీ క్రియేషన్స్ సంస్థ ఈ సినిమాను నిర్మిస్తోంది. సినిమా నిర్మాణ వ్యయం పెరగడంతో విశ్వంభర హక్కుల కోసం పోటీపడుతున్న ఓటీటీ సంస్థలకు నిర్మాతలు అత్యధిక అమౌంట్‌ను కోట్ చేశారు. అయితే నిర్మాతలు ఆశిస్తున్న దానిలో సగం ధరకే ఓటీటీ సంస్థలు విశ్వంభర హక్కులు తీసుకోవడా నికి మొగ్గు చూపు తున్నారని సమాచారం.



## మోడ్రన్ ట్రెండీ లుక్‌లో.. కృతి శెట్టి

కృతి శెట్టి దక్షిణ భారత చిత్ర పరిశ్రమలో ప్రముఖ నటి. నాని, నాగార్జున, నాగ చైతన్య వంటి ప్రముఖులతో కలిసి పని చేసింది. ఆమె బలమైన ప్రదర్శనలకు ప్రసిద్ధి చెందిన కృతి తన ఫ్యాషన్ ఎంపికల కోసం కూడా దృష్టిని ఆకర్షిస్తుంది. ఇటీవల, ఆమె తన ప్రత్యేకమైన శైలిని ప్రదర్శిస్తూ తన మోడ్రన్ మరియు ట్రెండీ లుక్‌లతో వార్తల్లో నిలిచింది.
ఆమె రాబోయే చిత్రం 'వా వాతియారే' అభిమానులలో ఉత్కంఠను రేకెత్తిస్తోంది. నలన్ కుమారసామి దర్శకత్వం వహించిన ఈ భారతీయ తమిళ-భాష యాక్షన్ కామెడీలో కార్తీతో పాటు కృతి ప్రధాన పాత్రలో నటించారు. ఈ చిత్రం హాస్యం మరియు యాక్షన్‌ను మిళితం చేస్తుంది, ఆమె కెరీర్ చుట్టూ ఉన్న అంచనాలను పెంచుతుంది.

# రాశీ ఖన్నా దుమారం



టాలీవుడ్ టు బాలీవుడ్ రాశీఖన్నా జర్నీ గురించి తెలిసినదే. ఇక్కడ అడపాదడపా అవకాశాలు అందుకుంటున్న రాశీ ఇటీవల హిందీ చిత్రసీమపైనా గురి పెట్టింది. అక్కడ షాహిద్ లాంటి స్టార్ సరసన నటించింది. పెద్ద తెర, ఓటీటీ రెండు చోట్లా అవకాశాలు అందుకుంటూ కెరీర్ ని బ్యాలెన్స్ చేస్తోంది. మరోవైపు తమిళంలోను ఈ బ్యూటీ నటిస్తోంది. హిందీలో వరుసగా ప్రయోగాలు చేస్తోంది ఈ బ్యూటీ. ప్రస్తుతం ట్వల్త్ ఫెయిల్ నటుడు విక్రాంత్ మాస్సేతో కలిసి మరో ప్రయోగాత్మక చిత్రంలో నటిస్తోంది. ఇది నిజ ఘటనల ఆధారంగా రూపొందుతోంది.గుజరాత్ అల్లర్లు, గోద్రాలో సబర్మతి ట్రెయిన్ దహనం నేపథ్యంలో రూపొందుతున్న సబర్మతి రిపోర్ట్ తన కెరీర్ లో పెద్ద మలుపునిస్తుందని రాశీ భావిస్తోంది. గోద్రా సంఘటన, గుజరాత్ అల్లర్ల ఆధారంగా ఈ చిత్రం తెరకెక్కుతోంది. గతంలో ౹్రూా ఆఫీసర్ మనోజ్ శర్మగా నటించిన విక్రాంత్ మాస్సే ది సబర్మతి రిపోర్ట్‌లో హిందీ జర్నలిస్ట్‌గా నటిస్తున్నాడు. విక్రాంత్- రాశితో పాటు, జవాన్ నటుడు రిద్ధి డోగ్రా కూడా ఈ చిత్రంలో ఒక ముఖ్యమైన పాత్రలో కనిపించబోతున్నారు. లండన్ లో రాశీ రియల్ క్వీన్ ని తలపిస్తోందంటూ అభిమానులు ఈ లుక్ కి కాంప్లిమెంట్లు ఇస్తున్నారు.



## ఫ్యాషన్ బ్రిలియెన్స్‌తో

# ప్రగ్యా జైస్వాల్

నటి ప్రగ్యా జైస్వాల్ చలనచిత్ర పరిశ్రమలో తనదైన ముద్ర వేస్తోంది మరియు ఆమె స్టైల్ సెన్స్ ఆమెకు పెరుగుతున్న కీర్తిని జోడిస్తుంది. ప్రతి ప్రదర్శనతో, ఆమె తన ప్రతిభను నటనలోనే కాకుండా ఫ్యాషన్‌లో కూడా ప్రదర్శిస్తుంది. ఆమె ఇటీవలి ఫోటోలు ఆమె బోల్డ్ మరియు సొగసైన ఎంపికలను చూపుతాయి, సాంప్రదాయ మరియు ఆధునిక శైలులను మిళితం చేయడంలో నైపుణ్యాన్ని ప్రదర్శిస్తాయి. వర్క్ ఫ్రంట్‌లో, ప్రగ్యా అద్భుతమైన ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉంది. ఆమె ఇటీవల ముదస్సర్ అజీజ్ దర్శకత్వం వహించిన "ఖేల్ ఖేల్ మే" చిత్రంలో నైనా తన్వర్ పాత్రను పోషించింది. ఈ చిత్రంలో అక్షయ్ కుమార్, అమ్మీ విర్క్ మరియు వాణి కపూర్ వంటి ప్రముఖ నటీనటులు నటిస్తున్నారు.

## పింక్ బ్యూటీలో శామా మెరుపు మురిపం..

బాలీవుడ్ హాట్ బ్యూటీ శామా సికిందర్ ఇన్‌స్టా యాక్టివిటీ గురించి చెప్పాల్సిన పనిలేదు. నిత్యం డిజైనర్ దుస్తుల్లో శామా సెగలు నెట్టింట చర్చకొస్తుంటాయి. ఎలివేషన్ లో తనదైన మార్క్ తప్పనిసరి ఎన్నోసార్లు ప్రూవ్ చేసింది. హీటెక్కించే ఘాటు ఫోజులతోకుర్రకారుని అలరించడం అమ్మడి ప్రత్యేకత. డిజైనర్ దుస్తులేసినా.. సంప్రదాయ దుస్తులైనా షామా అందానికి కుర్రాళ్లంతా ఫిదా అవ్వాల్సిందే. మార్కెట్ లో పోటీని తట్టుకుని నిలవాలంటే? ఆ మాత్రం తప్పదంటూ ముందుకు సాగిపోతుంది. సినిమా ఛాన్సులు తగ్గినా ఇంకా మీడియాలో ఫాంలో కనిపిస్తుందంటే? కారణం ఈ రకమైన ఎలి వేషన్లు అనడంలో ఎలాంటి సందేహం లేదు. తాజాగా అమ్మడు గులాబీ వర్ణం టైట్ ఫిట్ దుస్తుల్లో సెగలు పుట్టిస్తోన్న వైనానికి ఫిదా అవ్వాల్సిందే. పింక్ దుస్తులపై మ్యాచింగ్ యాక్సరసీస్..అమ్మడి అలంకరణ ప్రతీది శామిని మరింత అందంగా తీర్చిదిద్దాయి. ప్రస్తుతం ఈ ఫోటో అంతర్జాలంలో వైరల్ గా మారింది. ఈ ఫోటో పై ఇంట్రెస్టింగ్ కామెంట్ కూడా వదిలింది. మీరు నన్ను చూస్తున్నారా? లేదా? నేనుమీ ద్వారా చూస్తున్నానా! అ ంట చమత్కరించింది. మరి ఎవరు ఎవరి ద్వారా చూస్తున్నారా? కు ర్రాళ్లంతా కామెంట్ బాక్స్‌లో చెప్పాల్సిన సమయం వచ్చే సింది. ఎ లాంటి కామెంట్లు వస్తాయో చూద్దాం. కానీ శామా అందానికి కుర్రాళ్లం తా ఫిదా అవుతున్నారు. తమదైన శైలిలో ప్రపోజల్స్ గుప్పిస్తున్నారు. ఇక షామా కెరీర్ సంగతి చూస్తే ప్రేమ్ అగాన్ సినిమాతో బాలీవుడ్ లోఎంట్రీ ఇచ్చింది.ఆతర్వాత -మన్..ది డెడ్లీ పార్ట్..బస్తీ..దూమ్ ధడా కా..కాంట్రాక్ట్ ..సెక్సాహోలిక్ లాంటి సినిమాల్లో నటించింది.





## ఇప్పుడు బాలీవుడ్ పై

# కీర్తి సురేష్ ఫోకస్

తెలుగులో నేను శైలజతో హీరోయిన్ గా పరిచయమైన ఈ భామ.. తొలి తోనే ప్రేక్షకులకు దగ్గరయింది. ఆతర్వాత వరుసగా తెలుగులో అవకాశాలు అందుకుంది. బ్యాక్ టు బ్యాక్ కుర్రహీరోల సరసన లు చేసింది. తెలుగులో తక్కువ సమయంలో క్రేజ్ తెచ్చుకున్న భామల్లో కీర్తిసురేష్ ఒకరు. కీర్తి సురేష్..తెలుగు, తమిళం భాషలలో వరుస లు చేస్తూ బిజీగా ఉన్న ఈ ముద్దుగుమ్మ.. ఇప్పుడు బాలీవుడ్ పై ఫోకస్ పెట్టింది. హిందీలో బ్యాక్ టూ బ్యాక్ ఆఫర్స్ అందుకుంటుంది. తెలుగులో నేను శైలజ తో హీరోయిన్ గా పరిచయమైన ఈ భామ.. తొలి తోనే ప్రేక్షకులకు దగ్గరయింది. ఆతర్వాత వరుసగా తెలుగులో అవకాశాలు అందుకుంది.
బ్యాక్ టు బ్యాక్ కుర్రహీరోల సరసన లు చేసింది. అలాగే మహానటి తో తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరయింది. అలాగే ఇప్పుడు స్టార్ హీరోల ల్లోనూ నటిస్తుంది. తెలుగు, తమిళ్ తో పాటు హిందీలోనూ చేస్తోంది. ఇప్పటివరకు హిందీలో ఆమె నటించిన ఫస్ట్ మూవీ విడుదల కాలేదు. కానీ ఇప్పటికే అక్కడ అవకాశాలు దక్కించుకున్నట్లు టాక్ వినిపిస్తుంది.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

# సిపిఎం జిల్లా రాజకీయ పరిస్థితులు పార్టీ కార్యక్రమాల గురించి వివరించిన జిల్లా కార్యదర్శి




**- రాష్ట్ర మహాసభల వేదిక పై మాట్లాడుతున్న కామారెడ్డి జిల్లా కార్యదర్శి కే చంద్రశేఖర్**

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 27. తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సిపిఎం మహాసభలు సంగారెడ్డి లో మూడవ రోజు జరుగుతున్న సభలో కామారెడ్డి జిల్లా రాజకీయ పరిస్థితులు, పార్టీ కార్యక్రమాల గురించి ప్రతినిధుల అభిప్రాయాన్ని మహాసభకు జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ వివరించచరు. ఆ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో గతం కంటే ప్రజాసంఘాల ఉద్యమంపెరిగిందని, జిల్లాలో పోడు భూములు ఇండ్ల స్థలాలు పోరాటాలు ప్రజా సంఘం ఆధ్వర్యంలో విజయాలు సాధించమన్నారు. కామారెడ్డి జిల్లాలో బలమైన ఉద్యమం నిర్మించాల్సిన అవసరం ఉందని, కామారెడ్డి జిల్లాలో వేల ఎకరాలఆసైండ్ భూమి అన్యాక్రాంతమైందని ఇంకా జిల్లాలో రైతులు, కార్మికులు, కర్షకుల సమస్యలపై ప్రధానంగా జిల్లాలో బీడీ పరిశ్రమలో దోపిడీ చేస్తున్న బీడీ కంపెనీ ఈ దేశాయితో పాటు అన్ని కంపెనీల పై రాజీలేని పోరాటాలను రూపకల్పన చేసుకుంటామన్నారు. ఈ సభలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వెంకట్ గౌడ్, కొత్త నరసింహులు పాల్గొన్నారు.

## కొడిమ్యాల మండలం తహసిల్దార్ కు వినతి పత్రం ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్



కొడిమ్యాల జనవరి 27. తెలంగాణ పత్రిక. కొడిమ్యాల మండల కేంద్రంలో తెలంగాణ స్టేట్ ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మండల తాసిల్దార్ కు కార్యాలయంలో వినతి పత్రం అందించారు. కేంద్ర ప్రభుత్వం సి పి ఎస్. కు బదులుగా ప్రవేశపెట్టిన యునైటెడ్ పెన్షన్ స్కీమ్ యు పి ఎస్. ( గెజిట్ విడుదల చేసింది)వ్యతిరేకిస్తూ ఈ రోజున భోజన విరామ సమయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యుపిఎస్ యు పి ఎస్. లో చేరొద్దని, ప్రభుత్వం మేనిఫెస్టో లో పెట్టిన విధంగా ఓల్డ్ పెన్షన్ స్కీమ్ ఓ పి ఎస్.ఇవ్వాలని ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ కొడిమ్యాల మండల శాఖ అధ్యక్షులు ముల్క శ్రీనివాస్ మండల ప్రధాన కార్యదర్శి తైదల అంజయ్య, బూట్ల రాజామల్లయ్య జిల్లా కౌన్సిలర్ మల్లారపు రాజయ్య హాజరై వినతి పత్రం కొడిమ్యాల మండలం తహసిల్దార్ కు ఇవ్వడం జరిగింది.

## తొలి విడతలో మండలానికి ఓ గ్రామంలో రైతు భరోసా



**- రైతు భరోసా నగదు జమ కొనసాగుతోందన్న మంత్రి**
**- 4,41,911 మంది రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు జమ చేసినట్లు వెల్లడి**
**- రూ.530 కోట్లు జమ చేశామన్న మంత్రి**

రైతు భరోసా నగదు జమ కొనసాగుతోందని, తొలి విడతలో మండలానికి ఒక గ్రామంలో రైతు భరోసా సొమ్మును విడుదల చేస్తున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు. ఈరోజు ఆయన రైతు భరోసా నిధుల విడుదలపై మాట్లాడారు. అర్హులందరికీ రైతు భరోసా ఇస్తామని హామీ ఇచ్చారు రాష్ట్రవ్యాప్తంగా 4,41,911 మంది రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు జమ చేసినట్లు చెప్పారు. మొత్తం 577 మండలాల్లోని 9,48,333 ఎకరాలకు రైతు భరోసా డబ్బులు వేశామని, ఈ మొత్తం రూ.530 కోట్లు అని వెల్లడించారు. రైతు భరోసా సొమ్మును బ్యాంకులో నుంచి తీసుకోవచ్చని చెప్పారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి...

**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**



ఏటూరునాగారం(ములుగు) జనవరి27 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:పెండింగ్ లో ఉన్న ప్రజావాణి అర్జీలను వచ్చే వారంలోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 38 మంది తమ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకున్నారు. అట్టి అర్జీలను సత్వరమే పరిష్కారం చేయాలని సంబంధిత అధికారులను అయన ఆదేశించారు.ఈ రోజు ప్రజావాణి కార్యక్రమంలో 38 దరఖాస్తులురాగాఅత్యధికంగా భూ సమస్యలు 08 గృహ నిర్మాణ శాఖకు 07, పెన్షన్ 01, ఉపాధి కల్పనకు 02 ఇతర శాఖలకు సంబంధించినవి 20 దరఖాస్తులు అందాయని పేర్కొన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూజిల్లాలో ప్రతిష్టాత్మక నాలుగు పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, మరియు నూతన రేషన్ కార్డులు జారీ ప్రక్రియ విజయవంతంగా అమలు చేయడంలో భాగస్వాములైన గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఉన్న ప్రభుత్వ యంత్రాంగం సేవలనుఅభినందనీయమన్నారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న పథకాలకు లబ్ధిదారుల ఎంపికకై ఈ నెల 16 నుండి 20 వ తేదీ వరకు క్షేత్రస్థాయి విచారణ, 21 నుండి 24 వరకు గ్రామసభలు నిర్వహణలో ప్రజల సహకారం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడంలో ప్రభుత్వ ఆశయం మేరకు ప్రతి ఒక్కరి ఉద్యోగి కృషిప్రశంసనీయమని, భవిష్యత్తులో కూడా ఇలాంటి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన పేదలకు అందించడంలో స్ఫూర్తితో పనిచేయాలని ఆయన సూచించారు. సంక్షేమ కార్యక్రమాలకు లబ్ధిదారుల ఎంపిక నిరంతరం ప్రక్రియ అని, అర్హులైన ప్రతి ఒక్కరికి అందచేయుటలో ఒక టీముగా ప్రతి ఒక్కరు ఐకమత్యంతో వ్యవహరించాలని పేర్కొన్నారు. ఉద్యోగి సేవాకాలంలో పేదలకు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందించడంలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ప్రజల మన్ననలు పొందాలని, అదే ప్రతి ఉద్యోగికి ఆశీర్వాదమని తెలిపారు.ఫిబ్రవరి 12 నుండి 15 వరకు జరిగే శ్రీ సమ్మక్క సారలమ్మ చిన్న జాతరకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేసి జాతర విజయవంతం చేయడానికి కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్డీఓ వెంకటేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# అవినీతి అక్రమాలపై,పోరాటం చేస్తున్న పత్రిక అక్షిత జాతీయ తెలుగు దినపత్రిక

**- హుజుర్ నగర్ మున్సిపల్ మాజీ చైర్మన్,మాజీ వైస్ చైర్మన్**

సూర్యాపేట జిల్లా తెలంగాణ పత్రిక జనవరి 27 సూర్యాపేట జిల్లా హుజుర్ నగర్ కేంద్రంలో కౌడన్య ఫంక్షన్ హాల్ లో 2025 అక్షిత జాతీయ దినపత్రిక నూతన క్యాలెండర్ ను మున్సిపల్ మాజీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సంపత్ రెడ్డి చేతుల మీదగా ఆవిష్కరించడం జరిగింది. వారు మాట్లాడుతూ అవినీతి, అక్రమాలపై పోరాటం చేస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్న పత్రిక అక్షిత జాతీయ దినపత్రిక అని అన్నారు.ప్రజలకు ప్రభుత్వాలకు వారధిగా మీడియా ఉండాలని వారు సూచించారు. అవినీతి అక్రమాలను ఎండగట్టే విధంగా మీడియా ముందుంటుందని, ప్రజాస్వామ్యాన్ని అమలుపరిచే విధంగా మీడియా నాలుగో స్తంభంగా ఉంటుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అక్షిత జాతీయ తెలుగు దినపత్రిక నియోజకవర్గ స్టాఫ్ రిపోర్టర్ మహేష్,టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రెడపంగు రాము ,దగ్గుపాటి బాబురావు, కస్తాల సైదులు, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కస్తాల రవీందర్ ,చింతలపాలెం



కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు కోడిమెల లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అబ్దుల్ రజాక్ బాబా, గొట్టేముక్కల రాములు,కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పిల్లి శివ, దగ్గుపాటి రమేష్, పగిడి నాగేంద్రబాబు ,ఓర్స్ వెంకన్న, తోట ఉపేందర్ ,కలం సంపత్, పట్టేటి శ్రీకాంత్, డాక్టర్ సిద్ధు, ఉండేటి కిషోర్, మాదాసు గోపి,బొల్లెద్దు అరుణ్, కామల్ల రాజా, బండి భాస్కర్, ఉదారి రంజిత్, , బొల్లెద్దు అంబేద్కర్, బొప్పని రాజు,కోల్లపూడి ప్రవీణ్, మంద గురు స్వామి, బాబురావు, మేరుగా మట్టపల్లి తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియమాలను పాటిద్దాం.. రోడ్డు ప్రమాదాలను నివారిద్దాం

**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 27 )ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించి రోడ్డు ప్రమాదాలను నివారించాలని జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ ఐపీఎస్ కోరారు.ఈనెల 1వ తేదీ నుండి 31వ తేదీ వరకు జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా "జె.ఎస్.రాములు ఫౌండేషన్" స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన వాల్ పోస్టర్ ను సోమవారం రోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల నివారణ మన అందరి బాధ్యత అన్నారు. సమిష్టి కృషితోనే ప్రమాదాలను నివారించ వచ్చున్నారు ప్రతి ఒక్కరూ హెల్మెట్ కచ్చితంగా ధరించాలని, మద్యం సేవించి,అధిక వేగంతో వాహనాలు నడపరాదని, వాహనదారులు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని, రోడ్డు ప్రమాదాల వల్ల జరిగే నష్టాల గురించి అవగాహన కలిగి ఉండాలని ఎస్పీ అన్నారు. వనపర్తి జిల్లాలోని అన్ని పెట్రోల్ బంకులు మరియు జాతీయ రహదారి నందు గల హొటల్లు, వివిధ దుకాణ సముదాయాల యందు ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల నందు ఈ పోస్టర్ల ద్వారా విస్తృతంగా ప్రజలకు అవగాహన కల్పిస్తామని స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు తెలిపారు. ఈ



కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్, వనపర్తి ట్రాఫిక్ ఎస్సై .సురేందర్, నిర్వాహకులు జె.సతీష్ రాజు, మహిమరాజు,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి పిర్యాదిదారుల నుండి 06 ఫిర్యాదులు స్వీకరణ

**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్**




ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 27 నేడు వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధ ఐపిఎస్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలుసూచనలు చేయడమైనది. సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 06 మంది ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్సైలకు మరియు సిఐలకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది.ప్రజలు నిర్భయంగా,మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్పీ తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కరిస్తున్నామని తెలియజేశారు.నేడు ప్రజావాణిలో మొత్తం 06 ఫిర్యాదులు,05,భూ ఫిర్యాదులు 01, పరస్పర గొడవలు ఫిర్యాదులు వున్నాయి.డి 06 ఫిర్యాదులు స్వీకరణ

## ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు మార్గదర్శకాలు జారీ చేసిన ఏపీ ప్రభుత్వం

'అందరికీ ఇళ్లు' పథకంలో భాగంగా పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చే అంశంపై ఏపీ ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది. రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నేడు ఉత్తర్వులు జారీ చేశారు. అందరికీ ఇళ్లు పథకంలో భాగంగా గ్రామాల్లోని పేదలకు 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లోని పేదలకు 2 సెంట్లు స్థలం ఇవ్వనున్నారు. ఇళ్ల స్థలాలకు ప్రభుత్వం కన్వేయన్స్ డీడ్ ఇస్తుందని ఉత్తర్వుల్లో తెలిపారు. పదేళ్ల కాల పరిమితితో ఫ్రీ హోల్డ్ హక్కులు కల్పించేలా కన్వేయన్స్ డీడ్ ఇవ్వనున్నట్టు వివరించారు. జీవితకాలంలో ఒకసారే ఉచిత ఇంటిపట్టా ఇచ్చేలా విధివిధానాలకు రూపకల్పన చేశారు. ఇంటిపట్టా ఇచ్చిన రెండేళ్ల లోగా నిర్మాణం చేపట్టాల్సి ఉంటుందని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకే ఉచిత ఇంటిస్థలం కేటాయిస్తారని పేర్కొన్నారు.

## పురపాలికలకు ప్రత్యేక అధికారిగా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్




ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 27 జిల్లాలోని ఐదు పురపాలికలకు ప్రత్యేక అధికారిగా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ బాధ్యతలు స్వీకరించారు. జనవరి 26 ఆదివారంతో రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల చైర్మన్ లు, కౌన్సిలర్ ల పదవీకాలం పూర్తి కావడం తో సోమవారం నుండి మున్సిపాలిటీలలో కూడా ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభం అయింది. ఈ క్రమంలోనే వనపర్తి జిల్లాలోని వనపర్తి, పెబ్బేరు, కొత్తకోట, ఆత్మకూరు, అమరచింత మున్సిపాలిటీలకు ప్రత్యేక అధికారిగా సోమవారం వనపర్తి పురపాలక కార్యాలయంలో అదనపు కలెక్టర్ బాధ్యలు చేపట్టారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన:ఏఈ ప్రదీప్



మెట్రో న్యూస్,(జనవరి 27) గరిడేపల్లి :సీసీ రోడ్డు నిర్మాణ పనులఏఈ ప్రదీప్ పరిశీలించారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో నిధులతో సోమవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కుతుబు షాపురం నుంచి వెలిదండ గ్రామాల డబుల్ రోడ్డులో భాగంగా సీసీ రోడ్డు నిర్మాణ నాణ్యతన ఏఈ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ మేకల నాగేశ్వరావు,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు చెనగాని సాంబయ్య,మండల కార్యదర్శి కందుల వెంకటేశ్వర్లు,సర్పంచ్ కోటయ్య, వీసాల వెంకటేశ్వర్లు,చెనగని రాములు,సిపిఎం మండల కార్యదర్శి యానాల సోమయ్య,గుండు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## టిపిఈటిఎఫ్ మండల అధ్యక్షునిగా లక్ష్మీనారాయణ ఎన్నిక



గరిడేపల్లి,జనవరి 27(తెలంగాణ పత్రిక) :తెలంగాణ ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ గరిడేపల్లి మండల అధ్యక్షులుగా కర్నే లక్ష్మీనారాయణ ను సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జిల్లా ఉపాధ్యక్షుడు మందాది సైదులు అధ్యక్షతన నూతన కమిటీని ఎన్నుకోవటం జరిగిందన్నారు.మిగతా కమిటీ సభ్యులను ఫిబ్రవరి ఒకటి న ఎన్నుకుంటామని తెలిపారు. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానన్నారు.ఈ సమావేశంలో ప్రధాని నాగేశ్వరరావు,బాజోజు తిరపతాచారి,మేకపోతుల నాగయ్య,రఫీ, బొమ్మ వెంకటేశ్వర్లు,ప్రభాకర్, పుల్లయ్య,వెంకట రాములు, నరేష్ పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీకి కుర్చీలు అందజేత

గరిడేపల్లి,జనవరి 27(తెలంగాణ పత్రిక):గ్రామ పంచాయతీకి కుర్చీలు అందించారు.సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం సీత్లతండ గ్రామ పంచాయతీకి అదే గ్రామానికి చెందిన గుగులోతు నాగరాజు నాయక్ పది కుర్చీలను బహుమతిగా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి ప్రతి సంవత్సరం ఎంతో కొంత సాయం చేయడం సంతోషంగా ఉందన్నారు. అలాగే ప్రతి ఒక్కరు తమ తమ స్థాయిలో సాయం చేయడం వాళ్ల గ్రామ అభివృద్ధికి తోడ్పడి,పుట్టిన ప్రాంతం రుణం తీరుచ్చుకోవాలన్నారు.

## అర్హులైన లబ్ధిదారులకు న్యాయం చేయాలి ఎంపీడీవోకు వినతిపత్రం అందజేత



వలిగొండ తెలంగాణ పత్రిక 27 జనవరి.:నాలుగు సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్ధిదారులను గుర్తించి న్యాయం చేయాలని కెర్చిపల్లీ మాజీ సర్పంచ్ మద్దెల మంజుల ఆధ్వర్యంలో ఎంపీడీవో జితేందర్ రెడ్డికి సోమవారం వినతిపత్రం అందజేశారు మంజుల మాట్లాడుతూ రేషన్ కార్డులు రైతు ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇండ్లు ఈ సంక్షేమ పథకాల ఇంటింటి సర్వే తప్పుల తడకగా ఉందని రీ సర్వే చేసి నిజమైన లబ్ధిదారులను గుర్తించి అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు జంగయ్య నరసింహ చారి మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ జట్టు కెప్టెన్ గా పోలెబోయిన వైష్ణవి రత్న

పినపాక ఆర్ సి,, జనవరి 27,,తెలంగాణ పత్రిక :జాతీయ స్థాయి అండర్- 17 బాలికల క్రికెట్ పోటీల్లో పాల్గొనే తెలంగాణ జట్టుకు పినపాక మండలం గడ్డంపల్లి గ్రామానికి చెందిన చెందిన వైష్ణవిరత్న ఎంపికైంది. వైష్ణవి రత్న పినపాక జూనియర్ కళాశాలలో ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతూ హైదరాబాదులోని నెక్స్ట్ జెన్ క్రికెట్ అకాడమీ శిక్షణ పొందుతూ ఉన్నది. ఉమ్మడి ఖమ్మం జిల్లా కెప్టెన్ గా ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లో ఖమ్మం జట్టును ప్రథమ స్థానం రావడం ద్వారా తెలంగాణ జట్టుకు కెప్టెన్ గా ఎంపికైనట్టు ఖమ్మం జిల్లాస్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ నరసింహమూర్తి తెలిపారు. పినపాక మండల విద్యార్థిని తెలంగాణ క్రికెట్ జట్టుకు కెప్టెన్గా ఎంపీ కావడం పట్ల పినపాక జూనియర్ కళాశాల అధ్యాపకులు, మండల వాసులు అభినందనలు తెలిపారు. వైష్ణవి రత్న తండ్రి పోలెబోయిన అనిల్ కుమార్ పిడిగా విధులు నిర్వహిస్తున్నారు.



### ప్రజావాణి దరఖాస్తులు క్షుణ్ణంగా

# పరిశీలించి ప్రాధాన్యత ఇవ్వాలి: అదనపు కలెక్టర్

కొత్తగూడెం ఆర్ సి జనవరి 27 (తెలంగాణ పత్రిక):ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు.ఈ సందర్భంగా దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని శాఖల వారీగా అధికారులను ఆదేశించారు.గ్రీవెన్స్ లో కొన్ని ఫిర్యాదులుటేకులపల్లి మండలం ప్రగల్లపాడు గ్రామంలో లో నివసిస్తున్న భూక్య సుక్య తండ్రి హిరామల్ లేటు సర్వేనెంబర్ 133 / 146 లోగల 1.24 కుంటల భూమి తన నాన్నగారైన హీరామల్ పేరు మీద పాస్ బుక్ ఉన్నదని, దానిని తన పేరు మీదకు మార్చుకొనుటకు పలుమార్లు తాసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసి ఉన్నానని చేసిన కావున త్వరితగతిన సమస్యను పరిష్కరించి తన పేరు మీద పట్టాదార్ పాస్ పుస్తకం మంజూరు చేయాలని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం ఈ సెక్షన్ కు ఎండర్స్ చేశారు.ములకలపల్లి మండలం చంద్రుకుంట గ్రామానికి చెందిన ఎస్టీ కోయ గిరిజనులు 40 కుటుంబాలు పోడు వ్యవసాయం మీద ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నామని ప్రభుత్వం మాకు పోడు మీద హక్కు పత్రం కల్పించిందని మేము సంవత్సరానికి ఒక పంట మాత్రమే వేసి ప్రస్తుతం మన జీవనం కొనసాగిస్తున్నామని మాకు బోర్లు మరియు కరెంటు అనుమతిస్తే మేము మా గ్రామస్తులం అందరం రెండు పంటల వ్యవసాయం చేస్తూ మా పిల్లల చదువులకు మా అప్పులు తీర్చుకొనుటకు ఆర్థికంగా మాపు ఉపయోగపడుతుందని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం అటవీ శాఖ అధికారికి ఎండార్స్ చేశారు.పాల్వంచ మండలం, నవభారత్ గ్రామం, గాంధీనగర్ కు చెందిన భూపతి ప్రమీల తన కుటుంబ సభ్యులతో కలిసి 5-4-193 నెంబర్ గల ఇంటిలో నివసిస్తున్నామని ప్రభుత్వ పథకం అయినటువంటి గృహ జ్యోతి పథకమునకు నేను అర్హురాలినిగా భావించి దరఖాస్తు చేసుకోని ఉన్నానని నా యొక్క కరెంటు మీటర్ సర్వీస్ నెంబర్ ను గృహ జ్యోతి పథకమునకు అర్హురాలు చేయగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం విద్యుత్ శాఖ అధికా రి గారికి ఎండార్స్ చేశారు. పాల్వంచ గాంధీనగర్, ఐదో వార్డు కు చెందిన అలవాల భారతమ్మ భర్త అలవాల యాకయ్య గత 50 సంవత్సరాలుగా 11-2-223 ఇంటిలో నివసిస్తున్నామని ఇల్లు కురుస్తున్నందున మా ఇంటిని మరల నిర్మించుకొనుటకు కూల్చివేసి ఇంటి నిర్మాణ అనుమతి కొరకు మున్సిపల్ అధికారులు సంప్రదించగా మున్సిపాలిటీ నుండి అధికారులు వచ్చి ఫోటోలు తీసుకొని వివరాలు కూడా తీసుకోవడం జరిగిందని అనుమతుల గురించి అడిగితే రేపు మాపు అంటూ కాలయాపన చేస్తున్నారని ఇంటి నిర్మాణ అనుమతి లేకపోవడంతో నేను నా భర్త మరియు నలుగురు పిల్లలు ఎక్కడ ఉండాలో తెలియని పరిస్థితిలో ఉన్నామని మా కుటుంబ సభ్యులు అందరూ కూడా ఆరుబయట నిద్రించుచుండగా వీధి కుక్కలు వచ్చి నన్ను కరిచినవని ఇదే విషయమై మున్సిపాలిటీ వారికి కూడా తెలియజేయడం జరిగినదని అయినా కానీ మాకు ఎటువంటి న్యాయం జరగలేదని మాకు ఇంటి నిర్మాణం కొరకు అనుమతులు ఇప్పించగలరని చేసిన దరఖాస్తు పరిశీలించి తగు చర్యలు నిమిత్తం పంచాయతీ అధికారికి ఎండార్స్ చేశారు. ములకల పల్లి మండలం సీతారాంపురం గ్రామ పంచాయతీ అన్నారంకు చెందిన గ్రామ రైతులు ముర్రేడు వాగు నందు పిల్లర్ 20 మోటార్స్ వేసే రైతులు వ్యవసాయం చేస్తున్నామని రాత్రిపూట ఇసుక ట్రాక్టర్ వల్ల నీరు అడుగంటుతున్నాయని వ్యవసాయం చేయడానికి ముర్రేడువాగులో నీరు ఉండట్లేదు ములకలపల్లి ఎమ్మార్వో గారికి చెప్పిన పట్టించుకోవట్లేదు ఈ రెండు నెలల వరకు ఇసుక ట్రాక్టర్ ను ఆపు చేయగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం ఏ డి మైన్స్ శాఖాధి గారికి ఎండార్స్ చేశారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.








## అంబాల రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

### - సంఘటన స్థలాన్ని పరిశీలించిన సిఐ హరికృష్ణ



### - పదిమంది పైగా తీవ్ర గాయాలు

కమలాపూర్ తెలంగాణ పత్రికా ప్రతినిధి(జనవరి27): కమలాపూర్ మండల పరధిలోని అంబాలగూడూరు గ్రామాల మార్గం మధ్య రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది . మునిపల్లె గ్రామానికి చెందిన 20 మంది కూలి పని కోసం వంగపల్లి గ్రామానికి వెళ్లి పని ముగించుకొని తిరిగి వస్తున్న క్రమంలోAP 24 TA 9122 టాటా ట్రాలీ గూడ్స్ బండి లో కూలీలను తీసుకువెళ్తుండగా ప్రమాదవశాత్తు AP 29 Z 1508 గల ఆర్టీసీ బస్సును ఢీకొనడం జరిగింది. ట్రాలీ డ్రైవరు ఎదురుగా వస్తున్న టూ వీలర్ బండిని తప్పించబోయి ఆర్టీసీ బస్సును ఢీకొట్టాడు. ఇరవై మంది కూలీలు ఉండగా అందులో పది మందికి తీవ్ర గాయాలు కాగా వారిని అంబులెన్స్ లో ఎంజీఎం కు తరలించారు.

## కేంద్ర ప్రభుత్వ పెన్షన్ విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం

### - తహసీల్దార్ మల్లికార్జునరెడ్డికి వినతి పత్రాన్ని అందించిన పిఆర్టియు నాయకులు

### - రాష్ట్ర ప్రభుత్వం తమ డిమాండ్ ను పరిగణలోకి తీసుకోవాలని విజ్ఞప్తి



కుకునూరుపల్లి, జనవరి 27,(తెలంగాణ పత్రిక):కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువస్తున్న పెన్షన్ విధానం ఉద్యోగ ఉపాధ్యాయుల పొట్ట కొట్టే విధంగా ఉందని కుకునూరుపల్లి మండల పిఆర్టియు అధ్యక్షులు కూరెళ్లి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం భోజన విరామ సమయంలో కుకునూరుపల్లి తహసిల్దార్ మల్లికార్జునరెడ్డికి కుకునూరుపల్లి మండల పిఆర్టియు శాఖ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని ఇచ్చి, ప్రభుత్వాలు మారినప్పుడల్లా ఉద్యోగుల పెన్షన్ విధానాన్ని మార్చడం తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ప్రభుత్వాలు ఏవైనా ప్రభుత్వ ఉద్యోగుల విషయంలో సానుకూలంగా ఉండాలని నాయకులు కోరారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని, లేనియెడల ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు నిరసన వ్యక్తం చేస్తామని వారు పేర్కొన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని చూస్తున్న పెన్షన్ విధానం పట్ల ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోతారని సంఘం నాయకులు తెలిపారు. ప్రజాప్రభుత్వం కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో అమలు చేస్తున్న పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఆఆర్టియు మండల అధ్యక్షులు కూరెళ్లి శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తిరుమల వెంకటరమణ, రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు మద్దూరి రాజి రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు పిష్క రవీందర్, రాష్ట్ర కార్యదర్శి బోడ శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి తిప్పని అశోక్ తదితరులు వినతిపత్ర%శీ% ఇచ్చిన వారిలో ఉన్నారు.

## యువత ఉన్నత విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి:ఎస్ ఐ డి.వెంకటేశ్వర్లు

### ఫిబ్రవరి 2 నుండి 9 వరకు మండల స్థాయి పరివర్తన్-యువతేజం కబడ్డీ పోటీలు

తెలంగాణ పత్రిక,వేములపల్లి జనవరి 27:యువత ఉన్నత విద్యతోపాటు క్రీడల్లో రాణించాలని గ్రామీణ స్థాయి నుండి జిల్లా,రాష్ట్రస్థాయికి ఎదగాలి క్రీడల్లో మంచి ప్రతిభను కనబరుస్తూ తల్లిదండ్రులకు గ్రామానికి మండలానికి మంచి పేరు తీసుకురావాలి ఎస్ఐ డి.వెంకటేశ్వర్లు.నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మిషన్ పరివర్తన్-యువతేజం కార్యక్రమంలో భాగంగా గ్రామీణ యువత క్రీడా నైపుణ్యం పెంపొందించాలనే లక్ష్యంగా ఫిబ్రవరి 2వ తేదీ నుండి 9 వరకు వేములపల్లి మండల స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించబడును.మండల స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులకు ఫిబ్రవరి 10వ తేదీ నుండి 16 వరకు డివిజన్ స్థాయిలో క్రీడలు నిర్వహించబడును. మండల స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులకు మొదటి బహుమతి 5000 రూపాయలు, ద్వితీయ బహుమతి 2500 రూపాయలు తృతీయ బహుమతి 1500 రూపాయలు బహుకరించబడును.ఆసక్తిగల గ్రామీణ యువకులు ఫిబ్రవరి రెండవ తారీకు లోపు పోలీస్ స్టేషన్లో పేర్లు నమోదు చేసుకోగలరని ఎస్ఐ డి.వెంకటేశ్వర్లు తెలిపారు.



## కాసాని మృతి పట్ల - మాజీ ఎంపీ నామ సంతాపం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సుజాత నగర్ వాస్తవ్యులు సీపీఎం సీనియర్ నేత కాసాని అయిలయ్య మృతి పట్ల బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. అయిలయ్య నిబద్ధత గల కమ్యూనిస్టు నేత అని, సుదీర్ఘ కాలం పాటు ప్రజా సమస్యల పైన పోరాడారని, వారి మృతి ప్రజా ఉద్యమా లకు తీరని లోటని పేర్కొన్నారు. అయిలయ్య పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తూవారి కుటుంబ సభ్యులకు నామ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## ఎన్నికల సామాగ్రి సిద్ధంగా ఉంచాలి -జిల్లా కలెక్టర్ ఆశిష్ సాగ్వాంన్



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 27:రానున్న పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సామాగ్రి సిద్ధంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం సాయంత్రం జిల్లా ఎస్పీ కార్యాలయం సమీపంలోని గోదాము లోని పంచాయతీ ఎన్నికల నిర్వహణకు ఉపయోగించే సామాగ్రిని, బ్యాలెట్ బాక్స్ లను కలెక్టర్ పరిశీలించారు.కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల సంఘం నుండి సరఫరా అయిన పంచాయతీ ఎన్నికలకు వినియోగించే కవర్లు, వివిధ రకాల ఫారాలు, బ్యాలెట్ బాక్స్ లు, ఇతర సామాగ్రిని భద్రంగా ఉంచాలని, మండలాల వారీగా సరఫరా చేయుటకు సిద్ధం చేయాలనీ తెలి పారు. అదేవిధంగా బ్యాలెట్ బాక్స్ లకు పెయింటింగ్ వేయించాలని, అవసరం అయితే మరమ్మతులు చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, పంచాయతీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఉమ్మడి కరీంనగర్ జిల్లా వాలీబాల్ క్రీడలు

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జనవరి,27)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కొదురుపాక స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది దీనికి ముఖ్య అతిథులుగా బోయినిపల్లి సింగిల్ విండో చైర్మన్ జోగినిపల్లి వెంకట రామారావు, రావడం జరిగింది. కొదురుపాక స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు రాకం రాజేష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది వాలీబాల్ క్రీడలలో కొదురుపాక క్రీడాకారులు రెండవ మరియు నాలుగవ స్థానంలో గెలవడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయశీల,మిడ్ మానేరు ఐక్యవేదిక అధ్యక్షుడు కూస రవీందర్, కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు,పాల్గొన్నారు.





## భద్రతపై దృష్టి పెట్టు..ప్రమాదాలు మట్టు పెట్టు.: ఎస్సై రమేష్ బాబు.



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు జనవరి 27: వాహనం నడిపే ప్రతి వ్యక్తి భద్రతపై దృష్టి పెట్టి ప్రమాదాలను మట్టుపెట్టాలని ఎస్సై చిర్ర రమేష్ బాబు పిలుపునిచ్చారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు పురస్కరించుకొని మండల కేంద్రం నెల్లికుదురులో ఎస్సై ఆధ్వర్యంలో సోమవారం బైక్ ర్యాలీ ప్రారంభించారు. ఫ్లెక్సీ,స్లొగన్స్ తో అవగాహన ప్రదర్శన నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. హెల్మెట్,సీట్ బెల్ట్ డ్రైవింగ్ సురక్షితమన్నారు. సెల్ఫోన్, ట్రిబుల్, అతివేగం, మద్యం సేవించి బైకులు నడపడం ప్రమాదకరమన్నారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమన్నారు. కార్యక్రమంలో పోలీసులు యువకులు పాల్గొన్నారు.

## నవ వధువు వివాహానికి పుస్తె, మట్టెలు అందజేసిన గోలి సంతోష్



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 27, (తెలంగాణ పత్రిక):నవ వధువు వివాహానికి పుస్తె, మట్టెలు లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ గోలి సంతోష్ అందజేశారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో సోమవారం దుబ్బాక నియోజకవర్గం తొగుట మండలం తుక్కాపూర్ గ్రామానికి చెందిన నవవధువు శివాని వివాహానికి పుస్తె, మట్టెలు చీర సాసారెను గోలి మమత సంతోష్ దంపతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవ అని, నా వంతుగా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, సేవ చేయడంలో తృప్తి ఉంటుందని, ప్రతి ఒక్కరూ సేవా నిరతి కలిగి ఉండాలని అన్నారు. బర్రెంకల కిష్టవ్వ-కీర్తిశేషులు రాములు కుమార్తె శివాని వివాహానికి పుస్తె మట్టెలు అందజేశామని, వారి వైవాహిక జీవితం సంతోషంగా ఉండాలని ముక్కోటి దేవతలను ప్రార్థించినట్లు పేర్కొన్నారు.

## ఉత్తమ అధికారిగా జమ్మికుంట కమిషనర్ కు గుర్తింపు...

### జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పురస్కారం...




హుజురాబాద్ జనవరి 27 (తెలంగాణ పత్రిక)జమ్మికుంట రాష్ట్ర వ్యాప్తంగా ఇంటి పన్ను వసూళ్లలో అగ్రగామిగా,జిల్లా వ్యాప్తంగా ప్రజాపాలన కార్యక్రమాలు అత్యున్నతంగా, గొప్పగా నిర్వహించినందుకు, జిల్లా వ్యాప్తంగా మేప్మా కార్యక్రమంలో ముందుండి నడిపించినందుకు గాను ఉత్తమ అధికారిగా జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ గా మహమ్మద్ అయాజ్ ను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రంతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ అయాజ్ మాట్లాడుతూ తనకు ఈ గుర్తింపు రావడానికి నా ఉద్యోగుల సహకరమేనని ఆయన అన్నారు. ఈ సత్కారానికి కృషి చేసిన నా మిత్రులాంటి ఉద్యోగులకు, పట్టణ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు..

## ఏబీవీపీ గజ్వేల్ శాఖ ఆధ్వర్యంలో ఖేలో భారత్ క్రీడోత్సవ్ 2025 ఆటల పోటీలు ప్రారంభం

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 27, (తెలంగాణ పత్రిక):అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ గజ్వేల్ శాఖ ఆధ్వర్యంలో ఖేలో భారత్ క్రిడోత్సవ్ 2025 పేరుతో ఆటల పోటీలు సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సామాజిక సమరసత వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆకుల నరేష్ బాబు, ఏబీవీపీ సిద్దిపేట జిల్లా కన్వీనర్ ఆదిత్యలు స్వామి వివేకానంద, నేతాజీ చిత్రపటాలకు పూలమాలవేసి ఆటల పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భరతమాత, స్వామి వివేకానంద, సుభాష్ చంద్రబోస్ జయంతులను పురస్కరించుకొని వారి అడుగుజాడల్లో నడుస్తూ వారిని స్ఫూర్తిగా తీసుకొని యువకులు శారీరకంగా, మానసికంగా దృఢమవ్వాలనే నిశ్చయంతో ఏబీవీపీ ఖేలో భారత్ క్రీడోత్సవ్ 2025 తో ప్రతి విద్యార్థి గ్రౌండ్ బాట పట్టే విధంగా విద్యార్థి పరిషత్ ఆలోచిస్తుందన్నారు. ప్రస్తుత సమాజంలో కార్పొరేట్ విద్యతో విద్యార్థులంతా చదువుల వత్తిడి వల్ల గ్రౌండ్ కి ఆమెడ దూరం ఉంటున్న వైనంగా మారిందని, కానీ ప్రతి విద్యార్థికి చదువు ఎంత అవసరమో శారీరక శ్రమ కూడ అంతే అవసరం అన్నారు. చోడో మొబైల్ చలో మైదాన్ నినాదంతో డ్రగ్స్ లేని సమాజం కోసం ఏబీవీపీ క్రీడ ఉత్సవాలు నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవులపల్లి మహేందర్ యాదవ్, మహిళా కన్వీనర్ లలిత అఖిల, క్రీడోత్సవ్ కన్వీనర్ కళ్యాణ్, కో కన్వీనర్ గురు, ఉపాధ్యక్షులు నవీన్, సంయుక్త కార్యదర్శి ఆదిత్య విద్యార్థులు పాల్గొన్నారు.



# జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు చిటికెన ముసలయ్య అసైన్మెంట్ పంటపొలాన్ని ధ్వంసం చేసిన దుండగులు.

## నిమ్మకు నీరెత్తిన అధికారులు, రెవిన్యూ మరియు పోలీసు యంత్రాంగం.



కొత్తగూడెం ఆర్ సి జనవరి 27 (తెలంగాణ పత్రిక): పాల్వంచ పట్టణ రెవెన్యూ పరిధిలో గల శ్రీనివాస నగర్ కాలనీ మొర్రేడు వాగు ఒడ్డున గల శ్రీమతి చిటికన కనకమ్మ,పేరున రెవెన్యూ పన్నులు వగైరా చెల్లిస్తున్న సర్వే నెంబరు 817లో విస్తీర్ణం భూమి రెండు ఎకరాల 26 కుంటలు అసైన్మెంట్ పట్టా భూమిని సేద్యం చేస్తున్నది, చిటికెన కనకమ్మ, ముసలయ్య, దంపతుల కుమార్తె వివాహం అవసరాల నిమిత్తం 2005 సంవత్సరంలో సదరభూమిని కోటిపల్లి సాయిబాబు వద్ద కూచికత్ పై మూడు లక్షల రూపాయలు అప్పుగా తీసుకోగా అట్టి భూమిని సదరు సాయిబాబు తన అప్పుకు వడ్డీ క్రింద పంట పొలం పల సాయం పొందే శరత్, కానీ సాయిబాబు పంటపల సహాయం పొందుతూనే ఈ భూమిని కనకమ్మ ముసలయ్య కి తెలియకుండా ఆ ప్రక్కనే ఉన్న సముద్రాల సైదులు రామకృష్ణ సేద్యము భూమి పక్కన తన భార్య కనకమ్మ ముసలయ్య ప్రమేయము లేకుండా వారి సంతకాలు ఫోర్జరీ చేసి సముద్రాల సైదులు రామకృష్ణ కు సాయిబాబు విక్రయించినట్టుగా నకిలీ పత్రాలు సృష్టించుకుని ముసలయ్య కనకమ్మలను మోసం చేయడం జరిగింది, కనకమ్మ ముసలయ్య దంపతులు భూమి వద్దకు వెళితే సైదులు సైదులురామకృష్ణలు రావద్దని బెదిరిస్తున్న నేపథ్యంలో సదరు కనకమ్మముసలయ్య ని ఇట్టి భూమి పూ చికత్తూ నుండి విముక్తి చేయడానికి ముసలయ్య కనకమ్మలు ఎన్నోసార్లు ప్రయత్నం చేసిన సదరు సాయిబాబు ఇదిగో అదుగో అంటూ దాటవేస్తూ కాలం గడిపాడు అంతేకాకుండా సముద్రాల సైదులు రామకృష్ణలు తోపాటు సాయిబాబు ఈ ముగ్గురు ఏకమై ముసలయ్య ని చంపడానికి ప్రయత్నం చేస్తూ ఉన్న క్రమంలోసదరు ముసలయ్య కోర్టును ఆశ్రయించగా కొత్తగూడెం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిమెంట్ నుండి ముసలయ్య కనకమ్మ కు అనుకూలంగా తీర్పు 30 11 2018 న వచ్చింది అప్పటినుండి సదరు భూమిని ముసలయ్య కుటుంబం సేద్యం చేస్తూ అనుభవిస్తున్న క్రమంలో 27 జనవరి 2025 రోజున వారి పొలంలోని సీసీ కెమెరాలను గుర్తు తెలియని వ్యక్తులు కాగడాలని ముఖానికి అడ్డంగా పెట్టుకుని కాకడాలతో కాల్చివేసి నారు, ఈ సంగతి తెలిసిన ముసలయ్య తన భూమి వద్దకు వెళ్లగా ట్రాక్టర్ల తో సదరు రామకృష్ణ సైదులు పంట పొలాలను ధ్వంసం చేస్తుండగా ముసలయ్య అడ్డుకోగా వారిని నెట్టివేసి క్రింద పడవేసి సముద్రాల రామకృష్ణ ముసలయ్య ని కాలితో తన్నుతూ బలంగా కడుపులో గుద్దడం జరిగినది. అతన్ని కాపాడటానికి అడ్డువచ్చిన కందుకూరి రామును కూడా సముద్రాల సైదులు తలపై కర్రతో మొధినాడు తలకు బలమైన గాయం అయినది, ఈ దుశ్చర్యను వీడియోగా తీస్తున్న వీరి అబ్బాయి ని వీపుపై సైదులు సాయిబాబు రామకృష్ణ ఈ ముగ్గురు కూడా విచక్షణ



రహితంగా కర్రతో కొట్టడంతో వారు కూడా ప్రాణాపాయంతో పారి పోయారు ఈ విషయం పాల్వంచ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసిన వారు నిమ్మకు నీరతినట్లుగా ఉన్నట్లుగా తెలిసినది. రామకృష్ణ సైదులు సాయిబాబు వెనుక బలమైన రాజకీయ శక్తి ఉంటుందని ప్రజలు అంటున్నారు, రామకృష్ణ సైదులు యదేచంగా తిరుగుతూ ఉన్నారు, ఇట్టి భూమిని దౌర్జన్యంగా కబ్జా చేయడానికి ప్రయత్నించిన సదురు రామకృష్ణ సైదులు పై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు తూముల శ్రీనివాస్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కురిమిళ్ళ శంకర్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి భూపతి శ్రీనివాసరావు బీసీ సంక్షేమం జిల్లా నాయకులు జక్కుల పాల్గొన ముదిగొండ రాంబాబు కంచర్ల శ్రీనివాస్ నిమ్మల రాంబాబు సాలికోల శివకుమారి రోజా రాణి పావురాల రామ తులసి సక్కుబాయి సుధాకర్ తదితరులు ఈ దుశ్చర్యను ముక్తకంఠంతో ఖండిస్తున్నారు

# ఎన్ క్యూ ఏ ఎస్.ఎక్ష్టర్నల్ అసెస్మెంట్ వర్చువల్ మీటింగ్

## అసెస్మెంట్ ఆన్లైన్ పద్ధతిలో నాచుపల్లి కేంద్రంలో ఎన్క్వాస్ వర్చువల్

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే ప్రమోద్ కుమార్,



కొడిమ్యాల జనవరి 27. తెలంగాణ పత్రిక..కొడిమ్యాల మండలం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ నాచుపల్లి గ్రామ కేంద్రంలో ఎన్క్వాస్ వర్చువల్ అసెస్మెంట్ ఆన్లైన్ పద్ధతిలో ఆన్లైన్ పద్ధతిలో జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే ప్రమోద్ కుమార్, జిల్లా ఉపవైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అండ్ శ్రీనివాస్, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ ఏ శ్రీనివాస్, మండల వైద్యాధికారులు డాక్టర్ పరమేశ్వరి, డాక్టర్ నరేష్ ఇంచార్జ్ ఎంక్వాస్ అధికారి డాక్టర్ సతీష్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వి రాజశేఖర్, డిపిఓ (ఎన్ ఎచ్ ఎం) రవీందర్, జిల్లా ఎన్కోస్ మేనేజర్ నాగరాజు, ఎ ఎం ఓ.సత్యనారాయణ,సబ్ యూనిట్ ఆఫీసర్ ఆ వారి శ్రీధర్, ఆప్తాల్మిక్ తిరుపతి, సీనియర్ అసిస్టెంట్ సత్య ప్రసాద్, సూపర్వైజర్లు మురళి, శ్రీనివాస్, వెంకట నరసమ్మ అలివేలు, ఎమ్ ఎల్ హెచ్ పి లు డా. సాజియా, దివ్య, ఉదయ్, డీడీఎం వేణు, హెల్త్ అసిస్టెంట్లు వేణు, సుదర్శన్, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాస్, ఫార్మసిస్ట్ శ్రీలత, ఏఎన్ఎంలు రాజేశ్వరి, మహేశ్వరి, నవ్య, ఆశాలు వర్ష, మమత, హైమావతి, సంధ్య, పద్మ, శ్యామల, పాల్గొన్నారు.

## జమ్మికుంటకు ప్రత్యేక అధికారిగా అడిషనల్ కలెక్టర్...



హైదరాబాద్ జనవరి 27 (తెలంగాణ పత్రిక):జమ్మికుంట మున్సిపాలిటీ ప్రత్యేక అధికారిగా జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రపుల్ దేశాయ్, సోమవారం భాద్యతలు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ పన్నుల వసూళ్లలో రాష్ట్ర వ్యాప్తంగాముందడుగులో ఉన్న జమ్మికుంట మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో ముందుండే విధంగా తీర్చిదిద్దుతానని ఆయన అన్నారు. మున్సిపాలిటీ ఉన్న ప్రధాన సమస్యలపై దృష్టి సరిస్తామని ఆయన అన్నారు. ముందుగా ప్రత్యేక అధికారి ప్రపుల్ దేశాయ్ ని మున్సిపాలిటీ కమిషనర్ మహమ్మద్ అయాజ్ పుష్ప గుచ్చలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ జి రాజిరెడ్డి, ఎంఏఈ నరేష్, టీపీఓ శ్రీధర్, భాస్కర్, వాణి తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# బెండాలపాడు లో జరిగిన ఘర్షణకు గ్రామసభకు సంబంధం లేదు


## చంద్రుగొండ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోవిందరెడ్డి.

## చంద్రుగొండలో విలేకరుల సమావేశం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు



చంద్రుగొండ మండలంజనవరి27:తెలంగాణ పత్రిక: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామంలో ఆదివారం జరిగిన ప్రజా పాలనలో భాగంగా అశ్వారావుపేట నియోజక వర్గం శాసనసభ్యులు జారే ఆదినారాయణ నాలుగు పథకాలను పేద ప్రజలకు అందించిన తర్వాత కొంతమంది బిఆర్ఎస్ నాయకులు కావాలనే ఘర్షణకు దిగటం జరిగిందని,ఈ ఘర్షణలో భాగంగా ఇరు వర్గాల తోపులాటలో అనుకోకుండా ఒక వ్యక్తి గాయం కావడం జరిగిందికానీ అది ఉద్దేశపూర్వకంగా జరిగింది కాదని ఘర్షణలు ఎవరు సహించిం చబోమని విలేకరుల సమావేశంలో చంద్రుగొండ మండల కాంగ్రెస్ నాయకులు తెలిపారు.కానీ నిన్న జరిగిన ఘటన బిఆర్ఎస్ నాయకులు కావాలనే ప్రజలను రెచ్చగొట్టి ఘర్షణలకు దారి తీశారని ఈ సందర్భంగా చెప్పడం జరిగింది.మండలంలో అన్నిటికంటే బెండాలపాడు పంచాయ తీలోని ఎక్కువ ఇళ్లను కేటాయించడం జరిగిందని అశ్వారావుపేట నియో జక వర్గ శాసన సభ్యులు జారే ఆదినారాయణ చెప్పడం జరిగింది. అ యినా కావాలని కొంతమంది బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే వెళ్లిన తర్వాత గొడవలకు దిగారని విలేకరుల సమావేశంలో తెలియజేసిన మండల నాయకులు.ఎవరెన్ని రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన,ప్రతి పేద కుటుంబానికి పథకాలు అమలు చేయటం జరుగుతుంది అని అన్నారు.

## పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి:- పి ఆర్ టి యు నాయకులు



నంగునూరు, జనవరి 27 (తెలంగాణ పత్రిక):కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి వెంటనే పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని పిఆర్టియు నాయకులు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న యుపిఎస్ పథకానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేస్తూ సిద్దిపేట జిల్లా నంగునూరు మండల తహశీల్దార్ కు సోమ వారం మధ్యాహ్నం భోజన సమయంలో మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా నంగునూరు మండల పి ఆర్ టి యు అధ్యక్షుడు పార్థసారధి, ప్రధాన కార్యదర్శి రామస్వామి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కొత్తపల్లి రవి, కన్యాలాల్, పంతం నరేశ్, రాములు, కిషన్, గణేశ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన యుపిఎస్ విధానాన్ని అమలు చేయవద్దని కోరారు. గతంలో హామీ ఇచ్చిన మేరకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు.

# ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పసుపు రైతుల పాలాభిషేకం...

## - నిజామాబాద్ లో జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు

## - తమ దశాబ్దాల కల నెరవేరడంతో హర్షం వ్యక్తం చేసిన పసుపు రైతులు



నిర్మల్ జిల్లా లోకేశ్వరం జనవరి 27 (తెలంగాణ పత్రిక): గత పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి ఇచ్చిన హామీ మేరకు సంక్రాంతి సందర్భంగా నిజామాబాద్ లో జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు చేయటం జరిగింది. దీంతో తమ సరిహద్దు జిల్లాలో పసుపు బోర్డు ఏర్పాటు చేసినందుకుగాను హర్షం వ్యక్తం చేస్తూ నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలంలోని గడ్చందా గ్రామానికి చెందిన పోగుల సాయన్న యొక్క పసుపు వ్యవసాయ క్షేత్రంలో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పసుపు రైతులు పాలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం బిజెపి మండల అధ్యక్షుడు సాయన్న మాట్లాడుతూ గత సంవత్సరం పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా నిజామాబాదులో నరేంద్ర మోడీ జనసభలో పసుపు బోర్డు నిజామాబాదు జిల్లాలో ప్రారంభిస్తామని హామీ ఇచ్చి సంవత్సర కాలం పాటు కసరత్తు చేసి ఈ సంవత్సరం సంక్రాంతి రోజు రైతులకు మోడీ గ్యారెంటీ కింద వా ణిజ్య మరియు పరిశ్రమల మంత్రిత్వ శాఖ కింద జాతీయ పసుపు బోర్డు కార్యాలయం నిజామాబాద్ జిల్లాలో ప్రారంభించడం జరిగిందని అన్నారు. పసుపు బోర్డు ద్వారా నూతన పసుపు వంగడాల ఉత్పత్తి చేయడం, పరిశోధనలు చేయడం,పసుపు పంటలకు మంచి ధరలు కల్పించడమే కాకుండా జాతీయ అంతర్జాతీయంగా మార్కెట్ అవకాశాలను సృష్టించడం, పసుపు ఉత్పత్తి కర్మగారాలను తయారు చేయడం,పసుపుని వివిధ పరిశ్రమలకు అనుసంధానించడం, సబ్సిడీల ద్వారా వ్యవసాయ యాంత్రీకరణను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. గత 30 సంవత్సరాల నుండి నిజామాబాద్,కరీంనగర్, ఉమ్మడి ఆదిలాబాద్ మరియు తెలంగాణలోని పసుపు పండించే రైతులు జాతీయ పసుపు బోర్డు కోసము ఎంతగానో పోరాడిన స్థానికంగా ఉన్న ప్రభుత్వాలు పట్టించు కోలేదని నిజామాబాద్ జిల్లా పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ రైతుల పక్షాన నిలబడి పసుపు బోర్డు కోసం అహర్నిశలు శ్రమించి కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి జాతీయ పసుపు బోర్డుని ఏర్పరచడం చాలా లాభదాయకం మరియు శుభ సూచకమని అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ సుమన్ కుమార్ అన్నారు.జిల్లా కార్యదర్శి నల్ల రమేష్, గడ్చందా మాజీ ఎంపిటిసి జీవన్,మండల ఓబీసీ మోర్చా కార్యదర్శి ఒడ్నాల మురళి , మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు అనసూయ, పసుపు రైతులు విలాస్,మాజీ సర్పంచ్ భూమన్న ,దేవేందర్, ప్రశాంత్, కాసు భూమన్న, ప్రదీప్ రావు తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యోగులను వేధిస్తున్న ప్రభుత్వం

## -మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు



నంగునూరు/ సిద్దిపేట, జనవరి 27 (తెలంగాణ పత్రిక): ఉద్యోగులు పదవి విరమణ పొందితే కుటుంబ సభ్యులు ఆర్థికంగా బలపడతామని ఆశపడతారు.. ఉద్యోగ విరమణ పొందిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందక ఇబ్బందులు పడుతున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. సిద్ధిపేటలోని ఎన్జీవో భవన్లో ఆదివారం ఉత్తమ ఉద్యోగులు, ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులకు జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు మాట్లాడుతూ రిటైర్ అయ్యాక ఇల్లు కట్టుకుందామని, పిల్లల పెళ్లిళ్లు చేద్దామని ఆశలు పెట్టుకున్నవారు ప్రభుత్వ నిర్లక్ష్యంగా నిరాశకు గురవుతున్నారని పేర్కొన్నారు. కొత్త ప్రభుత్వం వచ్చాక రిటైర్మెంట్ డబ్బులు ఇవ్వకపోవడమే దీనికి కారణమన్నారు. ఉద్యోగులు హైకోర్టుకు వెళ్లి రిటైర్మెంట్ డబ్బులు ఇవ్వాలని ప్రభుత్వంపై కేసులు వేస్తున్నారని చెప్పారు. హైకోర్ట్ వడ్డీతో సహా ఆరు వారాల్లో చెల్లించాలని ఆర్డర్ ఇవ్వాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. రాష్ట్ర ఉద్యోగులే రాష్ట్ర ప్రభుత్వంపై హైకోర్ట్ వెళుతున్న పరిస్థితి నెలకొనడం బాధాకరం అన్నారు. పెన్షన్ బెనిఫిట్స్ అడుక్కోవాల్సిన పరిస్థితికి కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిందని విమర్శించారు. జీతాలు కూడా లేట్ వస్తున్న పరిస్థితి నెలకొన్నదన్నారు. గత బీ ఆర్ ఎస్ ప్రభుత్వంలో ఆలస్యంగా వచ్చినా... అన్ని రకాల బెనిఫిట్స్ వచ్చేవి అని పేర్కొన్నారు. ప్రస్తుతం అప్పటి పరిస్థితి లేదు అని చెప్పారు. బీ ఆర్ ఎస్ ప్రభుత్వంలో హెల్త్ బెనిఫిట్స్, డి ఏ లు, పీఆర్సీలు ఉండేవి అని, కాంగ్రెస్ వచ్చాక డి లు,పీఆర్సీ పత్తా లేకుండా పోయిందన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో 73శాతం పీఆర్సీ ఇచ్చామని గుర్తు చేశారు. లక్ష కోట్లతో మూసి సుందరీకరణ చేస్తామంటున్న ప్రభుత్వం బడా కాంట్రాక్టర్లకు ఇవ్వడానికి డబ్బులు ఉన్నాయి కానీ ప్రభుత్వ ఉద్యోగుల బెనిఫిట్స్ ఇవ్వడానికి లేవా ? అని ప్రశ్నిం చారు. ఉద్యోగులకు కేసీఆర్ ప్రభుత్వం తగిన గౌరవం ఇస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ఏసీబీ తో ఉద్యోగులను ప్రభుత్వం వేధిస్తున్నదన్నారు. కరీంనగర్ లో మహిళా కలెక్టర్ తో మంత్రి దురుసుగా ప్రవర్తించాడని, ప్రభుత్వ ఉద్యోగుల వాహనాలకు కూడా అలవెన్సులు ఇవ్వడం లేదని తెలిపారు. ఎన్నికల ముందు అందరికీ అన్ని ఇస్తామని ఇప్పుడు ఎవ్వరికీ ఏం ఇవ్వడం లేదు అన్నారు. వచ్చే బడ్జెట్ సమావేశంలో ఉద్యోగుల తరపున ప్రశ్నిస్తాం అని చెప్పారు. ఉద్యోగులు ఉత్సాహంగా ఉంటేనే రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని తెలిపారు. ఉద్యోగ విరమణ అంటేనే విశ్రాంతి, కానీ నేడు తొమ్మిది వేల మంది ఉద్యోగులు రిటైర్మెంట్ అయితే ఒక్కరికి కూడా ప్రభుత్వం డబ్బులు ఇవ్వడం లేదని విమర్శించారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సిద్దిపేట మీద, సిద్దిపేట ఉద్యోగుల మీద ప్రభుత్వం కక్ష సాధిస్తున్నదని ఆరోపించారు. తెలంగాణలో అన్ని జిల్లాల ఉద్యోగులకు జీతాలు పడుతున్నాయి కానీ ఒక సిద్దిపేట జిల్లా ఉద్యోగులకు జీతాలు సకాలంలో పడడం లేదు అన్నారు. సిద్ధిపేట వెటర్నరీ కాలేజీని కొడంగల్ కు తరలించారని వాపోయారు. సిద్ధిపేటకు అడుగడుగునా అన్యాయం చేస్తున్నారని వివరించారు. సిద్దిపేట చుట్టుపక్కల అభివృద్ధిని మొత్తం అడ్డుకుని, నిధులను ఇతర ప్రాంతాలకు తీసుకెళు న్నారని ఆరోపించారు. సిద్దిపేటలో రూ.వందల కోట్ల అభివృద్ధిని అడ్డుకున్నారని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమానికి సిద్ధిపేట జీవం పోసిందని, సిద్దిపేటలో ప్రతి వర్గం ఉద్యమంలో పాల్గొందని తెలిపారు. అవసరమైతే ఎటువంటి పోరాటాన్నైనా చేస్తామని సిద్దిపేటకు న్యాయంగా జరగాల్సిన అభివృద్ధిని సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

# ముదిరాజు ప్రజా చైతన్య బస్సు యాత్రకు గజ్వేల్ లో ఘన స్వాగతం



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 27, (తెలంగాణ పత్రిక): "ముదిరాజ్ ప్రజా చైతన్య బస్ యాత్ర" బస్సు యాత్రలో భాగంగా 10వ రోజు సోమవారం గజ్వేల్ నియోజక వర్గ కేంద్రానికి చేకుంది. ఈ సందర్భంగా గజ్వేల్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గుంటుకు శ్రీనివాస్, ప్రెజ్ఞాపూర్ అధ్యక్షులు రొట్టెల శ్రీనివాస్, జగదేవపూర్ యూత్ అధ్యక్షులు హేమసురేష్, గుంటుకు రమేష్, పిట్ల నరేష్, నాగుముదిరాజ్, కదుల్ల దేవేందర్ ముట్రాజ్ పల్లె ఏగొండ, ముద్దాపూర్ సామి, కొట్యాల రాజు, మర్పడగ ప్రశాంత్, బందారం సత్యం కుల పెద్దలు ఘన స్వాగతం పలికా రు. నియోజకవర్గంలో వివిధ గ్రామాలకు చెందిన ముదిరాజ్ నాయకులు భారీగా తరలి వచ్చి యాత్ర సభ్యులకు సంఘీభావం తెలిపారు. డాక్టర్ శివ ముదిరాజ్ నేతృత్వంలో చేస్తున్న బస్ యాత్ర ప్రధాన డిమాండ్ లను గుంటుకు శ్రీనివాస్ విలేకరులకు ఈ సందర్భంగా వెల్లడించారు. ముదిరాజులను బీసీ–డి నుండి బీసీ–ఏ లోకి చేర్చకపోవడం వల్ల ప్రస్తుతం జరుగుతున్న ఆర్థిక నష్టాలను, సామాజిక వెనకబాటు తనం, రాజకీయ వెనకబాటు తనం గురించి వివరిస్తూ వాటిని సాధించుకోవాలనే ఉద్దేశ్యంతో యాత్ర చేస్తున్నారని, దానికి యువ ముదిరాజుల తోడ్పాటు ఎంతో కీలకమన్నారు. ఈ బస్ యాత్రలో శివ ముదిరాజ్ వెంట సిద్దిపేట శ్రీశైలం ముదిరాజ్, బ్రహ్మం ముదిరాజ్ , పిల్లి నర్సింలు, సాయికిరణ్ ముదిరాజ్, మహేష్ బాబు ముదిరాజ్, దశరథం ముదిరాజ్, సైదులు ముదిరాజ్, శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులు ఉన్నారు.

## గద్దర్ ను అవమానపరిచిన

# బండి సంజయ్ క్షమాపణ చెప్పాలి

**- పద్మశ్రీ గద్దర్ లాంటివారికిస్తే పద్మశ్రీకే ఔన్నత్యం పెరుగుతుంది.**

**- డిబిఎఫ్ రాష్ట్రకార్యదర్శి దాసరి ఏగొండ స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు**



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 27, (తెలంగాణ పత్రిక):పేదల, అణగారిన, అట్టడుగు, ఊరికి దూరంగా వెలివాడుల బతుకుల బాగుకోసం కొట్లాడిన ఉద్యమ సూర్యుడు గద్దర్ ను అవమానపరిచిన బండి సంజయ్ వెంటనే క్షమాపణచెప్పాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణులు డిమాండ్ చేశారు. సోమవారం వారు గజ్వేల్ లో విలేకరులతో మాట్లాడు తూ గద్దర్ ప్రజా ఉద్యమాలకు, సాహిత్య ఉద్యమాలకు, తెలంగాణ ఉద్యమానికి వెన్నుముఖ అని, గద్దర్ కు మీరు ఇచ్చిన, ఇయ్యకపోయిన ఆయన ఎప్పుడో పద్మశ్రీ, పద్మ విభూషన్ కంటే ఎక్కువ పేదల గౌరవాన్ని పొంది లక్షలాది బడుగుల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిన వ్యక్తి, శక్తి గద్దర్ అని కొనియాడారు. అటువంటి పేదల బతుకుల చిత్రాలను మార్చుకొసం జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప ప్రజల నాయకుడు, గద్దర్ గురించి మాట్లాడే అర్హత బండి సంజయ్‌కు లేదన్నారు. మీరు పుట్టి నడవకముందే ఎల్లలు దాటి ప్రపంచవేధికలపై గద్దర్ గళమెత్తిందని, గద్దర్ తెలంగాణ కోసం, మట్టి మనుశుల బతుకుల బాగుకోసం కాలికి గజ్జెకట్టి అమ్మా తెలంగాణామా, ఆకలి కేకల గానమా, పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న కాలమా పోరు తెలంగాణామా అంటూ వేలాది పాటలతో ఊరు వాడను ఉద్యమం వైపు కదిలించిన మహనుబావుడు గద్దర్ అన్నారు. పద్మశ్రీని గద్దరుకు అర్హతలేదనుడు కాదు, గద్దర్ లాంటి ఉద్యమాల గుండెకాయకు పద్మశ్రీ ఇస్తే పద్మశ్రీకే ఔనత్యం పెరుగుతుందన్నారు. గద్దర్ పంచశీల పట్టుకొని బాబాసాహెబ్ బాటలో నడిచిన వ్యక్తని, నిన్న నిండు పార్లమెంట్లో కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ ను అవమానించారని, నేడు బండి సంజయ్ గద్దర్ ను అవమానించారు అంటే బీజేపీ పార్టీ అంటే ప్రజల బతుకుల మార్పుకోసం పనిచేసిన, హక్కులను కల్పించిన మహనుబావులను అవమానపర్చడమేనా అని ప్రశ్నించారు. బీజేపీ అంటే దళిత, గిరిజన, అదివాసుల వ్యతిరేకిగా 750 మందికి పైగా రైతు ఉద్యమకారులను పొట్టన పెట్టుకున్న మార్టీగా బీజేపీ మారిందన్నారు. వెంటనే క్షమాపణ చెప్పకపోతే, దేశం రాష్ట్రం మొత్తాన పెద్ద ఉద్యమం కదులుతుందని ఏన్నారు. ఈ కార్యక్రమంలో నవీన్, కనుకయ్య పాల్గొన్నారు.

# రైతు ఖాతాల్లో రైతు భరోసా....

## -సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

నంగునూరు, జనవరి 27 (తెలంగాణ పత్రిక) :కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని ఇచ్చిన మాట ప్రకారం రైతు భరోసా అందిస్తుందని టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి అన్నారు. సోమవారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఫోటోలకు పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతు భరోసా డబ్బులను ఎకరాకు ఆరువేల రూపాయల చొప్పున నేరుగా రైతుల ఖాతాలలో జమ చేయడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిద్దిపేట నియోజకవర్గం ప్రజల పక్షాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు లకు కృతజ్ఞతలు తెలియజేశారు. సాంకేతిక లోపం వల్ల డబ్బులు ఖాతాలలో జమ కావడం కొంచం ఆలస్యం అయినంత మాత్రాన బీ ఆర్ ఎస్ నాయకులు రాద్ధాంతం చెయ్యడం సిగ్గు చేటన్నారు. కేటీఆర్, హరీష్ రావులు చిల్లర రాజకీయాలు మానుకొని మంచిని స్వాగతించాలని అదే నిజమైన రాజకీయ నాయకుడి లక్షణం అని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ చెలికాని యాదగిరి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు గోనెపల్లి శివప్రసాద్ గౌడ్, బాగు శ్రీకాంత్ యాదవ్, సాయి శ్యామ్, జంగిటి శ్రీనివాస్, అనరాజు నాగరాజు, తుపాకుల శ్రీనివాస్, దాసరి కిషన్, చల్ల శ్రీనివాస్ రెడ్డి, ఎక్క రాజు, చేర్యాల బాలయ్య, ఆరెపల్లి సురేష్, నీల రాకేష్, సాగర్, శ్రీనివాస్ రెడ్డి, నీల చందు, అఖిల్, బడే సంతోష్, పల్లపు భాను, శ్రీకాంత్, సాయిలు, పాలేపు రవిగౌడ్ పాల్గొన్నారు.



# ఎంఈవో అంజాగౌడ్ కి కన్స్యూమర్ ఫోరం అభినందన

## - విద్యార్థుల నైపుణ్యాన్ని వెలికితీయడంలో ఎంఈవో కృషి అభినందనీయం.



దుబ్బాక ప్రతినిధి, జనవరి27(తెలంగాణ పత్రిక):అక్బర్ పేట భూంపల్లి మండలంలో జిల్లా స్థాయిలో విద్యా సాంస్కృతిక సంబరాలు నిర్వహించి విద్యార్థుల లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీయడంతో విశేష కృషి చేసిన ఎంఈవో అంజాగౌడ్ ను సోమవారం మండల విద్యాధికారి కార్యాలయం లో కన్స్యూమర్ ఫోరం జిల్లా కమిటీ సన్మానించడం జరిగింది. ఈ సంద ర్భంగా టీసీఎఫ్ జిల్లా అధ్యక్షులు కుంభాల రవీందర్ మాట్లాడుతూ చదువుతో పాటు విద్యార్థులను అన్ని రంగాల్లో రాణించేలా వారిలోని నైపుణ్యాన్ని మెరుగుపర్చడానికి విద్య, సంస్కృతిక, సంబరాలు నిర్వహణ గత కొన్ని సంవత్సరాలుగా పోతారెడ్డి పేట ప్రైమరీ పాఠశాల అభివృద్ధికి పాటుపడుతున్న ఎంఈవో కృషి అభినందనీయమని కొని యాడారు. బడి ఈడు పిల్లలు బడిలో ఉండాలని, ఇటుక బట్టి, హెూటళ్ళు, ఇతర పరిశ్రమల్లో పని చేసే బాల కార్మికులను గుర్తించి బడిలో చేర్పించాలని అన్నారు. అక్బర్ పేట భూంపల్లి మండలంలో పెద్దయెత్తున విద్యా, సాంస్కృతిక సంబరాలు నిర్వహణ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సి, ఎస్టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, జిల్లా విద్యాధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి సేవలు అభినందనీయమని కొనియాడారు. జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్ కుమార్, జిల్లా సెక్రటరీ భాస్కర్ రెడ్డి, జిల్లా ఈసీ మెంబర్లు బండమీది మల్లయ్య, దుబ్బాక పర్శారాములు, తదితరులు పాల్గొన్నారు.

# కేసుల విచారణలో జాప్యం వహిస్తే సహించేది లేదు

## నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణ చర్యలు తప్పవు

### నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్.



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జనవరి 27 (తెలంగాణ పత్రిక)కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ ప్రతీ కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. పోలీస్అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని అన్నారు. పెట్రోలింగ్,బ్లూకోల్ట్ వాహనాలతో అధికారులు,సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. నిషేధితగంజాయి,పీడీఏస్ బియ్యం అక్రమరవాణా,మట్కా, జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ నిషేధిత గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలకు బానిసలై యువత తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్ ను గుర్తించి గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠినచర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. దొంగతనం కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయి,భాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేసినప్పుడు తక్షణమే స్పందించి వారికి అండగా ఉండాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్) వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు. ట్రాఫిక్ నియమాలను పాటించకుండా మద్యం సేవించి వాహనాలను నడుపుతూ,ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం గత నెలలో వర్టికల్స్ వారీగా విధుల నిర్వహణలో ప్రతిభ కనబరిచిన అధికారులు మరియు సిబ్బందికి ఎస్పీ ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ సింగ్ ఐపిఎస్,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను,మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి మరియు జిల్లాలోని సిఐలు,ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# రహదారి నిబంధనలు పాటించాలి....



రాజగోపాల్ పేట ఎస్సై ఆసిఫ్

నంగునూరు, జనవరి 27 (తెలంగాణ పత్రిక):రహదారి నిబంధనలను పాటించాలని తద్వారా సురక్షిత ప్రయాణం సాధ్యమవుతుందని రాజగోపాలపేట ఎస్సై ఆసిఫ్ అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం అక్కెనపల్లిలోని తెలంగాణ మోడల్ స్కూల్లో విద్యార్థులకు జాతీయ రహదారి భద్రత అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. పాఠశాల ప్రధానాచార్యుడు జానయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో విద్యార్థులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిజిటల్ స్క్రీన్ పై రోడ్డు ప్రమాద వీడియోలను ప్రదర్శిస్తూ వాహనాలను నడపడంలో తరచుగా జరిగే పొరపాట్ల వల్ల జరుగుతున్న ప్రమాదాలను వివరించారు. పొరపాట్లు జరగకుండా వాహనాలను నడపడంపై అవగాహన కల్పించారు. వాహనాలను నడిపేటప్పుడు ద్విచక్ర వాహనదారులు శిరస్త్రాణాలను, ఇతర వాహనాలను నడిపే టప్పుడు సీటు బెల్టును ధరించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలను నడపకూడదని తెలిపారు. రహదారులపై వాహనాలను నడిపించేటప్పుడు నిర్ణీత వేగాన్ని మించకూడదన్నారు. వేగంగా వాహనాలను నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉంటాయన్నారు. మైనర్ లు వాహనాలను నడపడానికి అనుమతి లేదన్నారు. వాహనాలను నడిపేటప్పుడు డ్రైవింగ్ లైసెన్సు తప్ప నిసరిగా వెంట ఉంచుకోవాలన్నారు. మైనర్ లు వాహనాలు నడిపితే వారి తల్లిదండ్రులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# అంతర్రాష్ట్ర దొంగల ముఠా నాయకుడి అరెస్టు

## చోరీకి గురైన నగదు 6 లక్షలు దొరికింది 20వేలు

### -మరో ముగ్గురు నిందితుల కోసం గాలింపు చర్యలు

### -విలేకరుల సమావేశంలో ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి వెల్లడి




నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 27:వరుస చోరీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠా లోని నాయకుడిని అరెస్టు చేసినట్లు ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి వెల్లడించారు. చోరీకి సంబంధించిన వివరాలు సోమవారం ఏసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. మహారాష్ట్రకు చెందిన కరణ్ సింగ్, కరణ్ సింగ్ బాపూరి, మనోహర్ సింగ్,అజయ్ సింగ్ లు కలిసి ముఠాగా ఏర్పడి దొంగతనాలకు పాల్పడినట్లు తెలిపారు. నిజామాబాద్ జిల్లాలో వివిధ ప్రాంతాలలో పలు చోట్ల చోరీలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. ఈ ముఠా చోరీలకు పాల్పడే ముందు ద్విచక్ర వాహనాలను చోరీ చేసి ఆ వాహనాలపై అర్ధరాత్రి వారిని గుర్తుపట్టకుండా మంకీ క్యాప్ లు ధరించి ఇనుపరాడ్ తో షట్టర్ కు ఉన్న తాళాలను కట్టర్ తో తొలగించి షట్టర్ ను పైనకు ఎత్తి ముందుగా ఒక వ్యక్తిని లోపలికి పంపించి చోరీకి పాల్పడుతున్నారని తెలిపారు. ఈ దొంగల ముఠా నగరంలోని పూసల గల్లీతోపాటు హైదరాబాద్ రోడ్ లో గల శ్రీనగర్ కాలనీ లోని మెడికల్ లో చోరీకి పాల్పడ్డారని, అదేవిధంగా చంద్రశేఖర్ కాలనీలోని ఓ మెడికల్ షాపులో , సుభాష్ నగర్ లోని ఒక షాపు వద్ద చోరీకి పాల్పడి సీసీ కెమెరాకు సంబంధించిన డివిఆర్ ని తీసుకొని వెళ్ళిపోయినట్లు ఏసీ పీ వెల్లడించారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఒకటో టోన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు ఇందులో భాగంగా నగరంలోని గంజ్ లో అనుమానస్పదంగా తిరుగుతున్న కరణ్ సింగ్ ని అదుపులోకి తీసుకొని విచారించారు. అదేవిధంగా ఈనెల తొమ్మిదవ తేదీన నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని దుబ్బ ప్రాంతంలో ఒక ఇంటి ముందు నిలిపిన హెూండా షైన్ ను నకిలీ తాళంతో దొంగిలించారన్నారు. దొంగిలించిన వాహనంతో రైల్వే స్టేషన్ ప్రాంతంలో గల తిలక్ గార్డెన్ కాంప్లెక్స్ మెడికల్ షాప్ లో చోరీకి పాల్పడి 85వేల నగదును దొంగిలించారు. అదే రోజు పూసల గల్లీలోని ఒక బట్టల షాపు షట్టర్ తాళాలు తొలగించి రెండు లక్షల 40 వేల రూపాయలు నగదును ఎత్తుకొని వెళ్ళారని తెలిపారు. దీంతో పాటు మరికొన్ని ప్రాంతాల్లో చోరీలకు పాల్పడ్డారని మరో ముగ్గురి కోసం ప్రత్యేక బలగాలతో గాలింపు చర్యలు చేపడుతున్నామని అన్నారు. ఈ 11 దొంగతనం కేసులలో ఆరు లక్షల సొత్తు చోరీకి గురికాగా నిందితుడి వద్ద నుంచి 20వేల రూపాయలు స్వాధీనం చేసుకున్నామని, పరార్ లో ఉన్న ముగ్గురు నిందితులు దొరికితే మిగతా సొత్తు కూడా దొరికే అవకాశాలు ఉన్నాయని అన్నారు. నిందితుడు నుండి చోరీకి గురైన వాహనంతో పాటు చోరీకి ఉపయోగించిన పరికరాలు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో వన్ టౌన్ ఎస్ హెచ్ ఓ రఘుపతి పాల్గొన్నారు. ఈ కేసును చాకచక్యంగా ఛేదించిన సిబ్బందిని ఏసీపీ అభినందించారు.

# తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్ ఉన్నట్టా..? లేనట్టా..?

# కమీషనర్లు లేక తీర్పులు రాక సమాచార కార్యకర్తల ఇబ్బందులు

**- నెలలు గడుస్తున్నా పరిష్కారానికి నోచుకోని వేలకొద్దీ అప్పీళ్లు-గత ప్రభుత్వంలో సహా చట్టాన్ని ఆశ్రయించిన ప్రజా ప్రతినిధులకు కమిషనర్ల నియామకంపై శీతకన్ను ఎందుకు-సమాచారం ఇవ్వడంలేదని గతంలోనే హైకోర్టును సైతం ఆశ్రయించిన ఓ ముఖ్య నేత**






**వ్యాసకర్త : పోతుగంటి సంపత్ కుమార్ జర్నలిస్ట్,యాదాద్రి భువనగిరి జిల్లా..**

ప్రజా పరిపాలనలో భాగంగా ప్రతి అధికార యంత్రాంగంలోనూ పారదర్శకత జవాబుదారీతనం తీసుకురావడం కోసం సమాచార హక్కు చట్టాన్ని అమల్లోకి తేవడం జరిగింది. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మనం మనకోసం తయారు చేసుకున్న చట్టాల్లో సమాచార హక్కు చట్టం అత్యంత కీలకమైనది మరియు ముఖ్యమైనది. ఈ చట్టం సమగ్రంగా సక్రమంగా అమలు జరగడం కోసం ప్రతీ రాష్ట్రంలోనూ రాష్ట్ర సమాచార కమిషన్లను ఏర్పాటు చేశారు.ఇలా ఏర్పాటు చేయబడిన రాష్ట్ర సమాచార కమీషన్లు ఆయా రాష్ట్రాలలో పౌరులకు ఉన్నటువంటి సమాచారాన్ని పొందే హక్కును చట్టబద్ధంగా వారికి దక్కేలా చేస్తాయి. అయితే ఇంతటి ప్రాముఖ్యం ఉన్న సమాచార హక్కు చట్టాన్ని నిబద్ధతతో అమలు చేయాలంటే పాలకులతో పాటు ప్రభుత్వ అధికారులు కూడా నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సి ఉంటుంది. ఈ బాధ్యతను రాష్ట్ర సమాచార కమిషన్ చూసుకోవాలి.కానీ తెలంగాణ రాష్ట్రంలో సమాచార కమిషన్ ఖాళీ అయిపోయింది. ఏండ్లు గడుస్తున్నా కమిషనర్ల నియామకం గురించి పట్టించుకునే నాథుడే లేడు. దీంతో వేలకొద్దీ అప్పీళ్లు గుట్టలు గుట్టలుగా పేరుకుపోతున్నాయి.

**వెబ్ సైట్లో కానరాని వార్షిక నివేదికలు**

మహోన్నతమైన లక్ష్యంతో ప్రజల ముందుకు వచ్చిన సమాచార హక్కు చట్టం ఏవిధంగా అమలు జరుగుతుందో తెలుసుకోవడం కూడా ప్రజల హక్కు అని వేరే చెప్పనవసరం లేదు.అందుకే సమాచార హక్కు చట్టం పరిస్థితిని సమీక్షించడం కోసమే సమాచార హక్కు చట్టం పనితీరుపై వార్షిక నివేదికలు రూపొందించాలని చట్టంలో నిర్దేశించారు.ప్రజల కోసంహో రూపొందించబడిన ప్రాణవాయువు లాంటి సమాచార హక్కు చట్టం కేవలం కాగితాలకే పరిమితం కాకుండా సమాచార హక్కు చట్టంలోని సెక్షను 25 ప్రకారం రాష్ట్ర శాసన సభల ముందు ప్రతి సంవత్సరం సమాచార కమీషన్లు వార్షిక నివేదికలు సమర్పించాలని నిబంధనలు విధించారు. వార్షిక నివేదికల ముఖ్య ఉద్దేశ్యం ప్రజలు నుండి అధికార యంత్రాంగాలకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయి అనేది తెలుసుకోవడం. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం దేశంలోనే తొలిసారిగా 2007 సంవత్సరంలో అప్పటికి 28 రాష్ట్రాలలో వార్షిక నివేదిక ప్రవేశ పెట్టిన మొదటి రాష్ట్రంగా ఘనత సాధించింది. అప్పటి నుండి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం నిర్వహించే సమాచార కమిషన్ వారి వెబ్ సైట్లో 2014 వరకు కూడా వార్షిక నివేదికలు పౌరులకు ఆంగ్ల – తెలుగు భాషలో అందుబాటులో ఉంచారు.కానీ మన తెలంగాణ రాష్ట్ర సమాచార కమీషన్ వెబ్ సైట్లో 2014 వార్షిక నివేదిక మాత్రమే పౌరులకు అందుబాటులో ఉంది.మరి సమాచార కమీషన్ వార్షిక నివేదిక సమర్పించకుండా ఏం చేస్తుంది అనే ప్రశ్న పౌరులకు వస్తే అందులో తప్పు లేదు కదా. కేవలం 2014 లో మాత్రమే తెలంగాణ రాష్ట్ర సమాచార కమీషన్ వార్షిక నివేదిక శాసన సభలో ప్రవేశ పెట్టిందని అనుకోవాల్సి వస్తోంది. ఆ తర్వాత సమాచార హక్కు చట్టం పై సమాచార కమీషనుకే ఆసక్తి తగ్గిపోయింది. వెబ్ సైట్ నిర్వహణలో కూడా నిరంతర పర్యవేక్షణ కరువైందని చెప్పవచ్చు. ఇప్పటి వరకూ కేవలం పదిహేను లాండ్ మార్క్ నిర్ణయాలను మాత్రమే తెలంగాణ రాష్ట్ర సమాచార కమీషన్ తన వెబ్ సైట్లో ఉంచింది.

**తెలుగు వెలుగులకు తిలోదకాలిచ్చిన ప్రభుత్వ యంత్రాంగాలు**

సమాచార హక్కు చట్టం ప్రభావవంతంగా పనిచేయాలి అంటే ప్రజలకు అర్థమయ్యే భాషలో సమాచార లావాదేవీలు జరగడం అత్యవసరం. కానీ మన రాష్ట్రంలో స్థానిక భాష అయిన తెలుగులో ఏదైనా నోటీసు వస్తే అది అద్భుతమనే చెప్పాలి. తొంభై శాతం మంది సమాచార హక్కు కార్యకర్తలు స్థానిక తెలుగు భాషలోనే తమ దరఖాస్తులు లేదా మొదటి రెండవ అప్పీళ్లు చేయడం జరుగుతుంది.కానీ వారికి వచ్చే సమాధానం మాత్రం ఆంగ్ల బాషలోనే ఉంటుంది. దీనికి తెలంగాణ రాష్ట్ర సమాచార కమీషన్ కూడా మినహాయింపు కాదు.ఏ ఒక్క కమీషనరు కూడా తెలుగులో తమ తీర్పులు ఇచ్చిన సందర్భాలు ఉన్నాయా అంటే సమాధానం చెప్పలేని స్థితిలో ఉన్నాం. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో కూడా తెలుగులో సమాచార కమీషన్ వారి తీర్పులు పది శాతానికి మించవు. యథా రాజు తదా ప్రజా అన్న చందంగా సమాచార కమీషన్లు కూడా తెలుగు భాష నిర్లక్ష్యం చేయడం వలన పౌర సమాచార అధికారులు మొదటి అప్పీలేటు అధికారులు కూడా ఆంగ్ల భాషపై వారుకున్న ఇష్టాన్ని వారికి ఆంగ్ల భాషలో ఉన్న మేధావితనాన్ని పౌరులపై ప్రదర్శిస్తున్నారు.పట్టణాల్లో బాగా చదివిన వారికి ఒక మోస్తరుగా చదువుకున్న వారికైతే పర్వాలేదు కానీ గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అధికారులు ఇచ్చే నోటీసులో ఏముందో కూడా అర్థం చేసుకోలేక ఇబ్బందులు పడుతున్నారు. ఒక్కోసారి కేసు పిలుపుకు కూడా వెళ్లడం లేదు.లేదా అధికారులు నోటీసులో పేర్కొన్న విషయాలు తెలియక కార్యాలయానికి వెళ్ళడంలేదు. 2017 నవంబరులోహొ రాష్ట్ర సమాచార కమిషనరు బుద్దా మురళి తెలుగులో నోటీసులు ఇవ్వడానికి శ్రీకారం చుట్టారు అని ఒక ప్రముఖ పత్రికలో వార్త ప్రచురించారు. ఆ వార్త ఇప్పటికీ తెలంగాణ రాష్ట్ర సమాచార కమీషను వారి వెబ్ సైట్లో ఉంది.కానీ తెలుగు భాషలో ఎంతవరకు నోటీసులు ఇచ్చారు అనేది సమాచార హక్కు కార్యకర్తలందరికీ తెలిసిన విషయమే. సమాచార హక్కు చట్టంలోని సెక్షను 4 సబ్ సెక్షన్ 4 ప్రకారం సాధ్యమైనంత వరకూ తెలుగు భాషలో సమాచార లావాదేవీలు నిర్వహించాలి.ఇప్పటిదాకా దీన్ని పూర్తి స్థాయిలో అమలు చేయడం జరగనేలేదు. రెండేళ్ల క్రితం గంగాధర కిశోర్ కుమార్ అనే సమాచార హక్కు కార్యకర్త సమాచార హక్కు చట్టం కింద ఇస్తున్న తీర్పులు తెలుగులో ఎందుకు ఇవ్వడం లేదన్న ప్రశ్నకు తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్ ఇచ్చిన సమాధానం హాస్యాస్పదంగా ఉంది. రాష్ట్ర సమాచార కమీషను కార్యాలయంలో తెలుగు టైపిస్ట్ లేకపోవడం వలననే తెలుగులో సమాధానం ఇవ్వడం లేదని తెలియజేశారు. ఇదీ తెలుగు భాషపై తెలంగాణ రాష్ట్ర సమాచార కమేశన్ కు ఉన్న చిత్తశుద్ధి.

కమీషనర్లని నియమించకుండా చట్టాన్ని అమలు చేసేదెలా?

తెలంగాణ రాష్ట్ర సమాచార కమీషను గానీ తెలంగాణా ప్రభుత్వం గానీ రాష్ట్ర వ్యాప్తంగా సమాచార హక్కు చట్టం అమలుకు అవసరమైన చర్యలు ఎంత మేరకు తీసుకుంది అంటే నామ మాత్రంగానే అనే సమాధానం దొరుకుతుంది. సమాచార హక్కు చట్టంలో సెక్షను 26 ప్రకారంహొ పౌరుల కోసం సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉంటుంది.అయితే అధికారుల అవగాహన కోసం లక్షలు మంజూరు చేసే ప్రభుత్వం ప్రజలకు అవగాహన కోసం ఒక్క రూపాయి కూడా వెచ్చించడం లేదు. సహజంగా ప్రభుత్వాలకు ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉండడం ఇష్టం ఉండదు. చిన్న చిన్న విషయాలకు ప్రభుత్వ పథకాల ప్రచారాల కోసం కోట్లు ఖర్చు చేస్తారు గానీ సమాచార హక్కు చట్టం గురించి ఒక్క చిన్న ప్రకటన అయినా చేయరు. అతి శక్తవంతమైన సమాచార హక్కు చట్టాన్ని ఎలాంటి ప్రచారం లేకుండా చేసి శక్తి హీనంగా మారుస్తున్నారు. 2014 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర సమాచార కమీషను వార్షిక నివేదికలో వెల్లడించిన వివరాల ప్రకారం అప్పటి వరకూ ఉన్న ఉమ్మడి పది జిల్లాలలో కేవలం 73 అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు. అదికూడా ప్రభుత్వ అధికారులకు. ఇందులో పాల్గొన్న ప్రభుత్వ అధికారులు 1654 మంది మాత్రమే. పౌరులు చేసుకున్న 6(1) దరఖాస్తులు 67499 మాత్రమే. నాలుగు కోట్ల జనాభాను మించిన తెలంగాణ రాష్ట్రంలో సమాచార హక్కు చట్టం కింద వచ్చిన ఈ కొన్ని దరఖాస్తులు ఏపాటివి. దీనిని బట్టి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమాచార హక్కు చట్టంపై ఎంత నిబద్ధత కలిగి ఉందో అర్థం చేసుకోవచ్చు. వార్షిక నివేదికలు లేవు...చట్టం గురించి అవగాహన కార్యక్రమాలు లేవు... చట్టంపై ప్రచారం లేదు...అధికారులకు సరైన అవగాహన లేదు...చివరకు కమీషనర్ల నియామకం కూడా లేదు. వెరసి తెలంగాణ రాష్ట్ర సమాచార కమీషన్ కేవలం అలంకార ప్రాయంగా మిగిలిపోయింది.

అధికారం చేతులు మారినా కమిషన్ ఊసెత్తని ప్రభుత్వాలు

ఉన్న సమస్యలు చాలవన్నట్లు సంవత్సర కాలానికి పైగా తెలంగాణ రాష్ట్ర సమాచార కమీషన్ కార్యాలయంలో కమీషనర్ల కొరతతో సతమతమవుతోంది.ప్రస్తుతం రాష్ట్ర సమాచార కమీషనులో ఒక్క కమీషనరు కూడా లేదు. కమీషను మొత్తం ఖాళీగానే ఉంది.గత బిఆర్ఎస్ ప్రభుత్వం సమాచార కమీషనర్ల నియామకంపై శీతకన్ను చూపింది. కమీషనర్ల నియామకం జరుగుతుందని ఆశ పడ్డ సమాచార కార్యకర్తలకు ఆశాభంగం జరిగింది. కనీసం ప్రస్తుత ప్రభుత్వం అయినా సమాచార కమీషనర్ల నియామకం కోసం ప్రయత్నాలు చేస్తుందా లేదా అని సమాచార కార్యకర్తలు ఎదురు చూస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో అధికార పార్టీకి సమాచార హక్కు చట్టం దరఖాస్తులు పెట్టి ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టేందుకు ప్రయత్నించిన ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే సమాచార కమిషన్ ఊసే మర్చిపోయారు. ఇప్పటివరకూ కమీశనర్ల నియామకం గురించి తీసుకున్న చర్యలు నామమాత్రమే. ఎవ్వరూ పట్టించుకోక పోవడంతో వేల కొద్దీ దరఖాస్తులు పరిష్కారానికి నోచుకోకుండా మూలన పడ్డాయి.గతంలో ఉన్న కమీషనర్లు సమాచార హక్కు చట్టంపై చూపిన ప్రభావం నామమాత్రంగానే ఉంది. జరిమానాలు కూడా చాలా తక్కువ. సమాచార కమీషనర్లు ప్రభుత్వ అధికారులకు వత్తాసు పలుకుతున్నరని చాలా మంది సమాచార కార్యకర్తలు ఆరోపించారు. దానికి తగ్గట్లుగానే వేసిన జరిమానాలు సైతం మార్చి అపప్రదను మూటగట్టుకున్నారు.కేసు పిలుపుకు వెళ్లిన సమాచార హక్కు దరఖాస్తుదారులు చెప్పిన విషయాన్ని పూర్తిగా వినడానికి కూడా కమీషనర్లు ఆసక్తీ చూపడం లేదని చాలా మంది దరఖాస్తుదారులు బాహాటంగానే విమర్శించిన సందర్భాలు అనేకం చోటు చేసుకున్నాయి. కనీసం ఇప్పుడైనా ప్రభుత్వం నిజాయితీ పరులైన వారిని కమిషనర్లుగా నియమించాలని కోరుకుందాం.

## మందకృష్ణ మాదిగను మర్యాద పూర్వకంగా కలిసిన బక్కి వెంకటయ్య.



దుబ్బాక ప్రతినిధి, జనవరి27(తెలంగాణ పత్రిక):ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డును ప్రకటించింది.ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగను సోమవారం హైదరాబాద్ లో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మిట్టపల్లి సురేందర్, మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## రైతుల అకౌంట్లో రైతు భరోసా

### -సంతోషం వ్యక్తం చేస్తున్న నాగరాజు పల్లి రైతులు

నంగునూరు, జనవరి 27 (తెలంగాణ పత్రిక):పైలట్ ప్రాజెక్టు ఎంపిక గ్రామమైన నాగరాజు పల్లిలో రైతుల అకౌంట్లో రైతు భరోసా పడడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలలో భాగంగా పైలెట్ ప్రాజెక్టుగా మండలానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేశారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నాగరాజ్ పల్లి గ్రామాన్ని ఎంపిక చేశారు. గ్రామంలో 363 మంది రైతులు ఉండగా గ్రామానికి 38,12,875 రూపాయలు అకౌంట్ లో జమ కావాల్సి ఉంది. దశలవారీగా ఒకటి నుండి నాలుగు ఎకరాల వరకు వరుసగా పడుతుండడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు వీటితోపాటు ప్రభుత్వం అందించిన పథకాలన్నీ అమలు చేసే విధంగా చూడాలని గ్రామస్తులు కోరారు.

## బుగ్గారం మండల కేంద్రం లో పలువురిని పరామర్శించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్

జగిత్యాల జిల్లా:తెలంగాణ దినపత్రిక ప్రతినిధి 27–=01ః2025:బుగ్గారం మండల కేంద్రం లో ఇటీవల అనారోగ్యం తో మరణించిన దూస దేవయ్య, మొగిలి రాయలింగు మరియు హాస్పిటల్ లో చికిత్స పొంది ఇంటికి వచ్చిన చింతపండు పోసన్న ల కుటుంబాలను పరామర్శించిన బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్ వారితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## రంగనాయక సాగర్ కుడి కాలువ ద్వారా

# నీటిని విడుదల చేయాలి

### -ఈఈకి వినతిపత్రం అందజేసిన అక్కెనపల్లి రైతులు

నంగునూరు, జనవరి 27 (తెలంగాణ పత్రిక):రంగనాయకసాగర్ రిజర్వాయర్ కుడి కాలువ ద్వారా నీటిని విడుదల చేయాలని కోరుతూ మండల పరిధిలోని అక్కెనపల్లి గ్రామానికి చెందిన సుమారు వంద మంది రైతులు సోమవారం ఇరిగేషన్ శాఖ ఈఈ గోపాలకృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ భూగర్భ జలాలు అడుగంటి పోయాయని, మరి కొద్ది రోజుల్లో నీటిని విడుదల చేయకపోతే తమ యాసంగి పంట పొలాలు ఎండిపోయే పరిస్థితి వస్తుందన్నారు. అధికారులు స్పందించి వెంటనేకుడి కాలువ ద్వారా నీటిని విడు దల చేయాలని రైతులు కోరారు. ఈ విషయంపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు సైతం స్పందించారని, వెంటనే ఇరిగేషన్ అధికారులకు ఫోన్ ద్వారా తమ పరిస్థితిని తెలియజేశారన్నారు. ఇరిగేషన్



అధికారులు ఫిబ్రవరి మొదటి వారంలో నీటిని విడుదల చేస్తామని చెప్పారన్నారు. తమ పంట పొలాలు ఎండిపోకముందే అధికారు రాష్ట్ర ఆయిల్ పామ్ రైతుల సంక్షేమ సంస్థ ఉపాధ్యక్షుడు ఎడ్ల సోమిరెడ్డి, అక్కెనపల్లి రైతులు తిప్పని నాగేందర్, సంద సుధాకర్, శ్రీనివాస్, జక్కిరెడ్డి సత్యనారాయణరెడ్డి, పాతూరి సత్య నారాయణరెడ్డి, వెంకటేష్, యాదగిరి పాల్గొన్నారు.

## వ్యాపారస్తులు కోసం రోడ్డు తగ్గింపు !

## పట్టణ అభివృద్ధిని అడ్డగిస్తున్నారని కలెక్టర్ కీ ఫిర్యాదు


**- ఎమ్మెల్యేను కలిసిన ఫలితం శూన్యమే అంటున్న గ్రామస్తులు- దుష్టశక్తులపై యుద్ధ పోరు అంటూ యువకులు ముందడుగు- అన్నపురెడ్డిపల్లి రింగ్ రోడ్డు నిర్మాణంపై ఉత్కంఠం**






అన్నపురెడ్డిపల్లి గ్రామస్తులు మీడియా ముఖ్యంగా తెలిపారు

అన్నపురెడ్డిపల్లి.జనవరి 27. (తెలంగాణ పత్రిక):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం లోని అన్నపరెడ్డి పల్లి పట్టణంలోని రహదార నిర్మాణంలో కొందరు వ్యాపారస్తుల కోసం అభివృద్ధి జరగకుండా ఉండేందుకు ముందుగానే రాజకీయ నాయకులతో ఓ ఒప్పందాన్ని కుదుర్చుకొని తదుపరి రోడ్డు నిర్మాణాన్ని తగ్గించేందుకు అన్ని రకాలుగా ప్రయత్నిస్తున్నప్పటికీ గ్రామస్తులు మాత్రం పట్టణానికి ఆనుకొని దేవాలయాలు మరియు ప్రభుత్వ కాలేజీలు ప్రభుత్వ హాస్టల్స్ స్కూల్లో ఉన్నాయని ప్రధాన రహదారి కావడంతో వ్యాపారనికి వేలకొద్దీ ప్రజలు విక్రయాలు జరిపిస్తుంటారని ఇటువంటి సందర్భంలో రోడ్డు విస్తరణ లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడే సమస్య ఉంటుందని ఇది ఎలా ఉండగా అన్నపురెడ్డిపల్లి పట్టణంలోని కొందరు వ్యాపారస్తులు తమ భవనాలకు ముప్పు వాటిల్లుతుందని భయంతో ముందుగానే రాజకీయ నాయకులను కలవడం వారి ద్వారా 50 అడుగుల సర్వేన్ని 33 అడుగులకు మార్చడం జరిగిందని ఇటువంటి దానిపై సోమవారం కలెక్టర్ కార్యాలయంలో రోడ్డు విస్తరణలో ఎలాంటి అక్రమాల కు తావు ఉండకూడదని కలవడం జరిగిందని దీనికి అవసరమైతే పట్టణంలో ఉన్న యువతి అంతా నడుం కట్టి యుద్ధాన్ని సైతం చేసే ప్రయత్నం కొనసా గుతామని



## మండల వ్యాప్తంగా ఘనంగా 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



కొడిమ్యాల జనవరి 26. తెలంగాణ పత్రిక..కొడిమ్యాల మండల వ్యాప్తంగా 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు.స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో రమేష్. ఆవిష్కరించగా. ఎంపిడిఓ కార్యాలయంలో స్వరూప. పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ సందీప్. మండల వ్యవసాయ అధికారి. పి జ్యోతి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్య ఆరోగ్య అధికారిని, డాక్టర్ పరమేశ్వరి. తెలంగాణ మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ వేణు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గెజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయురాలు విజయేంద్ర., కొడిమ్యాల గ్రామ పంచాయితీ కార్యాలయం లో ఈఓ వంశి వర్ధన్, మండల పరిధి గ్రామ పంచాయితీలలో స్థానిక పంచాయితీ కార్య దర్శులు కోడిమ్యాల ఐక్య సంఘంతో పాటు వివిధ కుల సంఘాల భవనాలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జెండా ఆవిష్కరణ అనంతరం ర్యాలీ నిర్వహించారు.పాఠశాల ఆవరణలో గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

## మున్సిపాలిటీల ప్రత్యేక అధికారిగా జిల్లా అదనపు కలెక్టర్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జనవరి 27 (తెలంగాణ పత్రిక): రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కలెక్టర్ కార్యాలయంలోని తన చాంబర్లో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ –లోకల్ బాడీస్ అబ్దుల్ హమీద్ సోమవారం సిద్దిపేట, దుబ్బాక, హుస్నాబాద్, గజ్వేల్ %ఄ% చేర్యాల మున్సిపాలిటీల ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. హుస్నాబాద్, దుబ్బాక, గజ్వేల్, చేర్యాల మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

# అటకెక్కిన ఆరు గ్యారంటీలు

## మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు





పినపాక ఆర్ సి,, జనవరి 27,,తెలంగాణ పత్రిక :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ఎస్ కె టి ఫంక్షన్ హాల్ నందు మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశనికి హాజరైనా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు మాట్లాడుతూజి సంక్షేమ పథకాల అమలులో అర్హులకు న్యాయంచేయకుంటే పోరాటమే,ప్రజా పాలన గ్రామసభ దరఖాస్తుల స్వీకరణ కేవలం ప్రజలను ముంచటం కోసమే అని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లుల సెలక్షన్ లిస్ట్ అంతా తప్పులు చేశారు అర్హులైన పేదలందరికీ కేటాయించలేదు కాంగ్రెస్ పార్టీ ఏడాది గా దరఖాస్తులను స్వీకరిస్తూ టైంపాస్ పాలన చేస్తూ ప్రజలను గోసపెడుతుంది. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులను గుర్తించడానికి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న గ్రామసభలు లబ్ధిదారులు ఎంపికలో అవకతవకలు జరుగుతున్నాయని అన్నారు .గ్రామ సభలు ప్రజలకు భరోసా ఇచ్చే విధంగా జరగలేదని అర్హులను గుర్తించడం లో ప్రభుత్వం వైపు నుండి స్పష్టత లోపించడమే ఇందుకు కారణం అని అన్నారు. ప్రజా పాలన దరఖాస్తు చేసుకున్న ఇల్లు రేషన్ కార్డులు లేని ప్రజలు తమకు రేషన్ కార్డు ఇల్లు ఇళ్ల స్థలాలు లేవని స్పష్టంగా పేర్కొన్నారు..అలాగే ప్రభుత్వం నిర్వహించిన సామాజిక ఆర్థిక సర్వేలో కూడా ఇల్లు ఇళ్ల స్థలాలు లేని వారు మరియు రేషన్ కార్డులు లేని వారిని గుర్తించి వారి ఇళ్ళ ముందు ఫోటోలు కూడా తీశారని దీని వలన ప్రజలు తమకు ఇల్లు రేషన్ కార్డులు మంజూరయ్యాయని సంతోషం వ్యక్తం చేశారని కానీ వార్డు సభలలో పూర్తిస్థాయి అర్హులుగా ఉన్న వారి పేర్లు కూడా రాలేదని దీని వలన ప్రజలు ఆందోళన చెందుతున్నారని ఆయన ఆరోపించారు.అధికారులు ఇంటింటికి వెళ్లి సర్వే చేసి అర్హులు ఎవరో గుర్తించి లిస్టు తయారు చేసినప్పటికీ అర్హుల జాబితాలో పేరు లేని వారిని మరల దరఖాస్తు చేసుకోండి అంటూ మోసం చేస్తున్నారని ఆయన ఆరోపించారు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం నిభందనలు పేరుతో కుదించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.భూమి లేని ప్రతి పేదవాడికి ఈ పథకం వర్తింప చేయాలని డిమాండ్ చేశారు.ఇలా తూతూ మంత్రంగా వార్డు సభల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నామని గొప్పలు చెప్పుకోవడం తప్ప అర్హులకు న్యాయం జరిగే విధంగా సభలు ఉండట్లేదని ఆయన ఆరోపించారు.కె సి ఆర్ కల్యాణ లక్ష్మి పథకం ద్వారా లక్ష రూపాయలు ఇస్తే దానితో పాటు తులం బంగారం అని ప్రకటించి సంవత్సరం కాలం అవుతుంది కాని ఇంత వరకు తులం బం గారం లేదు వెండి గిన్నె లేదు అని ఆరోపించారు...రాబోయే పంచాయతీ ఎన్నికల జిమ్మిక్కు లాగానే ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహిస్తుంది తప్ప ప్రజలకు లబ్ధి చేకూరేలా ప్రణాళిక బద్ధంగా లబ్ధిదారులు ఎంపిక లేదని ఆయన ఆరోపించారు.దరఖాస్తు విధానం పేరుతో కాలయాపన చేయకుండా అర్హులను గుర్తించి సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారిలో కూడా అర్హులను గుర్తించే ప్రక్రియ చేపట్టి సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు..ప్రజలు పెట్టిన దరఖాస్తుకు ప్రభుత్వం జవాబుదారీగా వ్యవహరించాలని సూచించారు.అర్హులకు అన్యాయం జరిగితే ప్రజలను కలుపుకొని పోరాటాలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరిం చారు...ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 420 హామీలను నెరవేర్చకపోతే రాబోయే రోజుల్లో తీవ్ర ఉద్రిక్తత ఏర్పడుతుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

# కొత్త ధాం రాజ్ పల్లి లో రైతు సంబురాలు



మల్లాపూర్ జనవరి 27 2025 (తెలంగాణ పత్రిక)రైతు భరోసా నిధుల విడుదల చేయడంతో పలువురు రైతుల కళ్ళలో ఆనందం కనిపించింది.. ఎన్నో రోజుల కల నేరివేరినందుకు రైతులు సంతోషం వ్యక్తం చేశారు..ఇ కార్యక్రమం లో రైతు నాయకులు పన్నల. రాజ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బద్దం.సుధాకర్,నాయకులు నిగ రవి,సుధాకర్,శ్రీధర్,రమేష్, పోషన్న,రాజేంద ర్,తదితరులు పాల్గొన్నారు

# ముగ్గురు ద్విచక్ర వాహనాల దొంగల అరెస్టు




నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి27:దొంగతనాలు చేయడానికి అంగవైకల్యం అడ్డు కాదని ఓదొంగ నిరూపించారని ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి తెలిపారు.సోమవారం జిల్లా కేంద్రంలోని ఏసీపీ కార్యాలయంలో వరుస బైక్ ల చోరీలకు పాల్పడుతున్న ముగ్గురు నేరస్తులను పట్టుకున్నట్లు విలేకరుల సమావేశంలో ఆయన తెలిపారు. ఏసీపీ అందించిన వివరాల ప్రకారం తాడెంఅనిల్ కుమార్,ద్యావంగుల సంతోష్, వొల్లెపు గోపి లు మద్యం కు బానిసలై,జల్సాలకు పోయి నగరం లో వరుస బైక్ ల దొంగతనాలకు పాల్పడుతున్నారని,పాలిటెక్నిక్ కళాశాల ముందు పార్క్ చేసిన బైకు దొంగతనం కావడంతో ఫిర్యాదు దారుడు మూడో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కం కంటేశ్వర్ ప్రాంతంలో మూడో పోలీస్ స్టేషన్ ఎస్సై హరిబాబు,సిబ్బందితో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒక వ్యక్తి వారిని చూసి బైకు పై పారిపోతుండగా పట్టుకొని విచారించగా సదరు వ్యక్తి చెవిటి,మూగ కావడంతో సైగల ద్వారా వివరాలు అడగగా జల్సాల కోసం తాను బైక్ లు దొంగతనం చేస్తున్నట్లు ఒప్పుకున్నాడని తెలిపారు.దొంగలను పట్టుకోవడంలో చాకచక్యం ప్రదర్శిం చిన సిఐ,ఎస్సై హరిబాబు, సిబ్బందిలను అభినందించి రివార్డు కొరకు సిపి కి నివేదిస్తామన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలకు పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



తెలంగాణ పత్రిక, నల్లగొండ జనవరి 27:ఈనెల 29 నుండి ఫిబ్రవరి 22 వరకు, అలాగే మార్చి 5 నుండి మార్చి 25 వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల ప్రాక్టికల్, థియరీ పరీక్షలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు.ఇంటర్మీడియట్ ప్రాక్టికల్, థియరీ పరీక్షల నిర్వహణపై సోమవారం ఆమె ప్రజావాణి కార్యక్రమం అనంతరం సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సంవత్సరం నిర్వహించనున్న ఇంటర్మీడియట్ రెగ్యులర్ ,ఒకేషనల్ ప్రాక్టికల్ పరీక్షల సందర్భంగా ప్రతి ల్యాబ్ లో తప్పనిసరిగా 2 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆమె ఆదేశించారు.ప్రభుత్వ కళాశాలలో నిర్వహించే ప్రాక్టికల్ పరీక్షలకు ల్యాబులలో ప్రభుత్వం సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తుందని, ప్రైవేటు కళాశాలల్లో నిర్వహించే ప్రాక్టికల్ పరీక్షలకు ల్యాబులలో తప్పనిసరిగా యాజమాన్యాలు ఏర్పాటు చేయాలని ఒక వేళ లేనట్లయితే ఆ కళాశాలలకు ప్రాక్టికల్ ,థియరీ పరీక్షల కేంద్రాలను రద్దు చేయడం జరుగుతుందని ఆమె హెచ్చరించారు.ఈనెల 29న ఎథికల్, హ్యూమన్ వాల్యూస్ ఎగ్జామినేషన్ ,30న ఎన్విరాన్మెంటల్ ఎడ్యుకేషన్ ఎగ్జామినేషన్, ఈనెల 31 మరియు ఫిబ్రవరి 1న ఇంగ్లీష్ ప్రాక్టికల్ ఎగ్జామినేషన్ పరీక్షలు ఉ ంటాయని తెలిపారు .ఫిబ్రవరి 3 నుండి 22 వరకు ప్రథమ, ద్వితీయ సంవత్సరానికి సంబంధించి ప్రతిరోజు రెగ్యులర్,ఒకేషనల్ విద్యార్థులకు రెండు పూటల ఉదయం 9 నుండి 12 వరకు, తిరిగి మధ్యాహ్నం 2 నుండి 5 గంటల వరకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. పరీక్షల నిర్వహణకు జిల్లా స్థాయిలో కమిటీని ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు.అలాగే మార్చి 5 నుండి 25 వరకు నిర్వహించే ఇంటర్మీడియట్ థియరీ పరీక్షలకు కూడా ఏర్పాట్లు చేయాలని, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, తాగునీరు, బందోబస్తు, జిరాక్స్ కేంద్రాల మూసివేత ,144 వ సెక్షన్ విధింపు, తదితర విషయాలపై సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దశ్రునాయక్, జిల్లా పరిశ్రమల అధికారి కోటేశ్వరరావు,గృహ నిర్మాణ శాఖ పీడీ రాజకుమార్, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

# ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన భిక్కనూర్ ఎస్బిఐ కస్టమర్ సర్వీస్ పాయింట్ కైరం కొండ అంజయ్య



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 27.కామారెడ్డి జిల్లా భిక్కనూర్ గ్రామంలో ఎస్బిఐ కస్టమర్ సర్వీస్ పాయింట్ కైరాం కొండ అంజయ్య జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కైరం కొండ అంజయ్య మాట్లాడుతూ బిక్కనూరు గ్రామంలో 18/1/2018 సంవత్సరంలో కస్టమర్ సర్వీస్ పాయింట్ తీసుకోవడం జరిగిందని. రూరల్ అగ్రిమెంట్ 2020 సంవత్సరం వరకు 13 వందల రూపాయలు సామాజిక ఇన్సూరెన్స్ చేయించడం జరిగిందని. దాని యొక్క కమిషన్ కూడా ఇవ్వలేదని2020 సంవత్సరంలో ఫిబ్రవరి నెల కమిషన్ సంవత్సరంలో ఆర్ బి ఓ కార్యాలయంలో అశోక్ చౌహన్ భిక్కనూరు ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ కలిసి వేరే పాయింటు ఇస్తామని అంటే ఇవ్వద్దని ఆర్జీ పెట్టుకోవడం జరిగిందని. దానిని లెక్కచేయకుండా ఇంకొక కస్టమర్ కు సర్వీస్ పాయింట్ ఇవ్వడం జరిగిందని దీనివలన నాకు ఆర్థికంగా మానసికంగా నష్టం జరుగుతుందని రీజినల్ మేనేజర్ రవీందర్ ని ఎన్నిసార్లు మొరపెట్టుకున్న వేరే పాయింట్ వారికి సపోర్ట్ చేస్తున్నారని, నన్ను పట్టించుకోవడంలేదని నేను గట్టిగా అడిగినందుకు నీవు ఏం చేసుకుంటావో చేసుకో ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో అంటున్నాడని నేను నష్టపోయిన కమిషన్ తో పాటు పాత కమిషన్ ఇప్పటివరకు ఇవ్వాలని, 2020 సంవత్సరం నుండి 2025 వరకు రూరల్ అగ్రిమెంట్ ఉండగా సెమీ అర్బన్ కమిషన్ ఇస్తున్నారని దీని ద్వారా నేను ప్రతినెల 20 శాతం నష్టపోవడం జరుగుతుందని ఇవన్నీ లెక్కలోకి తీసుకొని నాకు న్యాయం చేయించాలని ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ ని వేడుకోవడం జరిగిందని, జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి వెంటనే తగిన న్యాయం చేస్తామని చెప్పారని అన్నారు.

# మధ్యాహ్న భోజనం వర్కర్లకు 10వేల వేతనం ఇవ్వాలి

# ప్రతి విద్యార్థికి రూ 25మెనూ చార్జీలు చెల్లించాలి

## మధ్యాహ్న భోజనం వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సంగం పద్మ

## సమస్యలు పరిష్కరించాలని జిల్లా విద్యాశాఖాధికారికి మధ్యాహ్న భోజనం వర్కర్ల వినతి




జగిత్యాల ప్రతినిధి : మధ్యాహ్నం భోజనం వంట చేసే వర్కర్లకు ఎన్నికల ముందు కాంగ్రెస్ నాయకుల హామీ మేరకు నెలకు రూ10వేల వేతనం ఇవ్వాలని అలాగే మార్కెట్ ధరలకు అనుగుణంగా ప్రతి విద్యార్థికి 25రూపాయలు మెన్ చార్జీలు చెల్లించాలని, ఇప్పుడు చెల్లిస్తున్న రేట్లతో వంట చేయలేమని మధ్యాహ్నం భోజనం వర్కర్స్ యూనియన్ జగిత్యాల జిల్లా అధ్యక్షురాలు సంగం పద్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి గుగ్గిళ్ల శారదలు తెల్చి చెప్పారు. ఏ ఐ టీ యు సీ అనుబంధ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం మధ్యాహ్న భోజన వర్కర్లతో కలిసి జిల్లా అధ్యక్షురాలు సంగం పద్మ, ప్రధాన కార్యదర్శి గుగ్గిళ్ల శారద, యూ. రాజు, కె. జగన్,ఏఐటీ యూసీ నాయకులు జగిత్యాల జిల్లా విద్యాధికారికి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పద్మ, శారదలు మాట్లాడుతూ మార్కెట్లో కోడిగుడ్డు ధర 8 రూపాయలుంటే ప్రభుత్వం 5 రూపాయలు చెల్లిస్తుందని ఒక్క కోడిగుడ్డుకు 3 రూపాయలు నష్టంతో మధ్యాహ్న భోజనం వర్కర్లు విద్యార్థులకు అందించలేరని, ప్రభుత్వమే కోడిగుడ్లను సరఫరా చేయాలన్నారు. మార్కెట్ ధరలకనుగుణంగా మెనూ చార్జీలు లేనందున రెండు కూరలతో భోజనం పెట్టలేరని ఆయన పేర్కొన్నారు. వంట కార్మికులను తొలగించకుండా జిఓ జరిచేయాలని వారు డిమాండ్ చేశారు. వంట సందర్భంగా కార్మికులకు జరుగుతున్న ప్రమాదాల కోసం ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలన్నారు. గత 9నెలలుగా పెండింగులో ఉన్న కోడిగుడ్డు బిల్లులను వంట కార్మికులకు వెంటనే చెల్లించాలని పద్మ, శారదలు ప్రభుత్వాన్ని కోరారు.విద్యార్థులకు రాగి జావ చేయడానికి ప్రభుత్వం ఎలాంటి పారితోషికం ఇవ్వడం లేనందున జావా పిల్లలకు అందించలేమని వారు తెలిపారు. అంతకుముందు జిల్లా కలెక్టరెట్ వద్ద మధ్యాహ్నం భోజనం వర్కర్లు, ఏఐటీ యూ సీ నాయకులు కలిసి సమస్యలు పరిష్కరించాలని ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు,జిల్లా ఉపాధ్యక్షులు మునుగురి హన్మంత్, భూమేష్, జగిత్యాల జిల్లా ఇంచార్జి వెన్న మహేష్, మధ్యాహ్న భోజనం వంట కార్మికులు శారద, బీ.లక్ష్మి, మల్లేశ్వరి,కె.లక్ష్మి,జరినబేగం,లత,రాధ,అనూష,పద్మ, దేవక్క,హారిక,రజిత, జయశ్రీ, గంగు,కవిత,భాగ్య,లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# భూమి సాగును అడ్డుకుంటున్న వ్యక్తులకు నోటీసులు

## - బైండోవర్ చేసేందుకు చర్యలు -గుట్రాజ్ పల్లె రైతు గంగయ్యకు తహసీల్దార్ హామీ -

## జిల్లా ఎస్పీ ఆదేశాలతో బాధితుడికి రెవెన్యూ అధికారుల బాసట:దళిత రైతు



గత కొన్నేళ్లుగా సాగు చేసుకుంటున్న వ్యవసాయ భూమిని కొందరు వ్యక్తులు అడ్డుకుంటూన్నారని బాధితుడు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ కు పిర్యాదు చేయడంతో రెవెన్యూ అధికారులు ఆయనకు బాసటగా నిలిచిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. నా భూమిలో నాటువేయకుండా చేస్తున్నారని నేను మొఖాపైకి వెళ్లేలా చూడాలని జగిత్యాల రూరల్ మండలం గూట్రాజ్ పల్లె గ్రామానికి చెందిన దళిత రైతు కల్లేపల్లి గంగయ్య జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ను సోమవారం వేడుకున్నారు. స్పందించిన ఎస్పీ జగిత్యాల రూరల్ తహసీల్దార్ కు ఫోన్ చేసి గంగయ్య సమస్యను పరిష్కరించాలని అదేశించారని గంగయ్య విలేకరులకు తెలిపారు. సోమవారం ప్రజావాణిలో సమస్యకు పరిష్కారం చూపాలని కోరుతూ గంగయ్య అదనపు కలెక్టర్ బి ఎస్ లత కు వినతిపత్రం ఇవ్వగా జిల్లా ఎస్పీని కలవాలని ఆమె సూచించడంతో ఎస్పీని కలిసి విన్నవించగా తహసీల్దార్ కు ఫోన్ చేయడంతో గంగయ్య రూరల్ తహసీల్దార్ ను కలిసి జరిగిన సంఘటన వివరించగా అడ్డుకుంటున్న వ్యక్తులకు 3 రోజుల్లో నోటీసులు ఇస్తామని చెప్పారని గంగయ్య వివరించారు. కల్లేపల్లి గంగయ్య తెలిపిన వివరాల ప్రకారం... గూట్రాజ్ పల్లి గ్రామంలో 439/12 సర్వేనంబర్ లో 19 గుంటల పట్టభూమి ఉండగా దానికి అనుకుని ఉన్న కొంత భూమిని తహసీల్దార్ సూచించిన మ్యాప్ ప్రకారం చదును చేసుకుని గత కొన్నేళ్లుగా సాగుచేసుకుంటు%శీ%టే మా గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు కల్లేపల్లి లచ్చయ్య, గంగాధర్, గంగవ్వ, గౌరవ్వలు అడ్డు వస్తున్నారని వారికి మా గ్రామానికి చెందిన మాజీ ప్రజాప్రతినిది సహకరిస్తు ఇబ్బందులకు గురి చేస్తుండడంతో నేను పొలం నాటువేసుకోలేదని తెలిపారు. అడ్డుకుంటున్న విషయమై జగిత్యాల రూరల్ పోలీసు స్టేషన్లో పిర్యాదు చేసిన ఆ నాయకుడి ప్రోద్భలంతో ఎవరిని దున్నకుండా చేస్తున్నాడని పోలీసులకు పిర్యాదు చేస్తే వారిపై కేసులు నమోదు చేసినప్పటికీ నన్ను ఇబ్బందులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. అట్టి భూమిపై ఆధారపడి మా కుటుంబం జీవనం సాగిస్తున్నామని, భూమిని సాగుచేసుకునేలా చూడాలని జిల్లా ఎస్పీ సూచనల మేరకు గంగయ్య జగిత్యాల రూరల్ తహసీల్దార్ ను సోమవారం కలిసి సమస్య విన్నవించగా అట్టి వ్యక్తులకు నోటీసులు పంపించి బైండొవర్ చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని గంగయ్య తెలిపారు.

# అంగరంగ వైభోగంగా వీడ్కోలు సన్మాన మహోత్సవం



సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక జనవరి 27:సూర్యాపేట పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిల్ పాలకవర్గం ఐదు సంవత్సరాల పదవి కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్ ఏర్పాటుచేసిన ఆత్మీయ వేడుకోలు సన్మాన మహెూత్సవ కార్యక్రమానికి హాజరైన మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ తో పాటు మున్సిపల్ కౌన్సిల్ పాలకవర్గం. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ గడిచిన ఐదు సంవత్సరాలు సూర్యాపేట పట్టణ అభివృద్ధికి నాకు సహకరించిన కౌన్సిల్ పాలకవర్గానికి మున్సిపల్ అధికారులకు శానిటేషన్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా ఈ పాలకవర్గం సూర్యాపేట చరిత్రలోనే ఎంతో ఆదర్శంగా ఉంటుంది అని అన్నారు. ఎందుకంటే కరోనా వ్యాధి వ్యాపిస్తున్న లెక్కచేయకుండా ప్రజల్లో ఉండి ప్రజల ప్రాణాలు కాపాడి అదేవిధంగా ఎన్నో నిలిచిపోయే ఉన్నత కార్యాలయాలు, మెడికల్ కాలేజ్ మినీ ట్యాంక్ బండ్ లాంటివి మరెన్నో నిర్మించి సూర్యాపేటకు బహుమతిగా అందించాము అని అన్నారు. ఈ ఐదు సంవత్సరాలు ప్రజల్లో ఎలా ఉన్నారో ఇకపై కూడా ప్రజల్లో ఉండి ప్రజల సమస్యలను నెరవేరుస్తూ మరల ప్రజల ఆశీర్వాదాలతో విజయం సాధించి కౌన్సిల్ పాలకవర్గంలో నిలుస్తారని ఆశిస్తున్నాను అని అన్నారు. తదన అనంతరం కౌన్సిలర్ అందరూ వారి వారి అనుభవాలను తెలియజేస్తూ వారిని గెలిపించిన ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మున్సిపల్ కమిషనర్ గౌరవ కౌన్సిలర్ల పదవీకాలం తీరిన మీరు చింతపడాల్సిన అవసరం లేదు మీరు ప్రజలకు అధికారులకు మార్గదర్శకులుగా ఉంది ప్రజల సమస్యలు ఎప్పుడు తీసుకువచ్చిన వాటిని నెరవేర్చుటకు నేను మా అడ్మినిస్ట్రేటివ్ మీకెప్పుడు అందుబాటులో ఉంటాము అని కమిషనర్ అన్నారు. తదనంతరం గౌరవ కౌన్సిలర్లు అందరికీ సన్మానం చేసి వారి చిత్రపటాలను అందజేసి గౌరవించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ఈ ఈ కిరణ్, డి ఈ సత్య రావు, రెవెన్యూ ఆఫీసర్ కళ్యాణి,శానిటేషన్ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఆర్ ఐ గౌస్, టిపిఓ సోమయ్య, ఇంజనీరింగ్ సెక్షన్ ఎస్ ఎస్ ప్రసాద్, వార్డ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

## శాసన మండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి




సూర్యాపేట జిల్లా తెలంగాణ పత్రిక జనవరి 27:తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ విద్యా రంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని శాసనమండలి సభ్యులుఅలుగుబెల్లి నర్సిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం టీఎస్ యుటిఎఫ్ సూర్యాపేట జిల్లా కార్యాలయంలో సూర్యాపేట డివిజన్లోని ముఖ్య కార్యకర్తల సమావేశం టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎన్ సోమయ్య అధ్యక్షతన జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడుతూ,దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న వివిధ సప్లమెంటరీ బిల్లు లైన సంపాదిత సెలవులు ,జిపిఎఫ్ రుణాలు, మెడికల్ రియంబర్స్మెంట్ ,పెన్షన్ బకాయిలను వెంటనే ఆర్థిక శాఖ ద్వారా క్లియర్ చేయాలని సూచించారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు సంబంధించి ఆరోగ్య కార్డులు, మంజూరు చేయాలని, పదోన్నతులు కల్పించాలని, జీరో వన్ జీరో వేతనాలు అమలు ,ఉపాధ్యాయుల ప్రమోషన్లు అమలు చేయాలని సూచించారు. ప్రీ ప్రైమరీ తరగతులను అంగన్వాడీల్లో కాకుండా ప్రాథమిక పాఠశాలలోనే నిర్వహించాలని తెలిపారు. కేజీబీవీ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు టైం స్కేల్ వర్తింపచేయాలని మరియు వివిధ రకాల సెలవులను వర్తింప చేయాలని సూచించారు. వివిధ మేనేజ్మెంట్ లోని గురుకుల పాఠశాలలో పనివేళలను సరిచేయాలని, గురుకుల పాఠశాల పారిటీ స్కేల్స్ అమలు చేయడంతో పాటు ఉపాధ్యాయులకు ఆరోగ్య కార్డులు మంజూరు చేయాలని తెలియజేశారు. ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ రాములు, సూర్యాపేట జిల్లా టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ అనిల్ కుమార్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ జే యాకయ్య జిల్లా ఉపాధ్యక్షులు కె అరుణ భారతి జిల్లా కోశాధికారి జి వెంకటయ్య జిల్లా కార్యదర్శి బి ఆడం వి రమేష్ సిహెచ్ రమేష్ డిలాలు జి శోభారాణి సిహెచ్ వీరారెడ్డి ఆర్ శీను పి అభినవ్ పి కరుణాకర్ రెడ్డి, పి నాగేశ్వరరావు, ప్రవీణ్ కుమార్ ,ఏ శీనయ్య కే సీనయ్య ,డి దయాకర్ ,కె రాజన్న ,ఎం వంశీ, ధారాభిక్షం,ఆర్ సత్యనారాయణ కే ఉదయభాస్కర్ సైదా తదితరులు పాల్గొన్నారు టీఎస్ యుటిఎఫ్ సూర్యాపేట జిల్లా కమిటీ

# అత్యాయత్నానికి ప్రయత్నించిన వ్యక్తుల్ని కఠినంగా శిక్షించాలి

### మరణాయుధాలతో నా కుమారుడు పై అత్యాయత్నానికి ప్రయత్నించిన వ్యక్తుల్ని కఠినంగా శిక్షించాలి

### విలేకరుల సమావేశంలో కొండపల్లి వీర లంకన్న

**తెలంగాణ పత్రిక ప్రతినిధి/** ఖమ్మం జనవరి 21న మరణాయుధాలతో నా కుమారుడైన కొండపల్లి రాంప్రసాద్ (32) పై విచక్షణ రహితంగా దాడి చేసి, హత్యాయత్నానికి ప్రయత్నించిన పస్త%శీ% కృష్ణ(40), పస్త%శీ% శ్రీకాంత్(28), వ్యక్తులపై హత్యాయత్నం కేసు నమోదు చేసి, కఠినంగా శిక్షించాలని తండ్రి కొండపల్లి వీర లంకన్న, స్థానికంగా సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో పోలీస్ అధికారులను వేడుకున్నారు. వివరాల్లోకి వెళితే... పాత కక్షలు నేపథ్యంలో..ఖమ్మం పార్శి బంధం ఏరియా పరిధిలో నివాసం ఉంటున్న, కొండపల్లి రాంప్రసాద్ ను ఈనెల 21న వరంగల్ కు చెందిన పస్తం కృష్ణ, పస్తం శ్రీకాంత్ లు మధ్యాహ్నా ఎవరూ లేని సమయంలో ఇంట్లోకి చొరబడి మరణాయుధాలతో తలపై విచక్షణ రహితంగా దాడి చేశారు. ప్రస్తుతం రాంప్రసాద్ హైదరాబాద్ రక్షా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. కొండపల్లి రాంప్రసాదు తండ్రి కొండపల్లి వీర లంకన్న మీడియాతో మాట్లాడుతూ... గత 40 ఏళ్లలో మా బుడగ జంగాల కుల సంఘంలో ఇలాంటి దాడిని ఎన్నడూ చూడలేదన్నారు. వరంగల్లో నివాసం ఉంటున్న ఇద్దరు వ్యక్తులు నా కుమారుడి ఇంట్లోకి చొరబడి విచక్షణ రహితంగా దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.



ఈ ఘర్షణ పై స్థానిక ఖమ్మం వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసామని, పోలీసు వారు ఎఫ్ ఐ ఆర్ నెంబర్: 37/2025 కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు. మాకు ఉన్న సమాచారం మేరకు బి.ఎన్.ఎస్ సెక్షన్ 118(2) దాడి చేసిన వ్యక్తులపై పోలీసులు కేసు నమోదు చేశారని, ప్రస్తుతం నా కుమారుడు కొండపల్లి రాంప్రసాద్ స్పృహలో లేదని, కేసు తీవ్రత దృష్ట్యా నిందితులపై అత్యాయత్నం కేసు నమోదు చేసి, రిమాండ్ చేయాలని పోలీసువారికి విజ్ఞప్తి చేశారు. నిందితులపై గతంలో అనేక కేసులు ఉన్నాయని, వాటిని దృష్టిలో ఉంచుకొని నిందితులపై బలమైన సెక్షన్స్ నమోదు చేయాలని పోలీసు వారిని కోరారు. ఈ కార్యక్రమంలో తండ్రి కొండపల్లి వీర లంకన్న, సోదరులు సత్యనారాయణ, వీరభద్ర రావు, సోదరి సిరిగిరి కళ్యాణి, వదినలు మంగమ్మ, లక్ష్మి, కొండపల్లి రమేష్ బాబు, కొండపల్లి ముత్తయ్య, పస్తం దుర్గారావు, లింగా భాయ్ తదితరులు పాల్గొన్నారు.

# మరంపల్లి ప్రధాన రహదారిలో రాత్రి వేళలో కుక్కల స్వైర విహారం

### ఫ్యాక్టరీ డ్యూటీకి వెళ్లి వచ్చే వారిని వెంటాడుతున్న కుక్కలు





**తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి జనవరి 27**మఠంపల్లి మండల కేంద్రంలోని ప్రధాన రహదారిలో వీధుల వెంట రాత్రి వేళలో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయని ఫ్యాక్టరీకి బైకులపై వెళ్లి వచ్చే వారిని వెంటాడడం వల్ల బైకుల మీద నుండి కింద పడ్డ సంఘటన ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. అలాగే గ్రామంలో నిత్యం చికెన్,మటన్ సెంటర్ ల వద్ద గుంపులు గుంపులుగా కుక్కలు ఉండటం వల్ల మాంసాన్ని తీసుకువెళ్లే వారిని కూడా వేధిస్తున్నాయని గ్రామంలో చిన్నపిల్లలు ఉదయం పాఠశాలకు వెళ్లాలన్న రాత్రి వేళల్లో షాపులు వద్దకు వెళ్లి ఏదైనా కొని తెచ్చుకోవాలన్న నానా ఇబ్బందులు పడుతున్నారని పిల్లలను బయటికి పంపించాలంటే తల్లిదండ్రులు భయందోనలకు గురవుతున్నారని




గ్రామపంచాయతీ అధికారులు ఇట్టి విషయమై వెంటనే స్పందించి కుక్కల బారి నుండి ప్రజలను పిల్లలను వృద్ధులను రక్షించాలని వెంటనే వాటిని నివారించాలని గ్రామ ప్రజలు ఫ్యాక్టరీ ఉద్యోగస్తులు కోరుతున్నారు.



# ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను ఓర్చుకోలేక దాడులకు పాల్పడుతున్నారు

### జైల్లో ఉండి వచ్చిన వారిని ప్రోత్సహిస్తున్న ప్రభుత్వ అధికారులు

### దాడికి పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది : అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు



చంద్రుగొండ మండలం జనవరి 27 తెలంగాణ పత్రిక అశ్వారావుపేట నియోజవర్గం చంద్రుగొండ మండలం, బెండాలపాడు గ్రామంలో గణతంత్ర దినోత్సవం రోజున జరిగిన దాడి నీ అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మీడియా మిత్రులతో మాట్లాడుతూ ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను ఓర్చుకోలేక దాడులకు పాల్పడుతున్నారని. విదేశీ తుపాకులతో రెడ్ హ్యాండెడ్ గా దొరికి జైలులో ఉండి వచ్చిన వారికి పదవులు ఇవ్వడమే కాకుండా వారిని ప్రభుత్వ అధికారులు సైతం ప్రోత్సహిస్తున్న నేపథ్యంలోనే ఆదివారం ఈ దాడి జరిగిందని అన్నారు. గడిచిన 5 సం.లు ప్రశాంతంగా ఉన్న అశ్వారావుపేట నియోజకవర్గంలో భయానక వాతావరణాన్ని కాంగ్రెస్ నాయకులు సృష్టిస్తున్నారని ఇటీవలే జరిగిన ప్రతి గ్రామ సభలో గొడవలు జరిగిన మాట వాస్తవం అని అన్నారు. అది తట్టుకోలేక ఇలా దాడులు చేస్తున్నారని. దాడికి పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని. అధికారం ఎవరికి శాశ్వతం కాదని..2028 లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని గడిచిన పది సంవత్సరాలో బిఆర్ఎస్ కూడా ఇలాంటి దాడులు చేసి ఉంటే ఈరోజు గ్రామాల్లో ఒక్క కాంగ్రెస్ నాయకుడు కూడా ఉండే వాడు కాదని..కానీ అలాంటివి అధినేత కేసీఆర్ ప్రోత్సహించలేదని. బిఆర్ఎస్ పార్టీ అంటేనే క్రమశిక్షణ కలిగిన పార్టీ అని...నాబార్డ్ నిధులు దుర్వినియోగం జరిగాయని ఆరోపించారు. ప్రతి బి ఆర్ యస్ పార్టీ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని ,ఇలాంటివి జరిగితే ఊహించలేని పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.... ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కొణకండ్ల వెంకటరెడ్డి, గుంపెన సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ధారా వెంకటేశ్వరరావు, నరకుళ్ళ సత్యనారాయణ, సూరా వెంకటేశ్వరరావు, భూపతి రమేష్, గుగులోతు రమేష్, కళ్లెం వెంకటేశ్వర్లు మరియు మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

### రాష్ట్ర టీపీసీసీ కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి

వెల్దుర్తి మండలం జనవరి27 తెలంగాణ పత్రికమెదక్ జిల్లా మాసాయిపేట మండలంనిరుపేద ప్రజలకు కార్పొరేట్ ఆసుపత్రిలో మెరుగైన చికిత్స కోసం ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ మూడు లక్షల ఇరవై ఒక్క వేల రూపాయల విలువ గల చెక్కులను అందజేయడం జరుగుతుందని కాంగ్రెస్ రాష్ట్ర పిసిసి ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి అన్నారు మాసాయిపేట మండల పరిధిలోని మాసాయిపేట , కొప్పులపల్లి నాగసాన్ పల్లి మూడు గ్రామాలకు చెందిన చికిత్స పొందిన కుటుంబ సభ్యులకు మూడు లక్షల ఇరవై ఒక్క రూపాయల గల చెక్కులను అందించడం జరిగిందని ఆయన అన్నారు ప్రభుత్వం నిరుపేద ప్రజలకు అండగా ఉంటుందని ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరికి అందేలా ఈ ప్రభుత్వం చర్యలు తీసుకుందని ఆయన తెలిపారు గత ప్రభుత్వం ప్రతి సంవత్సరాల కాలంలో ఎలాంటి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టలేదని కాంగ్రెస్ ప్రభుత్వం



అధికారంలోకి రాగానే ఆరు ప్రభుత్వ పథకాలను ప్రవేశపెట్టిందని అన్నారు ఈ నెల 26 తేదీన నాలుగు ప్రభుత్వ పథకాలను ప్రవేశపెట్టిందని ఆ పథకాలను నిర్విరామంగా కొనసాగించడం జరుగుతుందని ఆయన తెలిపారు

# రైతు మహాధర్నాను విజయవంతం చేయాలి

### - బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గుగులోతు కృష్ణ నాయక్

### - వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి





**గరిడేపల్లి,జనవరి 27(తెలంగాణ పత్రిక) :** రైతులకు కాంగ్రెస్ చేసిన మోసాలను ఎండగట్టేందుకు బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నేడు నల్లగొండలో క్లాక్ టవర్ వద్ద రైతుల పక్షాన జరిగే రైతు మహా ధర్నాను వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గుగులోతు కృష్ణ నాయక్,హుజుర్నగర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి కోరారు. సోమవారం గరిడేపల్లి మండల కేంద్రములో వారు విలేకరులతో మాట్లాడుతూ సంక్షేమ పథకాలు పేదలకు అందించడంలో,రైతుల సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని దుయ్యబట్టారు పింఛన్లు రెట్టింపు చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి 13 నెలలైనా పట్టించుకోవడంలేదని ఆరోపించారు. నాలుగు పథకాలు ఒక గ్రామానికి అనడం విచిత్రంగా ఉందని అర్హులైన పేదలకు పథకాలు అందకపోవడంతో తిరుగుబాటు మొదలైంది అన్నారు. ఈ రైతు మహా ధర్నాకు బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి సింగిల్ విండో చైర్మన్లు,మాజీ ఎంపీటీసీ,సర్పంచ్ లు, అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు కార్యదర్శులు,బూత్ కమిటీల సభ్యులు,యూత్ అధ్యక్షులు, సోషల్ మీడియా సభ్యులు, నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు.

# పద్మశ్రీ అవార్డు రావడం ఎంతో ఆనందం !... ఎమ్మార్పీఎస్



**అశ్వరావుపేట.జనవరి 27 (తెలంగాణ పత్రిక)**కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మశ్రీ అవార్డు ఎంపికలు మందా కృష్ణ మాదిగ ఎంపిక అవటం చాలా ఆనందించాల్సిన విషయమై అశ్వరావుపేట ఎమ్మార్పీఎస్ నాయకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు గత ప్రభుత్వాలు మెడలో ఉంచి అనేక సేవా కార్యక్రమాలను కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే విధంగా పోరాటాలు చేసిన వ్యక్తి మందకృష్ణ మాదిగనని ముఖ్యంగా గత కాంగ్రెస్ ప్రభుత్వంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి కొనసాగుతున్న సమయం నందు ఒక్క పిలుపుతో వేలకొద్దీ ప్రజలు వారి పసిపిల్లల తో గుండెకు సంబంధించిన వ్యాధిగ్రస్తులను వెంట పెట్టుకొని హైదరాబాద్ వంటి మహానగరం వైపు పరుగులు తీయడం జరిగిందని ట్యాంక్ బండపై నిరాహార దీక్ష చేసే సమయంలో జన సమూహాన్ని చూసిన అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి తక్షణమే ప్రతి పిల్లలకు ఉచిత గుండె ఆపరేషన్ చేసే విధంగా చట్టాన్ని అమలు చేశారని అలాగే కేంద్రం మెడలో ఉంచి వికలాంగులకు పెన్షన్ ఇచ్చే విధంగా పోరాటం కొనసాగించారని వితంతులకు పెన్షన్ కోసం పోరాడిన వ్యక్తి మందా కృష్ణ మాది గాని కొనియాడారు ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం మందకృష్ణ మాదిగ సేవ పురస్కరించుకొని పద్మశ్రీ అవార్డును ప్రకటించటం దేశ చరిత్రలోనే ఒక సంచల ఆత్మకమని ఎమ్మార్పీఎస్ నాయకులు సోమవారం అశ్వరావుపేట రింగ్ రోడ్డు నందు డాక్టర్ అంబేద్కర్ విగ్రహం సాక్షిగా సంఘీభావం తెలుపుకున్నారు ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ శివాజీ, జుజ్జువరపు శ్రీరామ్ మూర్తి, ఎంఆర్పిఎస్ నాయకులు పకీరయ్య. తదితరులు పాల్గొన్నారు



# ఉత్తమ ప్రభుత్వ ఉద్యోగినిగా ప్రశంసా పత్రం అవార్డును స్వీకరిస్తున్న

### సమ్మెట అశ్వనిఅవార్డును బహుకరిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు

**తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి జనవరి 27**సూర్యాపేట జిల్లా ఎస్సీ కార్పొరేషన్లో ఈ ఓ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్గా విధులు నిర్వహిస్తున్న హుజూర్ నగర్ పట్టణానికి చెందిన శ్రీమతి సమ్మెట అశ్వని తండ్రి సుబ్బరాజు గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా ఇచ్చే ఉత్తమ ప్రశంసా పత్రం అవార్డును శ్రీమతి సమ్మెట అశ్వని కీ జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు వారి చేతుల మీదుగా ఆదివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రశంసా పత్రంఅందుకోవడం జరిగింది క్రమశిక్షణతో తన విధి నిర్వహణ నాయబ్ తహసిల్దార్ గా గతంలో నిజాంబాద్ జిల్లా (డిచ్ పల్లి )లో విధులు నిర్వహించారు. ఆమె ప్రభుత్వ



ఉద్యోగ సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ ప్రశంసా పత్రం అవార్డులు ఇవ్వటం పట్ల హుజూర్ నగర్ ప్రాంతవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నట్టు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# సిగ్నల్ జంపింగ్, స్టాప్ లైన్ క్రాసింగ్ పై అవగాహన

### ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం

**సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక జనవరి 27**రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో సోమవారం పట్టణ ట్రాఫిక్ ఎస్సై సాయిరాం ఆధ్వర్యంలో సిగ్నల్ జంపింగ్ మరియు స్టాప్ లైన్ క్రాసింగ్ గురించి ఎన్.హెచ్.65 సమీపంలో ఈనాడు జంక్షన్ వద్ద వాహన చోదకులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ మాట్లాడుతూ సిగ్నల్స్ జంపింగ్, స్టాఫ్ లైన్ క్లాసింగ్ వల్ల వాహనదారులు ఇబ్బందులకు గురవుతారని అన్నారు. కావున సిగ్నల్ జంపింగ్ అనేది లేకుండా సిగ్నల్ పాటిస్తూ స్టాప్ లైన్ క్రాసింగ్ కూడా చూసుకొని వెళ్లాలని వాహన చోదుకులకు ఎస్ఐ సూచించారు. ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది వాహన చోదుకులు ఉన్నారు.




# వార్తలు రాస్తాం..సేవలో ముందుంటాం..

### వీధి మరమ్మతు శ్రమదానం లో విలేఖరి..



**(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి,జనవరి 27:** కలంపట్టి జనం సమస్యలు పాలకులకు,పాలకుల మంచి చెడు పనులను ప్రజలకు వివరిస్తూ వార్తలు రాస్తాం.. ఎవరో వచ్చి ఏదో చేస్తారు లే అని చేతులు ముడుచుకొని ఉండకుండా తన వీధిని బాగు చేసుకోవడంలో తోటి వారితో కలిసి సోమవారం తట్టపట్టి మట్టిమోసి సేవలోను ముందుంటామని నిరూపించాడు ఓ దినపత్రిక విలేఖరి. వివరాల్లోకి వెళితే మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం చిన్ననాగారం బురుజు గడ్డ వీధి లో 5 సం.ల క్రితంసీసీ రోడ్డు సైడ్ కాలువ నిర్మాణంలో భాగంగా దారిలో మోరి వేయడానికి



గుంత తవ్వారు. దాన్ని పూడ్చి వేయకుండా నిర్లక్ష్యంగా వదిలివేశారు. వీధి ప్రజలతో పాటు గ్రామస్తులు వెళ్లడానికి ఇబ్బందిగా మారింది. ఇక ఎవరూ చేయరని భావించి అదే గ్రామానికి చెందిన ఇనుగుర్తి మండల ప్రింట్ మీడియా విలేఖరి పెదగోని రాజు గౌడ్ అదే బజారు కు చెందిన బొమ్మెర రమేష్,ఈరగోని రాములు, బొమ్మెర సతీష్, బొమ్మెర లచ్చయ్య లతో కలిసి తటపట్టి మట్టిని ముస్తూ తెచ్చి గుంతను పూడ్చివేశారు. దీంతో బాటసారుల ఇబ్బంది తీరింది. వీరి శ్రమదానం పట్ల గ్రామస్తులు అభినందిస్తున్నారు.

# దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## - అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జనవరి 27 (తెలంగాణ పత్రిక): ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి అదేశించారు.

సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యలను జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తో కలిసి జిల్లా కలెక్టర్ వినతులను స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూప్రజలు ప్రజావాణి కార్యక్రమం ద్వారా అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన



ప్రజలనుండి మొత్తం 117దరఖాస్తులు తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగ రాజమ్మ, డిఆర్డిఓ జయదేవ్ ఆర్యా మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ భూములకు పక్కాగా లెక్కలు..!

కొత్తగూడెం: పట్టణ భూములకు పక్కాగా లెక్కలుండేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టాయి. ఇప్పటివరకు సాగు భూములకు ఉండే నక్షా మాదిరిగా.. పట్టణాలకు సైతం రూపొందించేలా చర్యలు చేపట్టాయి. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా 100 పట్టణాలకు నక్షా రూపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఇటీవల నిధులు మంజూరు చేసింది. అందులో రాష్ట్రం నుంచి ఎనిమిది పట్టణాలుండగా.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి మణుగూరు పురపాలికను పైలెట్ ప్రాజెక్టు కింద రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసింది. అన్నారం, చిన్నరావిగూడెం, అనంతారం, మణుగూరు రెవెన్యూ గ్రామాలను కలిపి మణుగూరు పురపాలికగా ఏర్పాటు చేశారు. దీని పరిధిలో అధికారులు సర్వే జరుపుతారు. సర్వే ఆఫ్ ఇండియా, పురపాలిక, భూమి కొలతలు- దస్త్రాల నిర్వహణ, రెవెన్యూ శాఖల అధికారులు సంయుక్తంగా పైలెట్ ప్రాజెక్టును చేపట్టనున్నారు. నక్షా పథకంలో ప్రతి ఇల్లు, ఆస్తిని పక్కాగా సర్వే చేయనున్నారు. అక్షాంశాలు, రేఖాంశాలతో ఆస్తుల హద్దులు గుర్తించి వాటి విస్తీర్ణాలను డిజిటల్ పద్ధతిలో నిక్షిప్తపరుస్తారు. అనంతరం ఇల్లు లేదా ఆస్తికి 'ప్రాపర్టీ కార్డులు' అందజేస్తారు. వచ్చే డిసెంబరు నాటికి పైలెట్ సర్వే పూర్తిచేయనున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఈ సర్వే ద్వారా మణుగూరు పురపాలిక పరిధిలోని ప్రభుత్వ స్థలాలకు సంబంధించిన విస్తీర్ణాలు, వాటి హద్దులను అధికారులు గుర్తించనున్నారు. ఇప్పటివరకు అన్యాక్రాంతమైన భూముల వివరాలు తేలనున్నాయి. పురపాలిక పరిధిలో ఆక్రమణకు గురైన చెరువులు, కుంటల భూ వివరాలు వెలుగులోకి వచ్చే ఆస్కారముం



టుంది. మురికి వాడలు, బస్తీలు, కాలనీల్లోని చిన్నచిన్న ఇళ్ల స్థలాలకు సైతం పటాలు రూపొందనున్నాయి. 1/70 చట్టం పరిధిలోని మణుగూరు పురపాలికలో భూములు కొని నివాసముంటున్న గిరిజనేతరుల ఇళ్లు, ఆస్తులకు ప్రాపర్టీ కార్డులు ఎలా జారీ చేస్తారనే విషయంపై స్థానికుల్లో సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే గిరిజనేతరులు కొన్న భూములకు బ్యాంకులు సైతం రుణాలివ్వటం లేదు. ఈ సర్వే ద్వారా ప్రభుత్వమే ప్రాపర్టీ కార్డులు జారీ చేసి వాటి ద్వారా రుణాలు పొందే వెసులుబాటు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. 1/70 చట్టం అమలవుతున్న మణుగూరు లాంటి ప్రాంతాల్లో అధికారులు ఏవిధమైన చర్యలు తీసుకుంటారనేది ఆసక్తిగా మారింది. కేవలం చట్టం పరిధిలోకి వచ్చేవాటికి మాత్రమే కార్డులు జారీ చేస్తారా? లేక అన్నింటికీ ఇస్తారా అనేది వేచిచూడాలి.

# ప్రభుత్వాలు మారినా..

## పేదల బతుకులు మారడం లేదు:సీపీఐ(ఎం)

అచ్చంపేట :దేశంలో రాష్ట్రంలో ప్రభుత్వాలు మారుతున్నాయి పాలకులు మారుతున్నారు కానీ పేదల బతుకులు మారడం లేదని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సరకాలం కావస్తున్న రైతులకు వేయాల్సిన రైతు భరోసా డబ్బులు వేయకపోవడం దుర్మార్గమని వెంటనే రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలో జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలోని టీఎన్జీవో భవనంలో సీపీఐ(ఎం) పార్టీ అచ్చంపేట, అమ్రాబాద్, పదర ఏరియా మూడవ మహాసభలు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వి. పర్వతాలు పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకోవడం వల్లనే ఈ రాష్ట్రంలో ఉండే ప్రజలు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడం జరిగిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు అనేక బహిరంగ సభలలో రాష్ట్ర ప్రజలకు అనేక వాగ్దానాలు ఇవ్వడం జరిగిందని , ఏ ఒక్క వాగ్దానం కూడా అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తపరిచారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆత్మ విమర్శ సమీక్ష చేసుకొని రైతులకు ఇచ్చిన భరోసా హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఇస్తామని చెప్పి రాష్ట్రవ్యాప్తంగా 50 శాతం మాత్రమే రుణమాఫీ అయిందని మిగతా 50 శాతం రైతులకు రుణమాఫీ కాలేదని దాని పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాన్ని ప్రకటించాలని రైతులకు బ్యాంకు తో సంబంధం లేకుండా రెండు లక్షలు రైతుల ఖాతాలో జమ చేయాలని వారు డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) మహాసభలలో గత మూడు సంవత్సరాలు ప్రజల



కోసం చేసిన పోరాటాలను ఆత్మ పరిశీలన చేసుకొని భవిష్యత్తులో తీసుకునే కర్తవ్యాలను తీసుకొని ముందుకెళ్లి సీపీఐ(ఎం) గ్రామ గ్రామాన విస్తరించేటందుకు కృషి చేయాలని ఈ మహా సభ సందర్భంగా వారు అన్నారు. నూతనంగా ఎన్నిక కాబడిన మండల కమిటీ 3 మండలాల్లో పార్టీ విస్తరణ కోసం రాబోయే కాలంలో స్థానిక సమస్యలను గుర్తించి గ్రామాలలో ప్రజా ఆందోళన పోరాట కార్యక్రమాలు బలంగా నిర్వహించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్ దేశ నాయక్, సీపీఐ(ఎం) పార్టీ జిల్లా నాయకులు శంకర్ నాయక్ , మండల కార్యదర్శి మల్లేష్, మండల నాయకులు సైదులు, అడ్వకేట్ మల్లేష్, శివకుమార్ బి రాములు నిర్మలమ్మ, వెంకటయ్య, బక్కయ్య , వాల్య నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# టాటా మోటార్స్ దేశ్ కా ట్రక్ ఉత్సవ్



భారతదేశపు అతిపెద్ద వాణిజ్య వాహన తయారీ సంస్థ అయిన టాటా మోటార్స్ విజయవాడలో దేశ్ కా ట్రక్ ఉత్సవ్ కార్యక్రమాన్ని నిర్వహించనుంది. ఈ కార్యక్రమం హైదరాబాద్‌లోని ట్రక్కింగ్ కమ్యూనిటీని వారికి పనికొచ్చే సూచనలతో బలోపేతం చేయడానికి రూపొందించబడింది. టాటా మోటార్స్ తాజా శ్రేణి ట్రక్కులు, వాల్యూ యాడెడ్ సర్వీసెస్‌తో స్వీయ అనుభవం ఇవన్నీ కూడా లాభదాయకతను పెంపొందించడం, యాజమాన్యం యొక్క తక్కువ మొత్తం ఖర్చుని అందించడం లక్ష్యంగా ఉన్నాయి. ఈ కార్యక్రమానికి హాజరయ్యే వారు తమ ఫ్లీట్ పనితీరును మెరుగుపరచడం, ఇంధన సామర్థ్యాన్ని అధికం చేసుకోవడం, ఎక్కువ లాభదాయకతను సాధించడంపై నిపుణుల మార్గదర్శకత్వాన్ని అందుకుంటారు. వారు చక్కటి వివరణలతో కూడిన వాహన ప్రదర్శనలు, టాటా మోటార్స్ సమగ్ర విక్రయానంతర సేవల మద్దతుపై వివరణల నుండి కూడా ప్రయోజనం పొందుతారు. ఇందులో వాహన నిర్వహణ కార్యక్రమాలు, ఫ్లీట్ మేనేజ్‌మెంట్ సొల్యూషన్స్, వార్షిక నిర్వహణ ప్యాకేజీలు, సంపూర్ణ సేవా 2.0 కార్యక్రమం ద్వారా 24/7 రోడ్‌సైడ్ అసిస్టెన్స్ లాంటివి ఉంటాయి. కొనుగోలుదారులకు వారి ఫ్లీట్‌లతో దీర్ఘకాలిక విజయాన్ని అందించడానికి వివరణాత్మక సమాచారాన్ని అందించడానికి వీలుగా ఈ కార్యక్రమం రూపొందించబడింది. అంతేగాకుండా కంపెనీ కీలకమైన కస్టమర్‌లను వారి భాగస్వామ్యం, మద్దతు కోసం గౌరవిస్తుంది. వాహనంతో ఓవరాల్ అనుభవాన్ని మరింత ప్రతిఫలం అందించేదిగా చేస్తుంది. ఈ సందర్భంగా టాటా మోటార్స్ కమర్షియల్ వెహికల్స్ వైస్ ప్రెసిడెంట్ బిజినెస్ హెడ్ ( ట్రక్స్) రాజేష్ కౌల్ మాట్లాడుతూ, "కస్టమర్ల అభివృద్ధి చెందుతున్న అవసరాలను అర్థం చేసుకోవడానికి, పరిష్కరించేందుకు టాటా మోటార్స్ కట్టుబడి ఉంది. దేశ్ కాట్రక్ ఉత్సవ్ మాతాజా డిజిటల్ సొల్యూషన్స్‌ను హైలైట్ చేస్తూ వారితో నేరుగా నిమగ్నమవ్వడానికి ఒక కీలక వేదికను అంది స్తుంది. ఈ కార్యక్రమం మా పటిష్ఠమైన ట్రక్ శ్రేణి, విలువ-ఆధారిత సేవలను ప్రదర్శించడానికి మాత్రమే కాకుండా, కస్టమర్ల దీర్ఘకాలిక లాభదాయకత, విజయంపై వారి వాస్తవ-ప్రపంచ ప్రభావాన్ని తెలియజేయడానికి కూడా వీలు కల్పిస్తుంది. మా అత్యాధునిక ఉత్పత్తులు కస్టమర్‌ల వ్యాపారాలను భవిష్యత్తుకు సిద్ధంగా ఉండేలా చేసేందుకు వీలుగా రూపొందించబడ్డాయి.మారుతున్న పరిస్థితులలో అవి ముందుండేలా చేస్తాయి.మా సహకారాన్ని బలోపేతం చేయడానికి, భాగస్వామ్య విజయాన్ని సాధించడానికి మా కస్టమర్లు, భాగస్వాములతో పరస్పర సంభాషణలు చేయడానికి మేం ఎదురుచూస్తున్నాం" అని అన్నారు. ఎల్పీటీ,అల్ట్రా, సిగ్నా, ప్రైమాతోసహా వివిధ క్యాబిన్ ఎంపికలతో విస్తృత శ్రేణి ట్రక్కులను టాటా మోటార్స్ అందిస్తోంది. మార్కెట్ లోడ్, వ్యవసాయం, సిమెంట్, ఇనుము ఉక్కు, కంటైనర్,పెట్రోలియం, రసాయనం,నీటి ట్యాంకర్లు,ఎల్పీజీ, ఎఫ్ఎంసీజీ, నిర్మాణం, మైనింగ్, చెత్త తరలింపు వంటి వాటితో సహా వస్తువుల తరలింపునకు సంబంధించి విభిన్న అవసరాలను తీర్చడానికి రూపొందించబడిన ఫుల్లీ బిల్ట్ బాడీ ఆప్షన్స్ తో ట్రక్కులు అందుబాటులో ఉన్నాయి. ఈ శ్రేణి సమర్థవంతమైన ఫ్లీట్ మేనేజ్‌మెంట్ కోసం టాటా మోటార్స్ కనెక్ట్ చేయబడిన వెహికల్ ప్లాట్‌ఫామ్ ఫ్లీట్ ఎడ్జ్ ను కలిగి ఉంటుంది. మన్నిక కోసం అధునాతన సాంకేతి కతతో రూపొందించబడిన, నిర్దిష్ట కస్టమర్ అవసరాలను తీర్చడానికి కఠినంగా పరీక్షించబడిన ఈ వాహనాలకు టాటా మోటార్స్ విస్తృతమైన నెట్‌వర్క్ మద్దతు ఇస్తుంది.

## ఘనంగా 76 గణతంత్ర దినోత్సవం వేడుకలు



**తుంగతుర్తి నియోజకవర్గ: ప్రతినిధితెలంగాణ పత్రిక** జనవరి 26.తుంగతుర్తి మండల కేంద్రంలోని మైనారిటీ గురుకుల పాఠశాల నందు ఆదివారం రోజున ఏర్పాటు చేసిన 76 గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా ని ర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులతో గ్రామంలోని వీధులలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రిన్సిపాల్ ఉమా రెడ్డి, జూనియర్ కాలేజ్ వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్, స్కూల్ కోఆర్డినేటర్ హబీబ్, భాస్కర్, జనార్ధన్, పిఈటీ మహేష్, మౌలి సాబ్ తదితరులు పాల్గొని విద్యార్థులకు బహుమతులు అందజేశారు పాల్గొన్నారు.

# రోడ్ల నిర్మాణానికి నిధుల మంజూరు చేసిన ప్రభుత్వం

## - 7.8 కోట్ల రూపాయలు మంజూరు

## - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే రామారావు పటేల్



**నిర్మల్ జిల్లా తానూర్ -కుంటాల(లోకేశ్వరం) జనవరి 27 (తెలంగాణ పత్రిక)**:పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో ముధోల్ నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణానికి 7కోట్ల 80 లక్షల రూపాయల నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. తానూర్ మండలంలో తానూరు నుంచి హుండా వరకు రోడ్డు నిర్మాణం కోసం 5కోట్ల 90 లక్షల రూపాయల నిధులు, కుంటాల మండలం లో కుంటాల నుంచి దౌనెల్లి మహారాష్ట్ర సరిహద్దు వరకు 1 కోటి 90 లక్షల రూపాయల నిధులు మంజూరైనట్లు తెలిపారు.ఈ సందర్భంగా సంబంధిత శాఖ మంత్రికి మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

# పథకాల అధ్యయనానికి నల్లగొండ వేదిక

నల్లగొండ : అభివృద్ధి, సంక్షేమ పథకాల అధ్యయనానికి నల్లగొండ జిల్లా చక్కని వేదిక అని కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. జిల్లాలో అమలుచేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై అధ్యయనం నిమిత్తం జిల్లాకు వచ్చిన 21 మంది ఆలిండియా సర్వీసెస్, సెంట్రల్ సర్వీసెస్ ప్రొబేషనరీ అధికారుల బృందం కలెక్టరేట్‌కు చేరుకుంది. వారితో కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రం లో నల్లగొండ జిల్లా పెద్దదని, 33 మండలాలు, నాలుగు రెవెన్యూ రెవె న్యూ డివిజన్లతో ఏర్పాటైందని వివరించారు. జిల్లాలో వ్యవసాయం ప్రధా న జీవనాధారమని, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలన్నింటినీ అమలుచేస్తున్నామన్నారు. వీటిని అధ్యయనం చేసేందుకు మారుమూలగ్రామీణ ప్రాంతాలతో పాటు, మునిసిపల్, పట్టణ ప్రాంతాలు జిల్లాలో ఉన్నందున ఇది ప్రొబేషనరీ బృందానికి చక్కగా ఉపయోగపడు తుందన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, జిల్లా పరిశ్రమలశాఖ జేడీ కోటేశ్వర్‌రావు, హౌసింగ్ పీడీ రాజ్‌కుమార్ పాల్గొన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కార కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశించారు. 'ప్రజావాణి'లో భాగంగా సోమవారం కలెక్టరేట్‌లో ప్రజల నుంచి ఫిర్యాదులు తీసుకున్నారు. అనంతరం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కాగా, మొత్తం 63



ఫిర్యాదులు వచ్చాయి. దేవరకొండ మండలం కర్నాటిపల్లి గ్రామానికి సోమవారం ఐదుగురు ట్రైనీ ఐఏఎస్ అధికారులు చేరుకున్నారు. ఈనెల 25వరకు వారు పంచాయతీలోనే ఉండి ప్రభుత్వ పథకాల అమలు, ప్రజా సమస్యలు తదితర విషయాలపై అధ్యయనం చేయనున్నారు. ఈ బృందానికి ఎంపీడీవో డానియెల్, తహసీల్దార్ సంతోషకిరణ్, పలు శాఖల అధికారులు స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు.

# పెరుగుతున్న బొగ్గు ఉత్పత్తి వ్యయం


గోదావరిఖని: సింగరేణి గనుల్లోని బొగ్గు పొరలు లోతులో ఉండటంతో వాటిని వెలికి తీసేందుకు సంస్థకు అధిక వ్యయమవుతుంది. ఫలితంగా బొగ్గు ఉత్పత్తి వ్యయం పెరుగుతుంది. దీంతో టన్ను ఉత్పత్తికి ఉపరితల గనుల్లో రూ. 3 వేల వరకు వెచ్చించాల్సి వస్తుంది. మార్కెట్‌లో టన్నుకు రూ.3,500 నుంచి రూ.5 వేల వరకు విక్రయిస్తుంది. అయితే భూగర్భ గనుల్లో ఉత్పతవుతున్న బొగ్గు ప్రతి టన్నుకు రూ.10 వేల వరకు వెచ్చించి.. మార్కెట్‌లో రూ.4 వేల నుంచి రూ.5 వేల వరకే విక్రయిస్తుంది. సహజ సిద్ధంగా ఏర్పడ్డ బొగ్గు పొరలు లోతులో ఉండటంతోనే సింగరేణి భారీగా వ్యయం వెచ్చించాల్సి వస్తుంది. దీంతో సంస్థకు ఆశించిన స్థాయిలో లాభాలు రాకపోవడంతో.. ఇతర కంపెనీల కంటే బొగ్గు ధర ఇక్కడ ఎక్కువగా ఉంటుంది. సింగరేణి పరిధిలో ఉన్న గనుల్లో భూగర్భ పరిస్థితుల ప్రకారం ఒక టన్ను బొగ్గును వెలికి తీయాలంటే ఆరు టన్నుల మట్టిని ఉత్పత్తి చేయాల్సి వస్తుంది. ఎన్టీపీసీకి రామగుండం ప్రాంతంలోని గనులు, జెన్‌కోకు చెందిన కేటీపీఎస్‌కు కొత్తగూడెం, కేటీపీపీకి భూపాలపల్లి, బీటీపీపీకి మణుగూరు గనులు సమీపంలోనే ఉండటంతో బొగ్గు రవాణా ఛార్జీల భారం లేకుండా పోయింది. సింగరేణి ఏటా ఉత్పత్తి చేస్తున్న 70 మిలియన్ టన్నుల్లో 36 మిలియన్ టన్నుల బొగ్గు వీటికే రవాణా చేస్తోంది. మిగతా బొగ్గు కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు ప్రాంతాల్లో ఉన్న విద్యుత్తు కేంద్రాలకు రవాణా చేస్తోంది. సింగరేణి ఉత్పత్తి చేస్తున్న బొగ్గు ధర ఎక్కువగా ఉన్నప్పటికీ.. ఇతర కంపెనీల నుంచి రవాణా చేసుకోవడం వినియో గదారులకు భారంగా మారుతుంది. అక్కడి బొగ్గు ధరతోపాటు



రవాణా ఛార్జీలు కలిపితే అదే స్థాయిలో ధర అవుతుండటంతో సింగరేణి నుంచి కొనుగోలు చేస్తున్నారు. ఎన్టీపీసీ, తెలంగాణ జెన్‌కో, కర్ణాటక, గుజరాత్, తమిళనాడు, మహారాష్ట్ర విద్యుత్తు ఉత్పత్తి సంస్థలు ఎక్కువగా ఇక్కడి బొగ్గును తీసుకుంటున్నాయి. కొన్ని విద్యుత్తు కేంద్రాలకు పిట్‌హెడ్ పరిధిలోనే గనులు ఉండటంతో రవాణా భారం లేకుండా పోతుంది. తెలంగాణలో ఉన్న బొగ్గు నిక్షేపాల కంటే ఇతర రాష్ట్రాల్లోని పొరలు తక్కువ లోతులో ఉన్నాయి. ప్రధానంగా ఒడిశాలోని మహానది కోల్‌ఫీల్డ్‌లోని గనుల్లో.. కేవలం ఒక టన్ను బొగ్గును వెలికి తీయాలంటే రెండు నుంచి మూడు టన్నుల మట్టిని తొలగిస్తే సరిపోతుంది. సింగరేణిలో స్ట్రిప్పింగ్ రేషియో 6 నుంచి 8 వరకు ఉంది. ఇతర రాష్ట్రాల్లో 2.8 నుంచి 3.5 వరకు మాత్రమే ఉంది. దీనివల్ల అక్కడ ఉత్పత్తి వ్యయం తక్కువగా ఉంటుంది. బొగ్గు ధర తక్కువగానే ఉంటుంది.

# పోషకాలు.. ఆరోగ్యానికి బాటలు

కరీంనగర్ :వైద్య నిపుణుల సలహా మేరకు ఆహార పద్ధతుల్లో మార్పులు చేసుకుంటున్నారు. నిత్యం భుజించే పదార్థాలకు భిన్నంగా ఆలోచిస్తున్నారు. రోగ నిరోధక శక్తిని పెంపొందించుకుంటున్నారు. రోగాలతో మందులకు వెచ్చించే సగం డబ్బులతో.. అవి రాకుండా ముందస్తు జాగ్రత్తలు పాటిస్తున్నారు.20 ఏళ్ల కిందట కరీంనగర్ టవర్ సర్కిల్‌లో గింజల దుకాణాలు ఒకటి, రెండు మాత్రమే ఉండేవి. ఇప్పుడు నగరంలో చాలా ప్రాంతాల్లో దుకాణాలు వెలిశాయి. కరీంనగర్, పెద్దపల్లి, గోదావరిఖని, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రాల్లో దుకాణాలు పదుల సంఖ్యలో ఉన్నాయి. ఒకప్పుడు జనాభాలో 5 శాతం మంది మాత్రమే వీటిని తినేవారు. ప్రస్తుతం 40 శాతం మంది ఏదో ఒకటి, రెండు రకాలు కొనుక్కొని వెళ్తున్నారని వ్యాపారి రమేష్ తెలిపారు. కార్బొహైడ్రేట్లకు బదులుగా పోషకాహారంపై దృష్టి సారిస్తున్నారు. కరోనా తర్వాత ఉమ్మడి జిల్లాలో గింజల వినియోగం పెరిగింది. చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు వీటిని తింటున్నారు. కాకపోతే ఖర్చు ఎక్కువ కావడంతో సగం మంది మాత్రమే వీటిని



తీసుకుంటున్నారు. సామాన్య కుటుంబాలు మాత్రం పేదోడి గింజగా పేరొందిన వేరుశనగను తింటున్నారు.20ఏళ్ల కిందట కరీంనగర్ టవర్ సర్కిల్‌లో గింజల దుకాణాలు ఒకటి, రెండు మాత్రమే ఉండేవి. ఇప్పుడు నగరంలో చాలా ప్రాంతాల్లో దుకాణాలు వెలిశాయి.

# బాల్య వివాహాలను ప్రోత్సహించొద్దు:కలెక్టర్

నిర్మల్: బాల్య వివాహాలు చేసినా, వాటిని ప్రోత్సహించినా కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ అభిలాష అభినవ్ హెచ్చరించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాస్థాయి చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులతో బాల్య వివాహాల నియంత్రణ, బాలల అక్రమ రవాణా, లైంగిక వేధింపులు తదితర అంశాలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్‌తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఇప్పటి వరకు జిల్లాలో బాల్య వివాహాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో బాల్య వివాహాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తండాలు,గూడేలు, గ్రామీణ ప్రాంతాల్లో బాల్య వివాహాలను పూర్తిస్థాయిలో నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామ, మండల,జిల్లాస్థాయిలో కమిటీలుఏర్పాటుచేసి బాల్య వివాహాల నిర్మూలనకు చర్యలు చేపట్టాలన్నారు. బాల కార్మిక వ్యవస్థరూపుమాపేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు.బాల కార్మిక వ్యవస్థ బాలల శారీరక, మానసిక జీవన విధానంపై అధిక ప్రభావం చూపుతుందని తెలిపారు. బాలల భిక్షాటన అరికట్టాలని, బాలలకు రక్షణకల్పించే 1098 టోల్‌ఫ్రీ నంబర్‌పై ప్రజలకు అవగాహన కల్పించాల న్నారు.

సమావేశంలో డీఎస్పీ గంగారెడ్డి, డీఆర్డీవోవిజయలక్ష్మి, డీఈవో రవీందర్‌రెడ్డి, సంక్షేమ శాఖల అధికారులు, సీడబ్ల్యూసీ సభ్యులు పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని

కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. నిర్మల్ పట్టణ పరిధిలోని మంజు లాపూర్‌లో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను పరిశీలించారు. నీటిపారుదల, రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ అధికారుల యాప్‌ను పరిశీలించి అధికారుల కీలక సూచనలు చేశారు.